ఉచిత ఉచితం!!
కలువ బాల
సెప్టెంబర్ 1-11 సంచిక తో పాటు
"స్వర్ణ" కంపెనీ వారి
'సూపర్ క్లీనింగ్' పౌడర్ ప్యాకెట్ ఒకటి
ఉచితంగా ఇవ్వబడుతుంది.
మీ కాపీకై ఏజెంట్‌ని అడగండి.

3080 95

ఆంధ్ర పత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/HD 231

వినోదానికి కథలు, సీరియల్స్
విజ్ఞానానికి వివిధ శీర్షికలతో
రంగుల బొమ్మలతో పిల్లలను, పెద్దలను
రంజింప చేసే....
తెలుగు కామిక్స్ మాస పత్రిక
నవచిత్రకథ

సంపుటం: 77 సంచిక: 183 ఉదయం * హైదరాబాదు గురువారం 4-10-90 పుటలు: 8 వెల: 1-30 పైసలు (విమానంద్వారా సర్వత్రా పది పైసలు అదనం)

ఏకీకరణోత్సవంలో హింసాకాండ

బెర్లిన్, అక్టోబర్ 3:

తూర్పు, పశ్చిమ జర్మనీలు కలిసిపోయి సమైక్య జర్మనీ ఆవిర్భవించే ఆనందదాయక క్షణంలో హింసాకాండ, మర్షణలు చెలరేగాయి.

ఉభయ జర్మనీల ఏకీకరణకు సంబంధించిన ప్రధాన ఉత్సవం జరిగే రీస్టాగ్ భవనం ఎదురుగా వున్న ప్రముఖ గాలరీలోకి కొంత మంది చొచ్చుకొని రావడంతో పోలీసులు వారిని వెనక్కి నెట్టి, చెదరగొట్టడానికి కాల్పులు సాగించవలసివచ్చింది.

ఈ ఏకీకరణ ఉత్సవం సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పతాకస్తంభంపై పశ్చిమజర్మనీ పతాకాన్ని అవిష్కరించగానే కొంతమంది వేదికవద్దకు దూసుకొనివచ్చి భద్రతాసిబ్బందితో మర్షణకు తలపడ్డారు. దీనితో ప్రముఖుల గాలరీలో వున్న అధ్యక్షుడు రిచర్డ్‌వాన్ వీజ్‌సాకెర్, ఛాన్సలర్ హెల్మట్‌కోల్, మాజీ ఛాన్సలర్ విల్లీ బ్రాంట్, ఇతర రాజకీయ నాయకులను రక్షించడానికి పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. ఏలోలో యీ ఉత్సవాలకు ప్రధాన అభ్యాగతుడైన యూరోపియన్ కమ్యూనిటీ అధ్యక్షుడు జాక్వెస్ డెలార్స్ కూడా వున్నారు.

వేదికమీదకు దూసుకువచ్చిన వారిని చెదరగొట్టడానికి మూడు, నాలుగు తూటాలు పేల్చవలసి వచ్చిందని పోలీసులు తెలిపారు. ఈ సంఘటనలో గాయపడినవారి సంఖ్య తెలియరాలేదు. అయితే కొందరిని అనుపత్రిలో చేర్చారు. దాదాపు రెండు లక్షల మంది ఉభయ జర్మనీల ఏకీకరణ ఉత్సవానికి హాజరయ్యారు.

వేదికపైకి వచ్చిన వారిని వెనుకకు నెట్టివేయడంలో పోలీసులు కృతకృత్యులైనా కొంతమంది జర్మనీ పతాకాన్ని ధరించి "హెల్మట్" అనే సినారాలు చేస్తూ ప్రధాన భవంతి ప్రవేశద్వారానికి రెండువైపుల బుధవారం ఉదయం వరకూ నిలిచిపోయారు.

ఇదిలా వుండగా తూర్పు జర్మనీలో నాటకీయ పరిణామాలకు నాందివలికిన శాంతి యుత విప్లవ ప్రభవస్థానం లీప్‌జిగ్‌లో ఉభయ జర్మనీల ఏకీకరణ సమయాన్ని సూచిస్తూ గంటలు మ్రోగడానికి ముందు వామపక్షీయులు, మితవాదులకు చెందిన వర్గాలు మర్షణకు దిగాయని తూర్పు జర్మనీ మాజీ వార్తా సంస్థ ఎ.డి.ఎన్ తెలిపింది. మితవాద పక్షాలకు చెందిన తీవ్రవాదులు దుకాణాల కిటికీలను పగులగొట్టి దహనకాండకు పాల్పడినట్లు వార్తలందాయి. క్రీజ్‌బర్గ్‌లో గాట్లురువ్విన ప్రదర్శకులతో పోలీసులకు మర్షణ సంభవించింది.

మాగ్‌బర్గ్ నగరంలో భద్రతా దళాలపై రాళ్లుదులుచేస్తూ దుకాణాల కిటికీలను ధ్వంసం చేస్తున్నవారిని పోలీసులు నీటిగొట్టాలతో నీళ్లుచిమ్మి చెదరగొట్టారు.

మండల్ అమలులో జాప్యంతగదు

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:

వెనుకబడిన ప్రాంతాల్లో తీవ్రంగా పెరుగుతున్న నిరసన, పట్టణ వ్యతిరేక తలను తొలగించడానికి మండల్ కమిషన్ సిఫార్సులను ఎలాటి జాప్యమూ లేకుండా అమలుచేయవలసిన అవసరం వుందని ప్రధాని శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్ సింగ్ స్పష్టం చేశారు.

వెనుకబడిన తరగతులవారిలో ఎన్నో ఆశలు చిగురించాయని, యిప్పుడు ఆ సిఫార్సుల అమలు విషయంలో వెనుకంజ వేయడం కష్టమని శ్రీ సింగ్ అన్నారు. ఒకవేళ అలా వెనుకడుగు వేస్తే మరింత హింసాకాండ చెలరేగే అవకాశం వుందని ఆయన అన్నారు.

ఉద్యోగాలలో రిజర్వేషన్లపై తన వైఖరిని సమర్థించుకుంటూ సమాజంలో ఒకవర్గం చేరుపడి పోవడాన్ని నిరోధించడానికి ఈ రిజర్వేషన్లు అత్యవసరమని ఆయన అన్నారు.

"మనదేశంలో ప్రమాదకరమైన ఒత్తిడులు తలెత్తుతున్నాయి" అని ఆయన యు.ఎన్. ఐ. వార్తా సంస్థకు యిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో అన్నారు. దక్షిణ భారతదేశంలో 80 నుండి 90 శాతం వున్న అగ్రేతర వర్ణాలవారు రాష్ట్ర ప్రభుత్వంలో పలుకుబడిని సంపాదించుకోవడానికి రిజర్వేషన్లు దోహదం చేశాయని, అయితే వారికి కేంద్రప్రభుత్వంలో ఎలాటి స్థానం లేకుండా వుందని ఆయన అన్నారు. "ఇలా రాష్ట్రంలో అదుపు సాధించి కేంద్రంలో స్థానం లేకపోవడంవల్ల స్వయం ప్రతిపత్తికి డిమాండ్లు పెరుగుతున్నాయని శ్రీ సింగ్ విశ్లేషించారు.

ఉత్తరభారతదేశంలో హరితవిప్లవంవల్ల గ్రామీణ ప్రాంతాల్లో నూతన ఆర్థికశక్తులు రూపొందాయని, అవి రాజకీయశక్తులుగా పరివర్తనం చెందలేకపోతున్నాయని ప్రధాని అన్నారు.

"కులవిద్వేషాలను నిర్మూలించడానికి ఆర్థికప్రాతిపదికను ఎందుకు పాటించరు? కనీసం రిజర్వేషన్లలోనైనా ఎందుకు ఆర్థిక ప్రాతిపదికను పాటించడంలేదు?" అని ప్రశ్నించగా "అది ఒక చేతితో తలుపు తెరచి మరో చేతితో మూసివేసినట్లే అవుతుంది. రిజర్వేషన్లలో విధించిన కనీస ప్రమాణాలను సాధించడంకూడా సులభమైన విషయం ఏమీ కాదు" అని శ్రీ సింగ్ అన్నారు.

"43 సంవత్సరాల కాలంలో ఎస్.సి, ఎస్.టి.లు పొందిన ఫస్ట్‌క్లాస్ ఉద్యోగాలు 10 నుండి 11 శాతం మాత్రమే. అలాగే రిజర్వేషన్ల ప్రయోజనాలు లేకుండా యితర వెనుకబడిన వర్గాలవారు 4.5 శాతం పొందారు. రిజర్వేషన్లు వున్నప్పటికీ వెనుకబడిన వర్గాలవారు ఎస్.సి, ఎస్.టి.లు ఎదుర్కొంటున్న సమస్యలనే ఎదుర్కొంటున్నారు. పట్టణ పాఠశాలల నుండి వచ్చిన వారు కూడా రిజర్వ్‌డ్ కేటగిరీలలోకి వస్తున్నారు. వారిని తొలగిస్తే రిజర్వేషన్లు ఉత్తుత్తివే అయిపోతాయి. అయితే 10 ఏళ్ల తర్వాత యీ విధానాలను పునస్సమీక్షించుకుంటాం" అని ప్రధాని వివరించారు.

"ప్రతిభ, ఆర్థిక వెనుకబాటుతనాల ప్రాతిపదికగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అంటున్నారు. అది జరుగుతుందనే హామీ ఏమిటి? గతంలో ప్రభుత్వం శుష్కవాగ్దానాలు ఎన్నో చేసింది. మీకు నిజంగా చిత్తశుద్ధి వుంటే ఆ పని ముందే చేసి తరువాత రిజర్వేషన్ విధానాన్ని ప్రకటించి వుండేవారు కదా?" అని ప్రశ్నించగా ఆయన సుదీర్ఘ సమాధానం యిచ్చారు.

"ఉపాధి విధానం గురించి వివరాలను మేము రూపొందిస్తున్నాం. కానీ దానికి కొంత వ్యవధి పడుతుంది. ఈ సమస్య మండల్ కమిషన్ సిఫార్సులతో తలెత్తలేదు. చాలా కాలంగా శ్రామికశక్తి పెరుగుతున్నంతగా ఉపాధి అవకాశాలు పెరగడంలేదు. ఈ విషయంలో ఏదో చర్య తీసుకోవడంలేదు సరికదా కనీసం ఎవరూ ఆలోచించను కూడా లేదు. విద్యావంతులైన నిరుద్యోగుల భ్రమలు తొలగిపోవడంతో దేశసమైక్యతకు ప్రమాదం వాటిల్లింది. కాశ్మీర్‌లో ఇలానే జరిగింది. అందువల్లనే మేము చిత్తశుద్ధితో ఉన్నామని హామీ ఇస్తున్నాను. ఇక ఈ చర్యలు ముందుగా చేపట్టకపోవడానికి కారణం వుంది. ప్రభుత్వం పొత్యపుస్తకం ప్రదాళికలా పనిచేయదు. మండల్ కమిషన్ రిజర్వేషన్ విధానాన్ని ప్రభుత్వం ఆమోదించడంతో సాంఘిక వ్యవస్థకు షాక్' తగిలింది. దానితో మనమందరం ఆలోచించవలసివచ్చింది. ప్రభుత్వంలో వున్న మాలో చాలామందికూడా ఆలోచనలో పడ్డారు. ఇన్నాళ్ళు సహిస్తూ వచ్చిన లేదా అత్యల్ప ప్రాధాన్యత ఇచ్చిన విషయం ఇప్పుడు అత్యంత అవశ్యకలవసరమైకూర్చుంది." అని ప్రధాని అన్నారు.

"నేను విద్యార్థిలోకాన్ని తెలుసుకోవలసిందిగా కోరుతున్న అంశం ఒక్కటే. స్వాతంత్ర్యం వచ్చిననాటినుంచి పరంపరగా ప్రభుత్వాలు వారికి మద్దతు ఇస్తున్నాయి. జీవితంలో బాగుపడడానికిగాను చదువులపై దృష్టిని కేంద్రీకరించమని చెబుతున్నారు, కాని యూనివర్సిటీనుండి బయటపడిన తరువాత వారి సంక్షేమం కోసం చెబుతున్న ఈ మాటలన్నీ అర్థశూన్యమైపోతాయి. వాటిని క్రూరమైన ఉద్యోగవిపణిలో నిలబెడతాయి. ఈ ద్వంద్వ విధానానికి అంతం పలకాలని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం కట్టుబడివుంది. ప్రస్తుతం రూపొందిస్తున్న ప్రణాళికల్లో విద్యార్థులు సెకండరీ పాఠశాలల్లో, కళాశాలల్లో ప్రవేశించిన నాటినుంచి అత్యంత ప్రధానమైన దేశ నిర్మాణ కార్యకలాపాలలో భాగస్వాములను చేయడానికి ప్రాముఖ్యం ఇస్తాయి. దానికి బదులుగా వారి విద్యాభ్యాసం పూర్తికాగానే ప్రయోజనకరమైన ఉపాధి చూపించే బాధ్యతను ప్రభుత్వం స్వీకరిస్తుంది. పనిచేసే పాక్కు కల్పించడంలో మా భావన ఇదే. అంటే ఇది కేవలం ప్రభుత్వచేతనం పొందే పాక్కు కాదు. యువతరం సంఘంలో విలువైన స్థానాన్ని పొందాలని నేను అభిలషిస్తున్నాను. మనకు అపారమైన వనరులు లేవు. అలాటి ఆదర్శప్రాయమైన కార్యక్రమాన్ని అమలుచేయడానికి ప్రభుత్వ యంత్రాంగం పెద్దఎత్తున కదలాలి. దానికి కొంతసమయం పడుతుంది. అందుకే సహనం కావాలన్నాను. ఈ లక్ష్యసాధనకు మనం కలిసి పనిచేయవలసిన అవసరం ఉంది" అని శ్రీ సింగ్ వివరించారు.

"మీరు నూతన ఆర్థికసిద్ధాంతాన్ని వివరించారు సరే! వెనుకబడిన తరగతులవారికి కేటాయించడంవల్ల దాదాపు 30 వేల నుండి 35 వేల ఉద్యోగాలు ఇతరులకు రావు. అలా ఆశాభంగం పొందినవారి సంగతి ఏంచేస్తారు" అని విలేకరి ప్రశ్నించారు.

దానికి సమాధానంగా "పాఠశాలలు, పాలిటెక్నిక్‌లు, కళాశాలలనుండి బయటకు వచ్చేవారి మెరిట్ లిస్టులను తయారుచేస్తాం. వారికి తదుపరి చదువులకు

(మిగతా 7వ పేజీలో)

'వెనుకంజ వేస్తే మరింత హింసావకాశం'

ఈరావణకాష్ఠం ఇలాగే

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:

మండల్ నివేదిక ఆధారంగా ఒ.బి.సి.లకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు అమలును సుప్రీం కోర్టు తీర్పు వచ్చేవరకూ నిలుపు చేయాలని ధర్మాసనం ఇచ్చిన ఆదేశం రిజర్వేషన్ వ్యతిరేకఉద్యమాన్ని నీరుకార్చగలదని ఆశించిన జనతాదళ్ నాయకులకు గాంధీ జయంతినాడు బోట్‌క్లబ్ వద్ద జరిగిన సంఘటనలు ఆశాభంగం కలిగించాయి. అంతేకాదు పలువురు నాయకులకు ఆందోళన కలిగిస్తున్నాయి. రిజర్వేషన్లపై ప్రభుత్వ ప్రకటన దేవీలాల్ రెక్కలు కత్తిరించటానికి ఉద్దేశించినదేకాని చిత్తశుద్ధితో చేసినదికాదని పలువురి అభిప్రాయం. రిజర్వేషన్లు విద్యాసంస్థలకు, కొన్ని రకాల ఉద్యోగాలకూ, ప్రమోషన్లకూ వర్తించవని ప్రధాని పలుమార్లు చేసిన ప్రకటనలు ఈవిషయాన్ని ధృవపరుస్తున్నాయి. ప్రధాని అనాలోచితంగా, అనుచిత సమయంలో రాజకీయ ప్రయోజనాలకోసం చేసిన ప్రకటన ఉత్తరహిందూస్థానంలో కనీవినీ ఎరుగని పద్దతిలో కల్లోలాన్ని సృష్టించింది. ప్రధాని పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా తయా

(మిగతా 7వ పేజీలో)

ఆనందంతో సమైక్య జర్మనీ

బెర్లిన్ గంటల మ్రోతలు, బాణాసంచాపేలుళ్లతో ఆనందోత్సాహాల మధ్య బుధవారం జర్మనీ ఏకీకరణ పూర్తయింది. 45 సంవత్సరాల అనంతం నేటికి రెండు జర్మనీలు విలీనమయ్యాయి. రెండవ్వప్రపంచ యుద్ధం అనంతరం జర్మనీ రెండుగా విడిపోయింది.

జర్మనీ ఏకీకరణకు గుర్తుగా హిట్లర్ కోట వద్ద జెండాను ఎగురవేశారు. ఛాన్సలర్ హెల్మట్‌కోల్, ఇతర నాయకులు రీస్టాగ్ భవనంలో సమావేశమై ఈ కార్యక్రమాన్ని తిలకించారు. ప్రసారవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఈ ఏకీకరణ ఉత్సవాన్ని దూరదర్శన్‌లో వీక్షించారు. తూర్పు, పశ్చిమ జర్మనీల నుంచి 14 మంది పాఠశాల విద్యార్థులు 60 చదరపు మీటర్ల జర్మన్ పతాకాన్ని తీసుకురాగా దానిని రీచ్‌స్టాగ్ భవనం ముందు 40 మీటర్ల ఎత్తున ఆవిష్కరించారు.

"పూర్తి సార్వభౌమత్వంతో రెండు జర్మనీలు తిరిగి ఒకటయ్యాయి" అని జర్మన్ టెలివిజన్‌లో ఒక ఎనౌన్సర్ ఆనందోత్సాహాలమధ్య ప్రకటించారు.

ఇరాక్ జలాల్లో టిప్పుసుల్తాన్

దుబాయ్, అక్టోబర్ 3:

ఇరాక్‌లో ఉన్న భారతీయులను స్వదేశం తీసుకురావడానికి వచ్చిన భారత్ నౌక టిప్పుసుల్తాన్ బుధవారం ఉదయం ఇరాక్ సముద్రజలాల్లోకి ప్రవేశించింది.

కాని ఆ నౌక నిలుపడానికి మందుగా అనుకున్న రేవులో కాకుండా బోర్-ఆల్-జుబేర్ రేవులో నిలుపడానికి ఇరాక్ అధికారులను అనుమతి అడిగారు.

మేరీపై హన్మన్నఫిర్యాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 3:

సికింద్రాబాద్ కాంగ్రెస్(ఐ) శాసనసభ్యురాలు శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ అసభ్యప్రవర్తన గురించి ముఖ్యమంత్రికి, పార్టీ అధిష్ఠానవర్గానికి తెలియజేయగలమని పి.సి.సి(ఐ) అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావు తెలిపారు. బుధవారంనాడు గాంధీభవన్‌లో విలేకరులతోమాట్లాడుతూ ఈ, వ్యవహారంలో ఇంతకుమించి తానేమీ చెప్పలేననికూడా ఆయన చెప్పారు. శ్రీమతి మేరీరవీంద్రనాథ్, పార్టీ మహిళా కార్యకర్తలు పరస్పరం చేసుకున్న ఫిర్యాదులపై విచారణ జరిపిస్తామని అన్నారు. విలేకరుల సమావేశానికి హాజరైన అఖిలభారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కుముద్‌బెన్‌జోషిని ఈ సంఘటనపై వ్యాఖ్యానించాలని కోరగా పార్టీలో క్రమశిక్షణ ఉండాలని, అందరం నమ్ముతున్నామని, పి.సి.సి. అధ్యక్షుడు ఆ సంగతి చూస్తారని అన్నారు.

పార్టీ సభ్యత్వం పుచ్చుకొని ఎమ్మెల్యేలు,ఎం.పిలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాంధీభవన్‌కు వచ్చి తీసుకెళ్ళాలని పి.సి.సి. అధ్యక్షులు శ్రీ వి.హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. ఈ నెలాఖరువరకు సభ్యత్వం గడువు పూర్తవుతున్నందువల్ల మరుకుగా చేపట్టాలని కోరారు.

నిజామాబాద్ జిల్లా పర్విలో తలపెట్టిన జోగినుల పునరావాస కేంద్రానికి ఈనెల 14వ తేదీన శంకుస్థాపన చేస్తారని శ్రీమతి జోషి చెప్పారు. ఈ కేంద్రంలో జోగినులకు వృత్తివిద్యలో శిక్షణ ఇవ్వడం, వారి పిల్లలకు చదువు చెప్పడంవంటి కార్యక్రమాలు ప్రారంభిస్తారని వారు చెప్పారు. ఈ కేంద్రం కోసం కేంద్రప్రభుత్వం 9 లక్షల గ్రాంట్ ఇచ్చిందని , రాష్ట్రప్రభుత్వం రికరింగ్ వ్యయాన్ని సమకూరుస్తుందని చెప్పారు. జాతీయ సామాజిక కార్యాచరణ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు హైదరాబాద్‌లో అడ్వాన్స్ కంప్యూటర్ కోర్సులు ప్రారంభిస్తామని తెలిపారు.

'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ప్రతులుదగ్ధం

మధురాంతకం, అక్టోబర్ 3:

మధురాంతకంవద్ద ఆందోళనకారులు "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" ప్రతులను తగులబెట్టారు. దినపత్రికలను తీసుకువెడుతున్న వ్యానును వారు ధ్వంసం చేశారు.

బుధవారంనాటి "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" ప్రతులను దక్షిణ ఆర్కాట్ జిల్లాకు తీసుకువెడుతున్న ఒక వ్యానును 30 మంది అడ్డగించారు. డ్రైవర్‌ను, అందులో ప్రయాణిస్తున్న మరో వ్యక్తిని బయటకు లాగి వ్యాను కిటికీలను, హెడ్‌లైట్లను పగులగొట్టి అందులో ఉన్న పేపర్లను తగులబెట్టారు. రు. 28,000 విలువగల పేపర్లు దగ్ధమైపోయాయి. వీరు పట్టాలిమక్కల్ కభి(పి.ఎం.కె.) చెందినవారై ఉండవచ్చునని పోలీసులు అభిప్రాయపడ్డారు.

మండల్ కమిషన్ సిఫార్సులకు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని ఇటీవల ఒక సదస్సులో పి.ఎం.కె. విమర్శించింది.

ఫ్రంట్‌కు రాజీవ్ సలహా

కొత్త నేతనుఎన్నుకోండి

బొంబాయి, అక్టోబర్ 3:

నేషనల్ ఫ్రంట్ కొత్తనాయకుని ఎన్నుకోవాలని ప్రతిపక్షనాయకుడు, మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ పిలుపునిచ్చారు.

బ్లిట్జ్ సంపాదకుడు, ప్రముఖ పాత్రికేయుడు శ్రీ ఆర్.కె.కరంజియాకు యిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన "ప్రధాని శ్రీ వి.పి.సింగ్ తాను ప్రధానిగా సర్వనాశనకారినవుతానని ఆనాడు చెప్పిన జోస్యం యిప్పుడు నిజం అవుతోంది. కొత్తనాయకుని ఎన్నుకోవలసిన సమయం ఆ పార్టీకి ఆసన్నమైంది" అని అన్నారు.

యువకులు ఆత్మాహుతికి పాల్పడరాదని, భాధ్యతాయుతులైన వారందరూ విజ్ఞప్తి చేయవలసిన తరుణం యిదని శ్రీ రాజీవ్ అన్నారు. తాను కుల నిర్వచనానికి వర్గ నిర్వచనాన్నికూడా కలిపిన రిజర్వేషన్లకు, వాటిఅమలుకు వ్యతిరేకిని కావని ఆయన స్పష్టం చేశారు.

ప్రత్యామ్నాయ సామాజిక, ఆర్థిక పథకాలు, సద్భావనాయాత్ర, వి.పి.సింగ్ ప్రభుత్వం పడిపోతే తాను ఏమీ చేయదలచుకొన్నది వంటి అనేక అంశాలను ఆయన ప్రస్తావించారు.

వీధులలో పడినది, ఆత్మాహుతులు సాగిస్తున్నది కేవలం యువతరం మాత్రమేకాదని ఆయన అన్నారు."కాశ్మీర్, పంజాబ్, అస్సాం పరిస్థితుల నేపథ్యంలో దానిని దర్శించాలి. ఆర్థిక పరిస్థితిని చూడాలి. అన్నిటికన్నా మిన్నగా బి.జె.పి. రెచ్చగొడుతున్న మతతత్వాండనవాదాన్ని చూడాలి" అని శ్రీ రాజీవ్ అన్నారు.

రిజర్వేషన్లపై కాంగ్రెస్ వైఖరిని వివరిస్తూ కేవలం కులాన్ని మాత్రమే పరిగణిస్తే యిబ్బందులు ఎదురవుతాయని ఆయన అన్నారు. "కేవలం అని ఎందుకంటున్నానంటే హిందూ సమాజంలో కులం వాస్తవికాంశం. అది లేదని నటించలేము" అని శ్రీ రాజీవ్ చెప్పారు.

ఆ వాస్తవం ఎలావున్నా కులరహిత సమాజనిర్మాణానికి అన్ని చర్యలూ తీసుకోవాలని ఆయన అన్నారు. మండల్ నివేదిక ఎన్నికలపై చూపుతో చేసిన రాజకీయ మహేంద్రజాలమని శ్రీ రాజీవ్ విమర్శించారు.

ఫెర్నాండజ్ భాష్యం

రాజకీయరంగంలో కొత్త చుట్టరికాలు

కొచ్చిన్, అక్టోబర్ 3:

మండల్ సిఫార్సుల అమలుపై వివిధ రాజకీయపక్షాల మధ్య నెలకొన్న విభిన్న దృక్పథాలు దేశంలో "రాజకీయశక్తుల మధ్య కొత్త చుట్టరికాల"కు దారితీస్తాయని రైల్వేమంత్రి శ్రీ జార్జిఫెర్నాండజ్ వ్యాఖ్యానించారు.

ఎర్నాకులం ప్రెస్‌క్లబ్‌లో మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ మరింత సమసమాజ నిర్మాణానికి పోరాటం సాగుతోందని, మార్పుకోరే వారందరూ పోరాటం సాగించడానికి కలసివస్తారని ఆయన అన్నారు.

మండల్ సిఫార్సుల అమలుకు ప్రభుత్వం చేసిన నిర్ణయం "అచంచల"మైనదని అంటూ యీ విషయంలో జనతాదళ్‌లోనూ, నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలోనూ భిన్నాభిప్రాయాలున్నట్లు పత్రికలలో వస్తున్న వార్తలను ఆయన ఖండించారు.

మండల్ నివేదిక అమలును నిలుపు చేసి, జాతీయస్థాయి చర్చ జరపాలని బి.జె.పి. నాయకులు యిచ్చిన పిలుపు "అసమంజస"మైనదని ఆయన అన్నారు. మండల్ కమిషన్‌ను నియ

(మిగతా 7వ పేజీలో)

'మరణభవనం' చర్చికిస్వాధీనం

స్పేర్డ్లోహాన్స్(యు.ఎన్.ఆర్), అక్టోబర్ 3:

రష్యా విప్లవం చివరి రోజుల్లో జార్ చక్రవర్తి, ఆయన కుటుంబసభ్యులను ఉరితీసిన భవనాన్ని చర్చికి అప్పగించాలని స్థానికులు చేసిన డిమాండ్‌ను నగర కౌన్సిలర్లు ఆమోదించారు.

జార్ నికోలస్-2 కుటుంబాన్ని విశ్వాసపాత్రులైన సేవకులను ప్రస్తుతం స్పేర్డ్లోహాన్స్ అని పిలువబడే ఎకతరిన్‌బర్గ్‌లో ఇపటైర్ అనే భవనంలో కాల్చి చంపారు.

ఐక్యజర్మనీకి సింగ్, రాజీవ్ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:

జర్మనీ ఏకీకరణను పురస్కరించుకుని ప్రధాని శ్రీ వి.పి.సింగ్, మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ బుధవారం జర్మన్లకు శుభాకాంక్షలు తెలిపారు. "శాంతి, సమానత్వం, నిశ్శలత్వానికి మారుపేరుగా అద్వితీయశక్తిగా సమైక్య జర్మనీ నిలువగలదన్న నమ్మకం మాకుంది. భారత-జర్మనీల మధ్య స్నేహ సహకారాలు మరింత బలం పుంజుకోగలవని మేము భావిస్తున్నాము" అని శ్రీ సింగ్ జర్మనీ ఛాన్సలర్ హెల్మట్‌కోల్‌కు పంపించిన సందేశంలో పేర్కొన్నారు.

హెల్మట్‌కోల్‌కు శ్రీ రాజీవ్‌గాంధీ పంపిన సందేశంలో "జర్మనీ ఏకీకరణను చరిత్రాత్మక ఘట్టంగా" అభివర్ణించారు. శాంతి, సమైక్యతలను మరింత పటిష్టపరిచేందుకు జర్మనీ కృషి చేయగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

జహీరాబాద్‌లో బి.జె.పి. నేత శ్రీ అద్వానీ రథయాత్ర. బహిరంగసభ దృశ్యం

'జన్మభూమి'నికాదంటే అధోగతే!

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

జహీరాబాద్, అక్టోబర్ 3:

రామజన్మభూమి మందిర నిర్మాణం విషయంలో ప్రజాభిప్రాయాన్ని మన్నించని రాజకీయనాయకులు అధోగతి పాలవుతారనీ, ములాయంసింగ్ యాదవ్ ఎంతకు తెగించినా రామమందిరాన్ని నిర్మించితీరుతామని భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ లాల్‌కృష్ణ అద్వానీ పేర్కొన్నారు.

కర్నాటక రాష్ట్రంలోని ఉమ్నాబాద్‌లో, మెదక్ జిల్లాలోని జహీరాబాద్, సదాశివపేట ప్రాంతాల్లో జరిగిన బహిరంగసభల్లో ఇవాళ మధ్యాహ్నం ప్రసంగిస్తూ శ్రీ అద్వానీ పైవిధంగా పేర్కొన్నారు.

సోమనాథ్-అయోధ్య రథ యాత్రలో భాగంగా శ్రీ అద్వానీ పైవిధంగా అన్నారు. ఉమ్నాబాద్ నుండి ఆంధ్రప్రదేశ్‌లోని మాడ్కి గ్రామంలో సోమనాథ్-అయోధ్య రథం ప్రవేశించినప్పుడు ప్రజలు అఖండస్వాగతం పలికారు. అనంతరం ఆయన జహీరాబాద్‌లో బహిరంగసభను ఉద్దేశించి మాట్లాడుతూ "ఇండోనేషియాలోని ముస్లిం సోదరులు రామున్ణి ఆదర్శపురుషుడిగా భావించి పూజిస్తున్న తరుణంలో భారతదేశంలోని ముస్లిములు రామున్ణి ఎందుకు కొలవరు? దీనికి కేవలం రాజకీయనాయకులే కారణం. ఓట్ల కోసం భగవంతుడి నుంచి ప్రజలను వేర్పుతున్నారు" అని అన్నారు. కేవలం ఓట్లను రాబట్టడానికే రాజకీయనాయకులు యోచిస్తున్నారేగానీ, జాతీయతాభావాలనెలా పెంపొందించాలనేది విస్మరిస్తున్నారని ఆయన అన్నారు. ఇవాళ్టి రాజకీయ నాయకుల ఆలోచనాసరళే మారిపోయిందనీ, వారినరానా స్వార్థం జీర్ణించుకొని పోయిందని ఆయన విమర్శించారు.

గజనీమహ్మదు ధ్వంసం చేసిన సోమనాథ్ దేవాలయాన్ని నెహ్రూ మంత్రివర్గ సభ్యుడైన సర్దార్ వల్లభభాయ్‌పటేల్ పునర్నిర్మించారనీ, అలాటి భవ్యమందిరంలో భగవంతుని ఆశీస్సులతో అయోధ్యకు బైలుదేరితే శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ ప్రభుత్వం , కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ విమర్శించడం శోచనీయమని ఆయన చెప్పారు.

"ఈ రథయాత్రను రాజీవ్‌గాంధీ తప్ప అంటున్నారు. తన పార్టీ అధికారంలోవున్న రాష్ట్రాలలో రథం ప్రవేశించకుండా అడ్డుకుంటాననీ ఆమేరకు తన ముఖ్యమంత్రులకు ఆదేశాలిస్తానని వీరావేశాలు పోయాడు. కానీ ఏం జరిగింది? మహారాష్ట్ర, కర్నాటకల్లో పర్యటించాను. ఇప్పుడు ఆంధ్రలో అడుగెట్టాను. ఈ ప్రాంతాల్లో నా రథం అడుగెట్టగానే ఆయా రాష్ట్రాల పోలీసులొచ్చి అరెస్టు చేస్తారేమో అనుకున్నా. ఆశ్చర్యం.....పోలీసులు భారీ ఎత్తునే వచ్చారుగానీ సెక్యూరిటీ కోసం అన్నారు. దీంతో వొక విషయం తేటతెల్లమవుతోంది. ఏమంటే రాజీవ్‌గాంధీ కన్నా కాంగ్రెస్‌పార్టీ ముఖ్యమంత్రులే తెలివిగలవారన్నది" అని శ్రీ

(మిగతా 8వ పేజీలో)

మైసుమాలో సైన్యం

శ్రీనగర్, అక్టోబర్ 3:

ఇక్కడకు సమీపంలోని మైసుమా వద్ద బుధవారం సైన్యాన్ని మోహరింపజేశారు. బరాముల్లా జిల్లాలోని సంగ్రామ వద్ద ఉగ్రవాదులు జమ్ము, కాశ్మీర్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్‌ను ఒక కానిస్టేబుల్‌ను గాయపర్చారు.

ఇదిలావుండగా కర్ఫ్యూ అమలులోవున్న హన్‌ద్వారా నగరంలో మృతులసంఖ్య 16కు చేరుకుంది. ఈద్ మిలాదునబి పండుగ సందర్భంగా నిషేధానికి గురయిన జె.కె.ఎల్.ఎఫ్. వర్గం విద్యార్థులు బుధవారం ప్రదర్శన జరుపుతున్న దృష్ట్యా మైసుమాలో కర్ఫ్యూ సడలింపును ఉపసంహరించుకున్నారు. శ్రీనగర్‌లో ఎక్కడా బుధవారం కర్ఫ్యూను విధించలేదు.

బరాముల్లా జిల్లాలోని సంగ్రామ వద్ద కొందరు ఉగ్రవాదులు జమ్ము-కాశ్మీర్ పోలీసు వాహనంపై దాడిజరపగా డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ అమర్‌సింగ్, ఒక కానిస్టేబుల్ గాయపడ్డారని పోలీసులు తెలిపారు.

మండల్ కుమద్దతుగా ఆత్మహత్యాయత్నం?

నాగ్‌పూర్, అక్టోబర్ 3:

మండల్ సిఫార్సులకు మద్దతుగా ఒక విద్యార్థి ఆత్మహత్యకు ప్రయత్నించిన తొలి సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.

ఒక కామర్స్ కళా

సద్దామ్‌పై దొలగితే ఇజ్రేల్ సంగతి చూద్దాం

ఐ.రా.సమితి, అక్టోబరు 3: : సింధుశాఖ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావటం అవశ్యకం అని, అమెరికా ప్రెసిడెంట్ జార్జిబుష్, నొక్కి వక్కాణించారు. ఇరాక్ గనుక, కువయిట్ నుంచి ఉపసంహరించుకొనుట జరిగిన పక్షంలో, "అరబ్‌లకు ఇజ్రాయెల్‌కు విరికలు విభేదాలూ కలగటానికి కారణం అయిన సంఘర్షణ సమస్యను పరిష్కరించటానికి సదవకాశాలు ఏర్పడటం సాధ్యం కావచ్చు" అని, శ్రీ బుష్ వక్కాణించారు.

ప్రెసిడెంట్ బుష్ సమితి సర్వ ప్రతినిధి సభ 45వ వార్షిక సాధారణ సమావేశంలో ప్రసంగించారు.

తన ప్రసంగం కొనసాగిస్తూ, దురాక్రమణదాడిని సహించటం ఉండగదనీ, దురాక్రమణ వలన లాభపడనీయటం అనేది కుదరదు, అనుమతించబడదు. అని స్పష్టంగా వ్యక్తం అయ్యేట్లు చేయటమే ప్రపంచపు ప్రధమ, ప్రస్తుత, శాశ్వతంగా అనుసరించవలసిన కర్తవ్యం అని ప్రెసిడెంట్ బుష్ ప్రకటించారు.

"సైనిక బలాలను వుపయోగించే పరిస్థితి, అవసరం ఎప్పుడూరాదని ఇక్కడ ఐ.రా. సమితిలోని మనం అందరం ఆశిస్తున్నామని స్పష్టపరుస్తున్నాను. మనం కోరుతున్నది, శాంతియుత పరిష్కారం-దౌత్య సంబంధమైన పరిష్కారం, అని పేర్కొన్నారు.

"మరొక విషయం, కువాయిట్ నుంచి ఇరాక్ వేషరతుగా వైదొలగిన తర్వాత, ఇరాక్, కువాయిట్ తమ విభేదాలను శాశ్వతంగా పరిష్కరించుకొనే సదవకాశం వుంటుందని నా విశ్వాసం. అట్లాగే, సింధుశాఖ ప్రాంత దేశాలు తమ సుస్థిరతత్వానికి, నూతన ఏర్పాట్లు చేసుకొనే వీలు ఏర్పడవచ్చు అని కూడా నమ్ముతున్నాను, ఆ ప్రాంతంలోని అన్ని దేశాలూ, ప్రజలూ ఇజ్రాయెల్ నుంచి ఆరబ్‌లను విడదీసే సంఘర్షణ సమస్యను పరిష్కరించుకోటానికి కూడా, సదవకాశాలు ఏర్పడతాయని నా దృఢ విశ్వాసం" అన్నారు.

ఇరాక్ ప్రభుత్వం ఇంకా వాస్తవాలను పరికించవలసి వుంది. అయితే నేను గత నెలలో చెప్పినట్లు కువాయిట్‌ను ఆక్రమించి కల్సివేసుకొన్న పరిస్థితి కొనసాగటం అనేది ఎంతమాత్రం అసమర్థనీయదు" అని శ్రీ బుష్ వక్కాణించినప్పుడు సమితి సాధారణ సభలో 159 దేశాలకు చెందిన సభ్యులు హర్షధ్వానాలు గావించారు.

ఇరాక్ నాయకులు ఇది విచక్షించుకోవాలి, ఇది ఇరాక్- ప్రపంచం మధ్య పోరాటం!

నా ప్రభుత్వ విధానాన్ని స్పష్టంగా స్పష్టం చేయనివ్వండి. "కువయిట్ నుంచి నిర్వివాదంగా, వేషరతుగాను తక్షణం, ఉపసంహరించుకొనేట్లు, ఇరాక్ నాయకులను ఒత్తిడి, బలవంతం చేయటానికి ఆంక్షలు వుపయోగించటాన్ని, అమెరికా 'బలపరుస్తుంది' అని బుష్ ఎలుగెత్తి చాటారు. ఆహారం మందులు, మానవతా దృక్పథంతో పంపటం, పంపిణీ చేయటంపై సరైన పర్యవేక్షణలో జరగటం కూడా బలపడుతున్నాము. మా తాగాదా ఎంత మాత్రం ఇరాక్ ప్రజలతో కాదు.

- వారు బాధపడటం మా అభిమతం కాదు. ప్రపంచం తగాదా అంతా, దాడికి ఉత్తర్వు చేసిన నియంతతోనే. కాని పైమాట త్వరత్వరగా అయిపోతోంది, ఆగటం లేదు.

సమితిని శ్రీ బుష్ అభినందించారు. సమితి ఏటిష్టతకు, సోవియట్ యూనియన్‌లో ఇటీవలి మార్పులు వాలా దోహదం చేశాయని ఆయన మెచ్చుకొన్నారు.

సుభాష్‌మృతిపై 3న న్యాయవిచారణ

జగిత్యాల, అక్టోబరు 3: కరీంనగర్‌జిల్లా జగిత్యాల డివిజన్ సిరిసిల్లా వద్ద ఆగస్టు 28న పోలీసులకు సి.పి.ఐ.ఎం.ఎల్. ఫణిబాగ్చీవర్గం నాయకుడు శ్రీ కె.రవి అలియాస్ సుభాష్‌కు మధ్య జరిగిన కాల్పులలో తీవ్రవాద నాయకుడు సుభాష్ మరణించిన విషయంపై జగిత్యాల అసిస్టెంట్ కలెక్టర్ డాక్టర్ విజయకుమార్ అక్టోబర్ 3న సిరిసిల్లా మండల రెవిన్యూ కార్యాలయంలో విచారణ జరుపుతారు. ఆసక్తి గలవారు సిరిసిల్లా ఎం.ఆర్.ఓ. కార్యాలయంలో హాజరయి తమ వాంగ్మూలం ఇవ్వచ్చని అసిస్టెంట్ కలెక్టర్ విజ్ఞప్తి చేస్తున్నారు.

సుభాష్ పోలీసు జీపు నుండి తప్పించుకుపోయి తమపై కాల్పులు జరుపగా తమ ఆత్మరక్షణకై తాము కాల్పులు జరిపామని పోలీసులు చెబుతుండగా సుభాష్‌ను పోలీసులు కాల్చివంపారని నక్సలైట్లు ఆరోపిస్తున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్(ఐ) ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత కరీంనగర్ జిల్లాలో జరిగిన మొట్టమొదటి ఎన్‌కౌంటర్‌లో సుభాష్ మృతి చెందారు.(కం)



తెలుగుగంగపై చెన్నా అలక్ష్యవైఖరి

తిరుపతి అక్టోబరు 3: (నవవార్త): చర్చల పేరుతో తెలుగుగంగ పథకాన్ని ముఖ్యమంత్రి డాక్టర్. మర్రి చెన్నారెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నారని తెలుగుదేశం నాయకుడు శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు ఇక్కడ తీవ్రంగా విమర్శించారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు పత్రికల వారితో మాట్లాడుతూ 'కర్నాటక రాష్ట్రం ఇప్పటికే కృష్ణాజలాలను అనుమతించిన వీడువందల శతకోటి ఘనపుటడుగుల నీటికంటే అదనంగా 450 శతకోటి ఘనపుటడుగుల నీటిని వాడుకుంటోందని, దాదాపు వంద కంటే అధికంగా ఎత్తిపోతల నీటి పథకాలను అక్రమంగా ప్రారంభించిందని శ్రీ నాయుడు విమర్శించారు.

ఈ పథకాలన్నిటికీ ఇంతవరకు కేంద్ర జలసంఘం, పర్యావరణ విభాగాలకు చెందిన అనుమతి లభించలేదని శ్రీ కృష్ణమనాయుడు తీవ్రంగా విమర్శించారు.

కర్నాటక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సభా సంఘానికి, అధికార కమిటీకి తమ రాష్ట్రంలో జలాల వినియోగంపై పరిశీలన జరపడానికి అనుమతి నిరాకరించిందని అయితే ఈ విషయాన్ని గురించి ఇటీవల ముఖ్యమంత్రి కర్నాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులతో చర్చలు జరిపిన సందర్భంలో ప్రస్తావించడానికి ప్రయత్నించలేదని శ్రీ ముద్దుకృష్ణమ నాయుడు అన్నారు.

కర్నాటక రాష్ట్రం నీటిని వినియోగించుకోవడంలో చట్టాన్ని అతిక్రమిస్తోందని శ్రీ నాయుడు విమర్శించారు.

మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం అగ్రనాయకుడు శ్రీ ఎన్.టి. రామారావు జలవిద్యుత్ కర్మాగారాన్ని ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించాలని, దీనివల్ల మహారాష్ట్రకు విద్యుత్తును సరఫరా చేయవచ్చునని సూచించారన్ని అంతేకాకుండా ఆ నీటితో వ్యవసాయపు పనులుకూడా చేపట్టవచ్చునని తెలిపారని శ్రీ నాయుడు అన్నారు.

మహారాష్ట్రలోని క్యోనా జలవిద్యుత్ కర్మాగారం దాదాపు 150 శతకోటి ఘనపుటడుగుల కృష్ణానది నీటిని వినియోగించుకుంటుందని ఆ తరవాత ఆ నీరంతా అరేబియా సముద్రంలో విసిపోతోందని ఆయన అన్నారు.

ఆ మిగులు నీటిని వినియోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రయత్నాలు చేయాలని ఆయన అన్నారు. అయితే ఈ సూచనను ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి పట్టించుకోలేదని శ్రీ నాయుడు విమర్శించారు.

అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నెల్లూరు జిల్లాలోని నాయుడుపేట వద ప్రమాణాలకు సరిపోని విధంగా వంతెన నిర్మించిన బ్లాక్ లిస్టులోని ఒక కాంట్రాక్టర్‌కి కోట్లాది రూపాయల శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పని అప్పగించడంపై శ్రీ నాయుడు తీవ్రంగా ఆక్షేపించారు.

ఖాకీలలారీలవల్లే శ్రీనివాసరావుమృతి

అవనిగడ్డ, అక్టోబరు 3: [నవవార్త] : కృష్ణాజిల్లా, చల్లపల్లి గ్రామానికి చెందిన చిట్టిబొమ్మ శ్రీనివాసరావు ఖాకీల లారీల విన్యాసంలోనే మృతి చెందినట్లు ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం కృష్ణాజిల్లా శాఖ నిజనిర్ధారణ కమిటీ నిర్ణయం చేసింది. శ్రీనివాసరావు మృతిని లాకప్ హత్యగా పేర్కొంటూ వివిధ పార్టీల నాయకులు గత గురు, శుక్రవారాలు రాస్తారోకోలు, బంద్ కార్యక్రమాలు నిర్వహించిన విషయం పాఠకులకు విదితమే.

ఈ నేపథ్యంలో ఎ.పి.సి.ఎల్.సి. నిజనిర్ధారణ కమిటీ శనివారంనాడు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను డాక్టర్లను పోలీసులతో పాటు ఇతర పట్టణ ప్రముఖులను కలుసుకొని ఈ క్రింది అభిప్రాయాలను వెల్లడించింది. ఈ నెల 25 వ తేదీ మధ్యాహ్నం చాకలి డొంక వద్ద జాదమారుతున్న బృందంపై చల్లపల్లి సబ్-ఇన్‌స్పెక్టర్ మరో ఏడుగురు ఖాకీలు దాడి చేసినప్పుడు అప్పనూలు నివిత్తం వెళ్లిన శ్రీనివాసరావు అందరితోపాటు పారిపోయే ప్రయత్నం చేశారు. ఇరువురు పోలీసులు అతని వెంటబడి పట్టుకొని బూటుకాళ్లతో తన్ని ఎస్.ఐ.కి అప్పగించారు. ఎస్.ఐ. అతనిని బట్టలు విప్పి అర్ధనగ్నంగా స్టేషన్‌కు తరలించి సేకాలు ఆడుతున్న వారిపేర్లు వివరించమని శ్రీనివాసరావు తల, వాతి, వెన్నుపూసల మీద విపరీతంగా కొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి.

అస్వస్థతతో మృతి

అస్వస్థతతో మృతుని అన్న వెంకన్న స్టేషన్‌కు వెళ్లి తమ్ముడిని విడిచిపెట్టమని అభ్యర్థించగా రెండు తెల్ల కాగితాలపై సంతకాలు చేయించుకొని విడిచిపెట్టారు. అయితే పోలీసు దెబ్బలంటే ప్రయివేట్ డాక్టరు చికిత్స చేయరనే భావనతో విషయం చెప్పకుండా డాక్టరు శివప్రసాద్ దగ్గర చికిత్స చేయించారు అయిన కూడా విషయం తెలుసుకోకుండగానే మృతునికి మూడు సెలైన్ సీసాలు ఎక్కించారు. అనంతరం శ్రీనివాసరావును ఇంటికి తీసుకు వెళ్లారు. ఇంటికి వెళ్లిన తరువాత స్టేషన్‌లో జరిగిన విషయాలను భార్యకు, మిత్రులకు, అన్నకు చెప్పాడు. అదే రాత్రి మృతుడు వాంతులు చేసుకోగా అదే సమయంలో వాంతితోపాటు రక్తం పడటంతో తిరిగి అదే డాక్టరు వద్దకు తీసుకువెళ్లారు. కాని అప్పటికే ప్రాణం పోయింది. మధ్యాహ్నం రెండు గంటలకు నిక్షేపంగా బయటకు వెళ్లిన శ్రీనివాసరావు రాత్రికి శవమైనాడని వివరించారు. కాగా ఈ మృతిపై రాజకీయ పార్టీల నహకారంతో ఆందోళన చెలరేగి శవపరీక్ష వివరాలు చెప్పాలని, మృతుని భార్యకు నష్టపరిహారం ఇవ్వాలని, పోలీసులను సస్పెండ్ చేయాలనీ అప్పటి వరకు మృతదేహానికి అంత్యక్రియలు జరపరాదని కుటుంబ సభ్యులు కూడా నిర్ణయించారు. కాగా మూడు రోజుల అనంతరం శవపరీక్ష జరిపి ఫలితం ప్రకటించకపోగా మిగిలిన కోర్కెలను పోలీసులు అంగీకరించలేదు. ఇవేవి చేయకపోగా న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ శవాన్ని పోలీసు స్టేషన్ వద్ద వుంచి శాంతియుతంగా రాస్తారోకో జరుపుతున్న వారిపై లారీఛార్జి జరిపారు. ఆ సమయంలో చుట్టుప్రక్కల గృహాలలోకి సైతం పోలీసులు జొరబడి స్త్రీలతో సహా గాయపరచినట్లు తమకు ఫిర్యాదులు చేశారని సంఘం తెలిపింది.

లారీఛార్జి అనంతరం రాత్రి రెండు గంటల సమయంలో పోలీసులు శ్రీనివాసరావు మృతదేహాన్ని ఖననం చేశారు. ఆ సమయంలో జిల్లా ఎస్.పి. శ్రీ శాంతివారి శవానికి సెల్యూట్ చేసి నూతన వస్త్రాలను పూలదండలను ఆయన స్వయంగా తెప్పించి దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించినట్లుగా పేర్కొనబడిన పోలీసు అధికారి ఒకరు చెప్పడం పట్ల కమిటీ ఆశ్చర్యం చేసింది. శ్రీనివాసరావు మరణంతో తమకేమి సంబంధం లేదంటున్న ఎస్.పి. శ్రీ రాంతివారి మృతుని భార్య నారాయణమ్మకు ఎకరంన్నర పొలం, జీవికరికి ఋణం యిప్పిస్తానని వాగ్దానం ఎందుకు చేయవలసి వచ్చిందో తమకు అంతుబట్టడంలేదని అంటేగాక ప్రతివారు లారీఛార్జి జరిపారని అంటుంటే అలాంటిదేమి లేదని పోలీసులు ప్రకటించడం, భర్త శవాన్ని వదలి భార్య, ఇతర కుటుంబ సభ్యులు ఎందుకు పారిపోయి తలదాచుకోవలసి వచ్చిందనే ప్రశ్నలకు పోలీసుల నుండి ఏ విధమైన సమాధానాలు రాకపోవడంతో మరింత అనుమానాలకు దారితీస్తోందని వారు అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రయోటు వైద్యుల సమక్షంలో శవపరీక్ష జరిపిస్తే వారిద్దరు పొంతన లేని అభిప్రాయాలు వ్యక్తం చేయడంతో శవపరీక్ష సక్రమంగా జరగలేదని అనుమానించవలసి వస్తోందన్నారు. వీటన్నిటి దృష్ట్యా శ్రీనివాసరావు ఏ అనారోగ్య కారణంగా మరణించలేదని ఇది స్పష్టంగా పోలీసులే కొట్టి చంపిన హత్యేనని వి.పి.సి.ఎల్.సి. పునరుద్ఘాటించింది. కాగా శ్రీనివాసరావు మృతికి కారకులైన చల్లపల్లి ఎస్.ఐ. మరో ముగ్గురు కానిస్టేబుల్స్‌లను బాల్యా నేరం క్రింద అరెస్టు చెయ్యాలని, హతుని కుటుంబానికి లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించి మృతి నుంచి శవదహనం వరకు జరిగిన సంఘటనలపై న్యాయవిచారణ జరిపించాలని నిజనిర్ధారణ కమిటీ డిమాండ్ చేసింది.

పోస్టుమార్టం రిపోర్టులో లారీ దెబ్బలున్నాయి

విజయవాడ, అక్టోబరు 3: [నవవార్త] : చల్లపల్లిలో సెప్టెంబర్ 25న లాకప్‌లో చనిపోయాడని భావిస్తున్న మృతుడు చిట్టిబొమ్మ శ్రీను శవంపై ఆరు గట్టి లారీదెబ్బలు ఉన్నాయని డాక్టర్లు పోస్టుమార్టం రిపోర్టులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. పోస్టుమార్టంను బాధితుల పక్షాన పర్యవేక్షించిన ప్రైవేట్ డాక్టర్లు శ్రీ శివప్రసాదరావు చెప్పిన సమాచారం ప్రకారం మృతుడి తలపైన రెండు గాయాలూ, నుదుటిపైన, వీపుపైనా, పిర్రలకు ఎడం ప్రక్క గాయాలు ఉన్నాయి. అయితే ఆ గాయాలేవీ పైకి కనిపించడంలేదని పి.ఎం. రిపోర్టులో మాత్రమే తేలిందని డా. శివప్రసాదరావు చెప్పారు.

అన్యాయం అంటున్న ఎస్.ఐ. నారాయణ

సాధారణంగా పోస్టుమార్టం రిపోర్టు రాయడంలో అన్యాయం జరిగిందని బాధితుల తరపు వ్యక్తులు, ప్రజలూ ఆందోళన చేయడం అనేకసార్లు జరుగుతూ ఉంటుంది. అయితే పి.ఎం. రిపోర్టు రాయడంలో తనకు అన్యాయం జరిగిందని తిరిగి మళ్లా పోస్టుమార్టం జరపాలని ఎస్.ఐ. ఎం. జె.ఎల్. నారాయణరావు ఆందోళన చేయడం బాధితులకు, ప్రజలకు ఆశ్చర్యం కలిగించింది. తాను అసలు శ్రీను వంటిపై చెయ్యి వెయ్యలేదని నారాయణరావు వాదన. కాని ఎస్.పి. శ్రీ రామ్‌తివారి అందుకు నిరాకరించారు. 28వ తేదీ 11 గంటలకి లారీల విన్యాసంతో జనాన్ని చెదరగొట్టి పోలీసులు తమను తరుమి కుటుంబ సభ్యులుగాని, బంధువులుగానీ ఎవరూ లేకుండా అంత్యక్రియలు జరిపించారు.

లారీయెత్తిన చేతులే శవానికి వందనం!

లాకప్‌లో పడేసి లారీలతోకొట్టిన పోలీసులే చనిపోయిన శ్రీను శవానికి దండలువేసి పోలీసు వందనం చేశారని కొందరు తె.దే.నాయకులు ఆరోపించారు. తమ తప్పులేదని చేతులు దులుపుకోవడంకోసమే ఈ ప్రయత్నమని వారు ఆరోపించారు.

ఇదిలావుండగా, డా. శివప్రసాదరావు చెప్పినదాన్నిబట్టి, పోలీసులుకొట్టిన దెబ్బలకుకాక, వాళ్ళకూ, వాళ్ల దెబ్బలకు భయపడి, గుండెపై జరిగిన వత్తిడివల్లే శ్రీను మరణించివుంటాడని తెలుస్తోంది. అయితే అంతకుముందు శ్రీనుకు గుండె సంబంధమైన నొప్పులు ఎప్పుడూ రాలేదని తెలుస్తోంది.

పోలీసుల దౌర్జన్యచర్యలను ఖండిస్తూ శ్రీను మృతికి న్యాయం జరగాలని డిమాండ్‌చేసేందుకు సోమవారం జరగాల్సిన అఖిలపక్ష బహిరంగసభ ఎస్.పి. అనుమతించకపోవడంవల్ల 4వ తేదీకి వాయిదావేయడంది తెలుగుదేశం పట్టణ కన్వీనర్ యార్లగడ్డ రాంప్రసాద్ చెప్పారు. శ్రీను మృతిపై జుడిషియల్ ఎంక్వయిరీ జరగాలని సి.పి.ఎం. నాయకులు శ్రీ వంగల సుబ్బారావు డిమాండ్‌చేశారు.

ఎచ్చకామెర్లవ్యాధితో పలవరిస్తున్నపట్టణం

ఆదోని, అక్టోబరు 3: పచ్చకామెర్ల వ్యాధికి పట్టణమంతా ప్రబలి ప్రజలు అవస్థ పడుతున్నారని, దానికి కారణమైన త్రాగునీటిని శుద్ధిచేయకుండా మున్సిపల్. ఆరోగ్యశాఖాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎ.పి.టి.ఎఫ్. ఆదోనిశాఖ అధ్యక్షులు శ్రీ యెల్లప్ప, ప్రదాన కార్యదర్శి శ్రీ కె.సుహ్మద్ గౌస్ విమర్శించారు.

ఈ వ్యాధి ప్రబలడంవల్ల ఇప్పటికే కొందరు మృత్యువాత పడ్డారని, దీనికి నీటి కాలుష్యమే కారణమని వారు ఆరోపించారు. వ్యాధి నివారణకోసం తక్షణమే చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

4న 'దేశం' సమావేశం

నిర్మల్, అక్టోబర్ 3: ఆదిలాబాద్‌జిల్లా తెలుగుదేశం పార్టీ సమావేశం నిర్మల్‌లో అక్టోబర్ 4న 2-00 గంటలకు జరుగగలదని తెలుగుదేశం పార్టీ అడ్‌హాక్ కన్వీనర్ ఎం.ఎల్.ఎ. వేణుగోపాలాచారి తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు ఇంద్రకరణ్ రెడ్డి అధ్యక్షత వహిస్తారని అన్నారు. జిల్లాలోని మండలాధ్యక్షులు మండల కన్వీనర్లు అందలో పాల్గొనాలని ఆయన కోరారు.

మహాత్మునికి క్షమాపణలతో.....

నూజివీడు, అక్టోబరు 3: (నవవార్త): దేశ స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు పాటుపడిన మన జాతిపిత గాంధీ మహాత్ముని విగ్రహానికి స్థానిక నెహ్రూ పేటలో జరుగుతున్న అవమానం చూసి యావన్మంది భారత ప్రజలు సిగ్గుతో తలవంచుకోవలసిందే. స్వాతంత్ర్యం వచ్చిన రోజుకు గుర్తుగా 1947 ఆగస్టు 16వ తేదీన స్థానిక నెహ్రూ పేటలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఒక స్వాతంత్ర్య సమరయోధుడు ప్రతిష్టాపించటం జరిగింది. అయితే గత రెండు సంవత్సరాలుగా ఈ విగ్రహం ఇదే దుస్థితిలో ఉంది. దేశాన్ని సమైక్యంగా నడిపించిన గాంధీ విగ్రహం కాళ్ళను, అహింసను ప్రబోధించిన ఆయన చేతులను దారుణంగా సంఘ విద్రోహులు విరగగొట్టారు. చివరకు మితిమీరిన అహంకారముతో గాంధి విగ్రహం తలభాగాన్ని ఎత్తుకుపోయారు. మున్సిపల్ ప్రజానాయకులకు తీరిక లేక ఈ విగ్రహం విషయం అసలు పట్టించుకోవటం లేదని పలువురి విమర్శించుతున్నారు. ప్రతి సంవత్సరము గాంధీ జయంతి రోజున విగ్రహానికి పూలమాలలు వేసే ప్రజానాయకులు ఈ గాంధీ విగ్రహాన్ని అసలు పట్టించుకోవడంలేదు. వచ్చే సంవత్సరానికైనా ఈ గాంధి విగ్రహాన్ని పట్టించుకుంటారో లేదే నూజివీడు పట్టణ వాసులు వేచి చూడాల్సిందే.

లారీలసమ్మెతాత్కాలికనిలుపుదల

ఆదోని, అక్టోబరు 3: ఆదోనిలో గత 15 రోజుల నుంచి లారీ యజమానుల సమ్మెతో మిల్లులో ఉత్పత్తి సరకుల రవాణా స్తంభించిపోవడంతో అన్నిరకాల వ్యాపారులు, మిల్లుయజమానులు ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లారీ యజమానుల డిమాండ్లను వ్యాపారులు ఆమోదించడం జరుగలేదు. బయటినుంచి వచ్చిన లారీలు లోడ్‌ను ఎత్తకుండ 'ఆటంక పరచడం జరిగింది. 1985 నుంచి బాడుగరేట్లు వ్యాపారులు పెంచలేదని లారీ యజమానులు ఆరోపించారు.

లారీ యజమానులు తమ సమ్మెను నివారించుటకు తమ అసోసియేషన్ ద్వారా రెండు డిమాండ్లను ప్రతిపాదించారు. దానినమనుసరించి ఆం.ప్ర.లో కి.మీ.కు రూ. 6, కర్నాటకలో 7 రూపాయలు. తమిళనాడులో రు. 4.50 నుంచి 5 గుజరాత్‌కు సరకు రవాణాకు రు. 5, ఇవ్వాలని లేకపోతే తమ అసోసియేషన్ తరపున రేట్లను గురించి పంపిన సర్క్యులర్ ఆమోదించాలని కోరడం జరిగింది. ఈ రెండు ప్రతిపాదనలలో ఏదో ఒకటి ఒప్పుకోవాలని కోరినా, వ్యాపారులు రెండు డిమాండ్లను తిరస్కరించారు.

అయితే మాజీ ఎం.ఎల్.సి. శ్రీ చంద్రశేఖర్ రెడ్డి చొరవ తీసుకోవడం జరిగింది. లారీ అసోసియేషన్ తీర్మానం అనుసరించి బొకర్లు ఇచ్చే చీటీల ద్వారా లోడ్ ఎత్తాలని ఆయన కోరారు.

అందుకు లారీ యజమానులు, వ్యాపారులు ఒప్పుకోవడం జరిగింది. ఈ తాత్కాలిక ఒప్పందం నెలవరకు యధావిధిగా కొనసాగించాలని, ప్రతి ఆదివారం లారీ యజమానుల తరపున ముగ్గురు, వ్యాపారుల తరపున ముగ్గురు ప్రతినిధులు కలుసుకొని తమ కష్టసుఖాలు చెప్పుకోవాలని, ఆ తర్వాత అంతా సవ్యంగా జరిగితే అగ్రిమెంటు చేసుకోవచ్చునని రెండు వర్గాలవారు ఒక నిర్ణయానికి రావడం జరిగింది. లారీ యజమానులకు రీజనబుల్ రేట్లు ఇవ్వాలని లారీ యజమానులు, వ్యాపారులు ఒకరినొకరు అర్థం చేసుకోవాలని పరిస్థితులు విషమించకుండా చూసుకోవాలని శ్రీ చంద్రశేఖర్ రెడ్డి కోరారు.. (కం)

బలహీనవర్గాల గృహాలకుఎల్.ఐ.సి. రుణసహాయం

నిర్మల్, అక్టోబరు 3: నిర్మల్ రెవిన్యూ డివిజన్‌లో బలహీన వర్గాల గృహాల నిర్మాణానికి ఎల్.ఐ.సి. ద్వారా రుణసౌకర్యం కల్పించే యోచన ఉన్నట్లు నిర్మల్ ఆర్.డి.ఓ. గులాం అహ్మద్ తెలిపారు. ప్రభుత్వం బలహీన వర్గాల గృహాల నిర్మాణం కోసం 8 వేలు ఇస్తానని ముందు ప్రకటించి తర్వాత 6 వేలు మంజూరు చేసింది.

నిర్మల్ రెవిన్యూ డివిజన్‌లో 2400 గృహాలు మంజూరుకాగా 1800 గృహాలు వివిధ దశలలో పూర్తి కానున్నాయని ఆయన తెలిపారు.

ఆదిలాబాద్ జిల్లాలో మంజూరైన దాదాపు 15 వేల గృహాల నిర్మాణానికి ఎల్.ఐ.సి. రుణసౌకర్యం అందించడం కోసం అంగీకరించిందని ఆర్.డి.ఓ. అన్నారు. అర్హులైన పేదరుల 10 వేల పాలసీ చేయించడం జరుగుతుందని, అందులో 4 వేలు అప్పుగా ఇవ్వడం జరుగుతుందని మిగతా మొత్తం సాలు సరి ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. బలహీనవర్గాల గృహాలను ఇన్సూరెన్స్ చేయడం జరుగుతుందని గృహాలకు నష్టం వాటిల్లితే ఎల్.ఐ.సి. ద్వారా నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని ఆర్.డి.ఓ. వివరించారు.

నిర్మల్‌లో ఐ.టి.ఐ.

నిర్మల్, అక్టోబర్ 3: అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన సొసైటీ అధ్యక్షులుగా ఆదిలాబాద్‌జిల్లా పార్లమెంటు సభ్యులు శ్రీ నర్సారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఐ.టి.ఐ. క్లాసులు ఈ సంవత్సరం ప్రారంభం కాగలవని, దీనిలో ఎలక్ట్రికల్, వైండింగ్ కోర్సులు వుంటాయని, స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీనిలో 40 సీట్లు ఉంటాయని తెలిపారు.

రథనిర్మాణానికి 4లక్షలవ్యయం

ఉరవకొండ, అక్టోబరు 3: స్థానిక శ్రీ కరిబసవస్వామి గవిమఠం సంస్థానానికి చెందిన రథ నిర్మాణానికి 4 లక్షల రూపాయలు వ్యయం చేయదానికి అంచనాలు వేసి ప్లానుతో పాటు దేవాలయ డివ్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కి పంపినట్లు గవిమఠం మేనేజర్ శ్రీ వి.వి.సుబ్బారావు తెలిపారు. ఈ రథం ఎత్తు దాదాపు 50 అడుగుల దాకా ఉంటుందని, మత్తికట్టెతో పూర్తి రథ నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ రథనిర్మాణానికి స్థానిక ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

గవిమఠం వెనుక భాగంలో సర్వేనెంబరు 473లో 30 ఎకరాల్లో వేసిన నీలగిరి చెట్లను 24వతేదీ వేలం వేశామని, దాని తోపాటు తుమ్మచెట్లు 200, నీలగిరి చెట్లు 2,500 వేలం వేసినట్లు ఆయన తెలిపారు.

ఉన్నతపాఠశాలలేనిచోట జూనియర్ కళాశాల

తుంగతుర్తి, అక్టోబరు 3: నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని అర్వపల్లి మండల కేంద్రంలో వున్నతపాఠశాల లేకుండా ఇటీవల జూనియర్ కళాశాలను ఏర్పాటుచేయడంతో ప్రజలు ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు. ఉన్నతపాఠశాల లేకుండా జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం జిల్లాలో మరెక్కడ లేదేమోనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

అర్వపల్లిలో ప్రాథమిక పాఠశాల మాత్రమే ఉంది. ఇందులో ఏడవ తరగతి వరకు మాత్రమే బోధిస్తుంటారు. ఉన్నత పాఠశాల కొరకు పరిసర గ్రామాలను ఆశ్రయిస్తున్న విద్యార్థుల పరిస్థితి దయనీయంగా ఉంటుంది. ఇక ఈ పరిసర ప్రాంతంలోనున్న జాజిరెడ్డిగూడెం, నాగారం, వర్ధమాన్‌కోట, తిమ్మాపురం ఉన్నతపాఠశాలల్లో పదవ తరగతి పరీక్షా కేంద్రాలు కావడంవల్ల విద్యార్థులు సుమారు 25, 30 కిలోమీటర్ల దూరంలోనున్న తిర్మలగిరి, సూర్యాపేటకు వెళ్ళాల్సి వస్తోంది. జాజిరెడ్డి గూడెంలో పోస్టాఫీసు, పోలీసు స్టేషన్ ఉన్నందున పదవతరగతి పరీక్షా కేంద్రం ఏర్పాటుచేసి, అర్వపల్లి మండల కేంద్రంలో ఉన్నతపాఠశాలను ఏర్పాటు చేయాలని ఆ గ్రామసర్పంచ్ శ్రీ జగన్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

4న నిర్మల్‌కు అద్వానీరథం

నిర్మల్, అక్టోబర్ 3: సోమనాథ్ అయోధ్య రథ యాత్రలో భాగంగా ఈనెల 4న భారతీయజనతాపార్టీ అధ్యక్షులు ఎల్.కె.అద్వానీ నిర్మల్ పట్టణానికి వస్తున్నారు. జాతీయ రహదారిపైగల మూడు పట్టణాల్లో బహిరంగసభలు ఏర్పాటుచేయాలనుకు బి.జె.పి. సన్నాహాలు చేసింది. నిర్మల్‌కు తాత్కాలిక సమాచారం ప్రకారం ఆయన సాయంత్రం మూడు గంటలకు నిర్మల్‌కు, అరు గంటలవరకు ఇచ్చోడ ఎనిమిది గంటల తరువాత ఆదిలాబాద్ చేరుకుంటారని బి.జె.పి. నాయకులు తెలిపారు. ఆరోజు రాత్రి ఆదిలాబాద్‌లో ఉండి మరునటిరోజు మహారాష్ట్ర పర్యటనకు వెళ్తారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

పుట్టింటిపట్టుచీర - ఓడియన్, సురేష్, శ్రీరమణ, అమరావతి, లక్ష్మీకళ, రాజధాని, జ్యోతి(రామచంద్రాపురం)
మధురైమీనాక్షి - అంజలి
ఇంద్రజిత్ - సంధ్య35, ప్రశాంత్, మీరా, రామచంద్ర, మేనక, కోణార్క, సత్యం
అల్లుడుగారు - సుభాష్, మనోహర్, ద్వారకామాయి, నవరంగ్, శీష్‌మహల్, సాధియేటర్, గీత(రామచంద్రాపురం)
బాలచంద్రుడు - వెంకటేశ, సప్తగిరి, మీరాడీలక్స్, శోభన, శ్రీదేవి, వెంకటాద్రి, రాఘవేంద్ర, శ్రీకృష్ణచిత్రమందిర్(ఉప్పల్), విజయలక్ష్మి(అమీర్ పేట),

దేశమంతాఒకేవైద్యవిధానంఉండాలి

ఆదోని, అక్టోబరు 3: ఆదోనిలో ఇటీవల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శాఖను శ్రీ ఉస్మాన్ (ఐ.ఎం.ఎ. ఉపాధ్యక్షులు) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభకు ఆదోని ప్రభుత్వ మైక్ హాస్పిటలు డాక్టరు శ్రీ కె.శంకరనారాయణ అధ్యక్షత వహించారు. ఐ.ఎం.ఎ. రాష్ట్ర శాఖ కోశాధికారి శ్రీ చౌదురి, ఆదోని ప్రాంతపు ప్రయివేటు ప్రభుత్వ డాక్టర్లు సమావేశానికి హాజరయ్యారు.

దేశం మొత్తం మీద ఒకే విధమైన వైద్య విధానం ఉండాలని, ప్రభుత్వ దృష్టికి తెచ్చినట్లు ఐ.ఎం.ఎ. ఉపాధ్యక్షులు శ్రీ ఉస్మాన్ అన్నారు. దేశంలో అనేక మందుల తయారీకి ఎన్నో కంపెనీలు ఉన్నాయని, ఏ మందు తయారైనా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన కేవలం కొందరుమంది డాక్టర్లను నామామాత్రంగా సంప్రదిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని, నేషనల్ డ్రగ్ పాలసీ ఏర్పాటు చేయవలసిన అవసరముందని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలోపని చేయు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ డాక్టర్లు స్థానిక సంస్థలలో పనిచేయు డాక్టర్ల జీత భత్తెములు ఒకే విధంగా ఉండాలని, అంతేకాక వారి ప్రమోషన్లు కూడా ఒకే విధంగా వుండాలని ఆయన అన్నారు. వైద్య చికిత్స పొందుతున్న రోగి చనిపోతే డాక్టర్లపై దేడిపంపులు, ఆఘాయిత్యాలు జరుగుతున్నాయని, అందువల్ల ఈ మరణ నిర్ధారణ వైద్యశాఖకు సంబంధించిన వారిచేతనే నిర్వహించాలని, అందులో డాక్టరుది తప్పని నిర్ధారించడం జరిగితే ఆ డాక్టర్ పై తప్పనిసరిగా చర్య తీసుకోవచ్చునని శ్రీ ఉస్మాన్ అన్నారు.

సమావేశంలో ఐ.ఎం.ఎ. కోశాధికారి శ్రీ చౌదురి మాట్లాడుతూ డాక్టర్లు అందరూ అసోసియేషన్‌లో చేరాలని దానివలన స్వంత ఇండ్లు కట్టుకోడానికి తగు రుణం, ఇతర సౌకర్యాలు అభిస్తాయని ఆయన అన్నారు. దేశం మొత్తం మీద ఆదునిక వైద్యవిధానం అమలుచేయాలని, టైఫస్, కుటుంబనియంత్రణం, మలేరియా నిర్మూలన ఎంటి ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలలో ప్రభుత్వ డాక్టర్లు పాల్గొంటున్నారని, ఇందు ప్రవేటు డాక్టర్లు కూడా పాల్గొనడానికి వీలు కల్పించాలని, ప్రస్తుతం చేపట్టిన ఇమ్యునైజేషన్ ప్రోగ్రాంలో డాక్టర్లందరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రయివేటు ప్రాక్టీసుచేస్తున్న డా.గోపీనాథ్ మాట్లాడుతూ వ్యాపారులవలె ప్రయివేటు డాక్టర్లు కూడా తమ రోజు వారీ ఆదాయం తెలుపు లెక్కల వివరాలను లెడ్జరు, డే బుక్కులో నమోదుచేయాలని, ఇన్‌కంటాక్సు అధికారులు అంటున్నారని, ఇది ఇలాగే సాగితే డాక్టర్లు ప్రైవేటు ప్రాక్టీసు చేయలేరని, లెక్కల వివరాలు వ్రాయడానికే కాలం అంతా వినియోగించాల్సి వుంటుందని అందుకని ఈ పద్ధతిని సరళం చేయాలని ఆయన కోరారు.

ఆదోని ఐ.ఎం.ఎ. శాఖకు కార్యవర్గం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆదోనిశాఖకు అధ్యక్షులుగా డా.కే. శంకరనారాయణ, ఉపాధ్యక్షులుగా డా.వెంకటరాంరెడ్డి గౌరవకార్యదర్శిగా డా.చంద్రశేఖర్, తాయింట్ సెక్రటరీ, ట్రజరర్‌గా శ్రీ కృష్ణదేవరాయలు, సర్కింగు కమిటీ మెంబర్లుగా డా.నంగారాం, డా.గోపీనాథ్, డా. రఘునాథ్, డా.మాధవిని ఎన్నుకొన్నారు. (కం)

బ్లాక్ కిరోసిన్ స్వాధీనం

ఆదోని, అక్టోబరు 3: ఆదోనిలో బుడ్డేకల్లు ప్రాంతంలోని కిరాణాబ్యాపారి ఎస్.నిత్యానారాయణ అక్రమంగా నిల్వచేసి అమ్ముటకు ప్రయత్నించిన 44 లీటర్ల కిరోసిన్‌ను స్వాధీనం చేసుకొన్నట్లు ఎం.ఆర్.ఓ. శ్రీ పి.అబ్రహాం తెలిపారు. నిత్యావసరవస్తువుల క్రింద కేసు నమోదుచేసి స్టాకును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు.(కం)

కరకట్టా! కరకట్టా!→

కృష్ణాజిల్లా "దివిసీమ"పేరు వినని వారు వుండరనటంలో అతిశయోక్తి లేదు. 1977లో సంభవించిన పెను ఉప్పెనలో దివిసీమ ప్రాంతంలో జరిగిన విషాద సంఘటనలు నేటికీ భయాందోళనలు కలుగిస్తుంటాయి. సముద్రుని ఆగ్రహాన్ని తట్టుకుంటూ- తుఫాను ఉప్పెనలు వంటి ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ బిక్కు-బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు- దివిసీమ ప్రజలు. ఈ దివిసీమ ద్వీపం చివర మరో రెండు దీవులు ఉన్నాయి. అది ఎదురుమొండి- ఈలచెట్లు దిబ్బ- పాయలు. ఎదురుమొండి-ఈలచెట్లు దిబ్బ గ్రామాలను మింగేయింది- దివిసీమ రక్షణకు- పులిగడ్డనుండి అవనిగడ్డ- నాగాయలంక- గుల్లలమోదు- సంగమేశ్వరం- పాలకాయి తిప్ప-పాంసలదీవి-ఉర్లిపాలెం-పిట్టల లంక- కొత్తపేట గ్రామాలు పెనుగట్టి తిరిగి మరల పులిగడ్డ వరకు సుమారు 92 కిలోమీటర్ల కరకట్ట నిర్మించియున్నారు. ఎన్నెన్నో తుఫానులు- ఉప్పెనలు- డీకొన్నా ఈ కరకట్ట చుట్టూ దివిసీమ ప్రజల జీవితాలు అల్లుకొని ఉన్నాయి. దివిసీమలో ముఖ్యంగా మురుగునీటి పారుదలకు ఈ కరకట్టపై పెద్దాచిన్నా కలిపి వందలాది లాకులు నిర్మించారు. 1977నాటి ఉప్పెనకు దాదాపు కొట్టుకుపోయిన కరకట్టతోపాటు వీటిలాకులనుకూడా యుద్ధప్రాతిపదికపై అభివృద్ధిచేశారు. అవి ఏడాది తిరగకముందే మూలపడ్డాయనేది వేరే విషయం-

కాగా 1990 మేనెలలో సంభవించిన పెను ఉప్పెనామకు "కాంట్రాక్టర్లు అవినీతికి". సముద్ర గర్భంలో వున్న మంగమేశ్వర పాలెం (మంగమేశ్వరం) శ్రీ వేణుగోపాల్ అనే (ప్రముఖుల) నాన్నగారి సమారు 12 కిలోమీటర్ల మేర పూర్తిగా కొట్టుకుపోయి "దివిసీమ" ప్రజల గుండెల్లో ఆందోళనను సృష్టించింది. ఈ కరకట్ట నిర్మాణం పుట్టపూర్వోత్తరాలు పరిశీలిస్తే ఎన్నో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి.

కరకట్ట చరిత్ర

దివిసీమ ఉత్తర-పశ్చిమ దశలలో గల ఏటికట్ట నిర్మాణం జరిగింది స్పష్టమైన ఆధారాలు లేవు. కరకట్ట నిర్మాణం మాత్రం 1958లో జరిగింది. కృష్ణా బ్యారేజి నిర్మాణానికిముందు, కృష్ణానదికి వరద ప్రమాదం వుండేది. కనుక ముఖ్యంగా ఏటికట్ట-సముద్ర కట్ట నిర్మాణం జరిగి వుండవచ్చు. 1952 మొట్టమొదటి పార్లమెంటు సభ్యుడు, ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వనకా బుచ్చికోటయ్య తరకట్ట నిర్మాణానికి నితంతరం కృషి ఫలితమే ఈ కరకట్ట.

ఎందుకుకొట్టుకుపోయావ్?

దివిసీమలో ముఖ్యంగా ఈ సముద్రం తీరం వెంబటి కరకట్ట అవసరమనే "దివిసీమ వారమల" "వాణిని" ఆయన పార్లమెంటులో ప్రతిధ్వనింపజేశారు. ఆ తరువాత 1957లో లోక్‌సభకు ఎన్నికైన శ్రీ మండలి వెంకటకృష్ణారావు కూడా పార్లమెంటులో పోరాడి ఎలాగైతేనేం కరకట్ట నిర్మాణానికి అనుమతి పొందారు. తత్ఫలితంగా 1958లో కరకట్ట నిర్మాణం జరిగింది. శ్రీ వనకా- మండలి అవిరళ కృషి వల్లనే తమ చిత్తశాంతి నాంధ పెరవేరిందని- దివిసీమవాసులు అన్నారు. అప్పటిమండీ తుఫానుకు కొనుకుపోతూ- కరిగిపోతూ- ఎన్నో వరద ప్రవాహాల్ని ఆదుకుంటూ ఈ దివిసీమ చుట్టూ ఉన్న కరకట్ట దివి ప్రజలకు "రక్షణ కవచంగా" కాపాడుతూ వచ్చింది.

దివిసీమ ప్రజలను గజగజలాడించిన 1977నాటి ఉప్పెనకు అవుట్‌ఫాల్సు స్లూయిస్‌లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. దీనితో దివిసీమ ప్రజల బతుకుకట్ట బ్రద్దలయ్యింది. అవుట్‌ఫాల్సు స్లూయిస్‌లతోపాటు కరకట్టనుకూడా 1979నాటికి యుద్ధ ప్రాతిపదికపై పునరుద్ధరించారు. పంటభూములోని మురుగు నీరు సముద్రమూ లేదా కృష్ణానదిలోకి మళ్ళించటం అవుట్‌ఫాల్సు స్లూయిస్‌ల ప్రధాన లక్ష్యం. కొత్తలో స్లూయిస్‌లు సక్రమంగా పనిచేసినప్పటికీ- కాలక్రమంలో అధికార్లు నిర్లక్ష్యానికి- తీరప్రాంత వాసుల ఆక్రమణకు గురై మొండిశేశాయి. వాస్తవానికి మురుగునీరును- వెలువలకు నెట్టి- ఉప్పునీరును పంటభూముల్లోకి రాకుండా స్లూయిస్‌లు వద్ద షట్టర్లు ఉంటాయి. వీటిని 1977లో ఉప్పెన తరువాతనే ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టారు. నాగాయలంక మండలం మూలపాలెం (దీనదయాళ్ పురం) కోడూరు మండలం పిట్టల లంక వరకు 10 (పది) స్లూయిస్‌లు ఉన్నాయి. 1979లో అభివృద్ధీకరణ తరువాత కూడా కొద్దికాలం మాత్రమే స్లూయిస్‌లు పనిచేశాయి. వాస్తవానికి వీటివల్ల రైతులకు మేలు కన్నా కీడు ఎక్కువ కానవచ్చింది. మత్స్యకారుల దుశ్చర్యలకు- అధికార్లు పట్టించుకోకపోవటం వల్లనూ ఏటి లాకులు అటురికలోనూ- ఇత్తడి బోల్టులను దుండగులు తస్కరించటం వల్లనూ- ఏటి లాకులు- రివర్సులో పనిచేసే తలుపులు ఇనుముది అవటం వల్ల షట్టర్లు ప్రయోగం విఫలమైంది. చెక్క తలుపులు అయితే పరిస్థితి కొంతలోకొంత మెరుగ్గా ఉండేదేమోనని రైతులు అంటున్నారు- నాగాయలంక మండలం (మూలపాలెం) దీనదయాళపురం వద్ద మోకాలు కాల్వ డ్రైన్‌పై ప్రారంభమైన స్లూయిస్‌లు మంగలేరు డ్రైన్‌పై సార్లగొంది వద్ద - ఉప్పుకాల్వ డ్రైన్‌పై "నాలి" సమీపంలోనూ - నాగాయలంక సెక్షన్ విడదీస్తూ- కోడూరు సెక్షన్ ప్రారంభమయ్యేచోట- సంగమేశ్వరం- పాత ఉప్పాలి- వద్ద రత్నకోడు డ్రైన్‌పై అతిపెద్ద తలుపులుగల స్లూయిస్‌లు ఉన్నాయి. తరువాత పాలకాయితిప్ప- సమీపంలో పాంసలదీవి స్లూయిస్‌లు అతిపెద్దవిగా చెప్పవచ్చు. ఇది కాక మధ్య-మధ్యలో ఊళ్ళలో చిన్న అవుట్ స్లూయిస్‌ఱు కూడా వున్నాయి. కాగా డ్రైనేజి వ్యవస్థ అభివృద్ధికి ఏటా ప్రభుత్వం మంజూరు చేస్తున్నా నిధులు"ము

రుగుకాల్వలలో కొట్టుకుపోతూ" పూడిపోయిన డ్రైన్లతోనూ- పనిచేయని ఏటిలాకులుతోనూ- అర్థికంగా రైతాంగం కృంగిపోతూంది. ఇంతలో మే 9న పెను ఉప్పెన సంభవించి దివిసీమలో పరిస్థితి మరల మొదటికి వచ్చింది. ఉప్పెన తాకిడికి కరకట్ట కొట్టుకుపోవటమే కాకుండా- స్లూయిస్‌లు మరింత దెబ్బతిన్నాయి. దశాబ్దాలు గడిచినా పూడికలు తియ్యని డ్రైన్లు- మరింత పూడినవి. ఇనుక మేటలు వేసిన పొలాలతో సుమారు10వేల ఎకరాలలో నాట్లు పడక రైతులు దిక్కుతోచక గ్రామాంతరాలు తరలి వెళ్ళారు.

మరమ్మతులన్నీ పైపేనే!

గత 13 సంవత్సరాలలో తుఫానుకు కోసుకుపోయిన కరకట్ట పునర్నిర్మాణం పనులు పైపైనే జరిగాయి అంటే ఆశ్చర్యం కాదు. కేవలం కాంట్రాక్టర్లతోపాటు ఉన్నత ఉద్యోగులు జేబులు నింపుకునే పద్ధతిపై పనులు జరిగినట్లు దివి ప్రజలు చెప్పుకొంటున్నారు. గతాన్ని పరిశీలిస్తే కరకట్టను పటిష్టం చేయాలన్న తలంపు అధికారులలో ఎక్కడా వున్నట్లు కానరావడంలేదు. అధికార బలంతోనూ- ఆర్థిక బలంతోనూ- కాంట్రాక్టర్లకు తడ్డూ అడుపూ లేకుండా పోయింది. మట్టిని కరకట్టపైకి తోచినా- ప్రక్కనే ఉన్న చౌడుతో ఇనుకతో కరకట్టను పునర్నిర్మించినా- పట్టించుకునే నాధుడే లేడు. అలాగే రివర్సుమేంటు పనుల విషయంలోకూడా అనేక అవకతవకలు జరిగాయనీ- తీరప్రాంత వాసులు చెబుతున్నారు. కరకట్ట పనులకోసం ఎంత కమీషన్ అయినా ఇవ్వటానికి కాంట్రాక్టర్లు ముందుకు వస్తున్నారంటే మరమ్మత్తులు జరుగుతున్న తీరు అర్థంజేసుకోవచ్చు.

గత మే నెల 9న సంభవించిన పెనుతుఫానుకు సుమారు 12 కిలోమీటర్లు కరకట్ట కన్పించకుండా పోయింది. అక్కడక్కడా 150నుండి 200 మీటర్లు పొడవునా- కరకట్ట కొట్టుకుపోయి- కోడూరు- నాగాయలంక- మండలాలపై ఉప్పునీరు విరుచుకుపడింది. ఈ సందర్భంగా గమనించవలసిన విషయం ఒకటి ఉంది. 1958నుండి కరకట్ట చెక్కుచెదరలేదు గదా! కాని గత 13 ఏళ్ళలో మరమ్మత్తులు జరిగిన కట్ట మాత్రం తుడిచిపెట్టుకుపోయింది. సంగమేశ్వరం వద్ద కొత్త స్లూయిస్‌లు నిర్మించిన దృష్ట్యా- పాత స్లూయిస్‌లు ప్రాంతంలో కరకట్ట కొట్టుకుపోయింది. అలాగే వాలి- సంగమేశ్వరం వద్ద ఉప్పుకాల్వ స్లూయిస్‌ల సమీపంలోని 350 మీటర్లు పొడవునా- గండిపడింది. పాలకాయితిప్పవద్ద 7 కిలోమీటర్లు కరకట్ట తాలూకు ఛాయలు కూడా లేవు. నేడు ఈ

ప్రాణత్యాగానికైనాసిద్ధం
అటెండర్లసంఘాలహెచ్చరిక

విజయవాడ, అక్టోబరు 3: అటెండర్ల వ్యవస్థను కాపాడుకునేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధమని ప్రభుత్వ అటెండర్లసంఘాలు స్పష్టం చేశాయి.

అఖిల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్రసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ.వి.కృష్ణారెడ్డి, సహాధ్యక్షుడు శ్రీ ఎం.పెంచలయ్య, ఉపాధ్యక్షులు శ్రీ పి.-ఎజ్లేషా, శ్రీ బి.వెంకటేశ్వర్లు, శ్రీ బి.బుచ్చయ్య, రాష్ట్ర పంచాయతిరాజ్ నాల్గవతరగతి ఉద్యోగుల కేంద్రసంఘం అధ్యక్షులు శ్రీ కె.నారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీ బి.అక్కియ్య ప్రభృతులు మంగళవారం ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ అటెండర్ల వ్యవస్థను రద్దుచేయాలన్న ముఖ్యమంత్రి ఆలోచనను తీవ్రంగా విమర్శించారు.

బలహీనవర్గాలకు కొంతలాభపటగా ఉండిన అటెండర్ల వ్యవస్థను రద్దుచేయాలనుకోవడం అవర్గాలకు ప్రభుత్వంలో భాగస్వామ్యం లేకుండా చేసే ముఖ్యమంత్రి బూర్జువా మనస్తత్వాన్ని వ్యక్తం చేస్తున్నదని వారు దుయ్యబట్టారు. బలహీనవర్గాలను దెబ్బతీయడానికే ఆ ఆలోచన వచ్చి వుంటుందని వారు అభిప్రాయపడ్డారు.

కొన్ని వ్యవస్థలను రద్దుచేసిన గత ప్రభుత్వానికి పట్టినగతే ఈ ప్రభుత్వానికి పడుతుందని వారు హెచ్చరించారు.

గత నెల 13న చీఫ్ సెక్రటరిని కలసి తమ ఆందోళనను వ్యక్తం చేశామని, ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోనకపోతే ఎటువంటి ఆందోళనకైన సిద్ధమని వారు స్పష్టం చేశారు. తక్కిన రెండు సంఘాలు, సెక్రటేరియట్, తెలంగాణా నాల్గవతరగతి ఉద్యోగులసంఘాలను కూడా కలుపుకొని ఒక సమాఖ్యగా ఏర్పడి చివరికంతా పోరాడుతామని వారు తెలిపారు.

గాంధీజయంతినాడు ఈ నిర్ణయం తీసుకునేందుకు ఇక్కడ కార్యవర్గ సమావేశాలు నిర్వహించినట్లు వారు వివరించారు. అమెరికాలో ముఖ్యమంత్రికి కుంబుద్ధి పుట్టి వుండవచ్చునని, అయితే ఇది అమెరికాకాదని, ఆంధ్రప్రదేశ్ అని, అటెండర్ల వ్యవస్థ లేకుండా ఇక్కడ నడవదని పేదలకు కొందరికైనా ఉపాధి కల్పించే అటెండరు ఉద్యోగాలను అందకుండా చేయడం అన్యాయమని వారు అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలపై ఉన్న నిషేధాన్ని తొలగిస్తే ఎంతో సంతోషించామని 20 వేల పోస్టులు ఖాళీగా ఉండగా పెరిగిన అవసరాల దృష్ట్యా 40-50 వేల పోస్టులు అదనంగా మంజూరు కావలసి వున్నదని సంఘం నాయకులు చెప్పారు.

మంత్రి శంకర్‌కుమార్ ఒక అటెండర్‌పై చేయి చేసుకోగా అటెండర్లు అంతా కలసి ఆందోళన చేసి ఆయన చేత క్షమాపణ చెప్పించినందున, మంత్రులందరూ కలసి కక్షసాధింపుతో అటెండర్ల వ్యవస్థ రద్దుకు నిర్ణయం తీసుకున్నారే మోనన్న అనుమానాన్ని కూడా వారు వ్యక్తం చేశారు.

బలహీనవర్గాలకు ప్రభుత్వ వ్యవస్థలో భాగస్వామ్యం లేకుండా చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని వారు వ్యాఖ్యానించారు.

ఉన్నతాధికారులతో నియమింపబడిన కమిటీ ఈనెల 5న నివేదిక ఇవ్వాల్సి వున్నదని, అయితే ఈలోగ్గానే ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్న దాఖాలాల్లు కనిపిస్తున్నాయని, అటెండర్ల వివరాలపై నివేదికలు ఇవ్వాల్సిందిగా కలెక్టర్లకు సర్క్యులర్లు జారీ అయ్యాయని, అటెండర్లను నియమించరాదంటూ సెప్టెంబర్ 19, ప్రభుత్వ ఉత్తర్వు కూడా వెలువడిందని సంఘాల నాయకులు వివరించారు.

శ్రమదానంతో నాటినచెట్లు

ఆదోని, అక్టోబరు 3: అం.ప్ర. యువజన సర్వీసు, యువశక్తి వారి ఆధ్వర్యం ఆర్థిక సహాయంతో కర్నూలు నెహ్రూ యువకేంద్రం సహకారంతో కౌతాళం మండలం యువజన సంఘం సహాయంతో ఉరుకుంద గ్రామం వద్ద శ్రీ నరసింహస్వామి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ స్థలంలో ఇటీవల 7 రోజుల పాటు శ్రమదానం చేసి 60 మంది యువకులు 5 వేల చెట్లను నాటారు. ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా యూత్ కో-ఆర్డినేటర్ శ్రీ వై.కొండప్ప, మండల యువజన సంఘం అధ్యక్షులు శ్రీ డి.విశ్వనాథ్ పాల్గొన్నారు. చెట్లు నాటాలని, నిరక్షరాస్యత నిర్మూలించాలని వారు యువతను కోరారు. కౌతాళం ఎం.డి.ఓ శ్రీ సత్యనారాయణ, ఎం.ఆర్.ఓ శ్రీ సూర్యనారాయణ, దేవాలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.బి.పి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, శ్రీ విజయసాయికుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. (కం)

ఐక్యజర్మనీ ఆనందార్ణవం

1990 అక్టోబర్ మూడవ తేదీ బుధవారం జర్మన్‌లకు పండుగ రోజు! చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు!

సరిగ్గా నాలుగు దశాబ్దాల అనంతరం అన్నదమ్ములు ఏకమయ్యారు. ఐక్య జర్మనీ అవతరిస్తున్న తరుణంలో తూర్పు జర్మనీలో మాత్రం భవిష్యత్తు పట్ల భయసందేహాలు వ్యక్తమవుతున్నాయి.

బెర్లిన్, అక్టోబర్ 2 : బుధవారంనాడు ఐక్యజర్మనీ ఆవిర్భావం సందర్భంగా జర్మన్ నగరాలన్నీ పండుగ కళతో శోభాయమానంగా కన్పిస్తున్నాయి. బాణసంచాలను కాల్చడం, ట్రంపెట్లను మ్రోగించడం, వీధులలో నృత్యాలు చేయడం మొదలయిన కార్యక్రమాలలో జర్మన్‌లు సమధికోత్సాహంతో పాల్గొంటున్నారు.

యుద్ధానంతరం ఉభయజర్మనీల ఏర్పాటుకు చిహ్నంగా నిలచిన బెర్లిన్ గోడ యిప్పుడు చాలా వరకు నేలమట్టమయింది. మిగిలిన గోడను పడగొట్టే ముక్కలు భద్రపరుచుకునే వారి కోసం అక్కడే మత్తులను కీయాకీ యిస్తున్నారు.

మిత్రరాజ్యాల సైనిక మండలికి సంబంధించిన సైనికాధికారులకు ఈవేళ ఉదయం వీడ్కోలు చెప్పడం ద్వారా ఐక్యజర్మనీ ఆవిర్భావం ఉత్సవాలు ప్రారంభమయినాయి.

బెర్లిన్‌కు ఒక ప్రత్యేక ప్రతిపత్తి వుంది. అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్‌లు ఉమ్మడిగా ఈ నగరపాలనా వ్యవహారాలను యింతవరకు చూస్తున్నాయి. నేటి సాయంకాలం తూర్పు జర్మన్ పార్లమెంటు చివరి సమావేశం జరిగింది. ఈరోజు రాత్రి క్రైస్తవ మతాలయాలలో ప్రత్యేక ప్రార్థనలు ఏర్పాటయినాయి. అర్ధరాత్రికి అయిదు నిముషాల ముందుగా గుడిగంటలు మ్రోగుతాయి. 12 గంటలు దాటిన మరుక్షణంలో పశ్చిమ జర్మనీ పతాకాన్ని ఆవిష్కరిస్తారు.

అక్టోబర్ నాల్గవ తేదీన వివిధ రాజకీయ పక్షాల నాయకులు 'రీచ్‌స్టాగ్'లో సమావేశమవుతారు. పది గంటలకు సమైక్య పార్లమెంట్ మొదటి సమావేశం జరుగుతుంది. కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఛాన్సలర్ శ్రీ కోహాల్ పార్లమెంట్‌ని ఉద్దేశించి ప్రసంగిస్తారు.

అయితే అంతా సైకి ఆనందంగా కన్పిస్తున్నా, పరిస్థితి పిమంత సంతోషదాయకంగా లేదని చాలా మంది జర్మన్లు యు.ఎస్.ఐ. విలేకరికి చెప్పారు. నిరుద్యోగ సమస్య తూర్పు జర్మన్‌కు పీడకలలా తయారయింది. ఆహార పదార్థాల పెరుగుదల కూడా వీరికి ఆందోళన కలిగిస్తోంది. తూర్పు జర్మన్‌ల సమస్యల పట్ల పశ్చిమ జర్మన్‌లు తలపోగరుతో, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పశ్చిమ జర్మన్ మేధావులు అంగీకరిస్తున్నారు. ఐక్యజర్మనీ ఖర్చుల కోసం తమ మీద పన్నుల భారం పెరుగుతుందని పశ్చిమ జర్మన్ వాసులు భయపడుతున్నారు.

అయినా జర్మనీల ఏకీకరణ విజయవంతం కాగలదన్న నమ్మకాన్ని మాత్రం ఎక్కువ మంది వ్యక్తం చేస్తున్నారు.

జర్మన్ ఏకీకరణ ప్రయత్నాలు 1989 జూలైలో ప్రారంభమయినాయి. అనేక మంది తూర్పు జర్మన్‌లు ఆ నెలలో తూర్పు బెర్లిన్, బుడాపెస్ట్, ప్రాగ్‌లోని పశ్చిమ జర్మన్ దౌత్య కార్యాలయాల శరణుజొచ్చారు.



దాదాపు 50 వేల మంది తూర్పు జర్మన్‌లు హంగరీ గుండా పశ్చిమ జర్మనీలోకి పారిపోయారు. అక్టోబర్ ఏడవ తేదీన జర్మనీ సోషలిస్టు యూనిటీ పార్టీ నియంతృత్వ పోకడలను నిరసిస్తూ వేలాది తూర్పు జర్మన్‌లు జరిపిన ప్రదర్శనలను పోలీసులు భగ్నం చేశారు. దరిమిలా ప్రదర్శనలు ముమ్మరంగా జరిగాయి. 18 సంవత్సరాల పాటు ఏకఛత్రాధిపత్యంగా పాలించిన ఎరిక్ హోనేకర్ పదవీ భ్రష్టుడయ్యారు. ఆయన స్థానంలో ఎగాన్ క్రెంజ్ నాయకునిగా వచ్చారు. నవంబర్ తొమ్మిదవ తేదీన బెర్లిన్ గోడ ద్వారాలను తెరిచారు. అదేనవ్వు ద్వారాలను కూడా ఏర్పాటు చేశారు. మార్చి 18న తూర్పుజర్మనీలో మొదటి సారిగా స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరిగాయి. మూడు పార్టీల జర్మన్ కూటమి విజయం సాధించింది.

సుధాకరరావు వ్యాఖ్యలుఅనుచితం

జగిత్యాల, అక్టోబరు 3: ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డిపై మాజీమంత్రి శ్రీ జి.వి.సుధాకర్ రావు అనవసరపు ఆరోపణలు, దురుద్దేశకుట్రలు పన్నడాన్ని కరీంనగర్ జిల్లా జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యుడు, మాజీమంత్రి శ్రీ టి.జీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.

ఈ నెల 23న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిని అతితక్కువకాలం నాలుగు నెలలలోపు ముఖ్యమంత్రి పదవినుండి దింపుతామని జి.వి.సుధాకరరావు బహిరంగప్రకటన చేయడం కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించడమేగాక ప్రజాస్వామ్యవ్యవస్థకే సవాల్ వంటిదిగా ఉందని శ్రీ జీవన్ రెడ్డి అన్నారు. విద్యావేత్త, ప్రొఫెసర్ అయిన సుధాకరరావు ఆకారణంగా డాక్టర్ చెన్నారెడ్డిపై ధ్వజమెత్తడం సమంజసంగాలేదని ఆయన అన్నారు. సుధాకరరావు ప్రతిసారి అసమ్మతివాదిగానే వ్యవహరిస్తున్నారనేది నగ్నసత్యమని ఆయన అన్నారు. అన్నీ ఉన్నా అల్లుడిసోట్లో నున్నా అన్న తరహాలో సుధాకర్‌రావు వ్యవహరిస్తున్నారని శ్రీ జీవన్‌రెడ్డి చెప్పారు. ఇటీవలే శ్రీ సుధాకరరావు గూర్చి మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు.

చోరీసొమ్ము స్వాధీనం

ఉరవకొండ, అక్టోబరు 3: ఉరవకొండ కొత్తబస్టాండు వద్ద ఉన్న బంకుల్లో జరిగిన దొంగతనం కేసులో అమిద్యాల గ్రామవాసి హరిజన ఎర్రప్ప అలియాస్ గుడ్డి ఎర్రప్పను అతని వద్ద నుంచి 3 రేడియోలు, 600 రూపాయలు విలువ చేసే గుడ్డలు స్వాధీనం చేసుకొన్నామని సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్.సుబ్బారావు తెలిపారు.



విశ్వదర్శనం

మంత్రివర్గం కడపటి సమావేశం!

తూర్పు జర్మనీ మంత్రివర్గం క్రిందటి వారంలో చిట్టచివరి సమావేశం జరిపింది. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి లోథార్-డి-మెయిజేరే ఒక పత్రికా గోష్ఠిని ఏర్పాటుచేసి తమ ప్రభుత్వం సాధించిన విజయాల గురించి ఘనంగా చెప్పుకున్నారు. లోథార్ మంత్రివర్గం కడచిన మార్చిలో ఏర్పాటయింది. యిందులో అనుభవజ్ఞులయిన రాజకీయవేత్తలు ఎవరూ లేరు. దానితో తాము పొందిన వైఫల్యాలు చాలా వున్నప్పటికీ, లోథార్ వాటిని గురించి పత్రికాగోష్ఠిలో అసలు ప్రస్తావించనే లేదు. ఉభయ జర్మనీల ఏకీకరణ జరిగిన దరిమిలా ఏర్పడే ఐక్య జర్మన్ ప్రభుత్వంలో అయిదుగురు తూర్పు జర్మన్‌లకు పోర్టిఫోలియో లేని మంత్రి పదవులు లభిస్తాయి. ఆ అయిదుగురిలో లోథార్ ఒకరు.

ఇదిలా వుండగా తూర్పు జర్మన్‌లలో పిల్లలు మొదలుకుని పెద్దవారి వరకు ఒక రకమయిన భయాందోళనలతో వున్నారు. ముఖ్యంగా పిల్లలు తమ భవిష్యత్తు ఎలా వుంటుందో తెలియని అయోమయ స్థితిలో వున్నారు. పిల్లలకన్నా నేను ఎక్కువ ఆశాజనకంగా వున్నాను అని తూర్పు బెర్లిన్‌లోని ఒక ఉపాధ్యాయురాలు చెప్పింది. ఐక్య జర్మనీ వ్యవస్థలో ఎక్కువ యిబ్బందిపడేది తూర్పు జర్మన్ బాలలే అని అంటున్నారు. యిప్పటివరకు కొన్ని సంప్రదాయాలు, నియమ నిబంధనలతో పెరిగిన ఈ బాలలు రేపటి నుంచి స్వేచ్ఛా ప్రపంచంలో కొత్త సంప్రదాయాలతో జీవించవలసి వస్తుంది. పిల్లలు వ్రాసే వ్యాసాలలో భవిష్యత్తు గురించే ఎక్కువ భయం వ్యక్తమవుతోంది. తమ గృహాల గురించి, తమ తల్లిదండ్రుల ఉద్యోగాల గురించి, ఇండ్ల అద్దెల పెరుగుదల గురించి పిల్లలు ఆందోళన చెందుతున్నారట! బహుశా యిళ్ల దగ్గర పెద్దవారు అనుకునే మాటలు చెవిలోపడి, వాటినే పిల్లలు తమ వ్యాసాలలో చేర్చి వుంటారని అనుకుంటున్నారు. ఏది ఏమయినా బుధవారం తరువాత పరిస్థితిని పరిశీలించి చూడాలి.

బడుగుదేశాల్లో వీధి తినుబండారాలు!

గ్వాటెమాలాసిటీలో ఆసక్తిదాయకమయిన ఒక విషయంపై అంతర్జాతీయ సదస్సు జరుగుతోంది. ఈ సదస్సులో పాల్గొంటున్నవారు చర్చిస్తున్న అంశం ఏమిటో తెలుసా? బజారులలో తినుబండారాలు అమ్మకం మంచి చెడులు!!

వర్ధమానదేశాలలో బడుగుదేశాలలో వీధులలో అమ్మే తినుబండారాలను వీధులలోనే నిల్చుని తినడం ఒక అలవాటుగా వస్తోంది. లక్షలాది పురుషులే కాకుండా అధిక సంఖ్యలో స్త్రీలు కూడా ఈ వ్యాపారంలో నిమగ్నులయి వున్నారు. స్త్రీలయితే అటు విక్రేతలుగాను, యిటు కొనుగోలుదారులుగాను కూడా వుంటున్నారు. చైనా వంటి దేశాలలో వీధులలో అమ్మే వస్తువులను కొనుక్కుని తినడం సంప్రదాయంగా వస్తోంది. చైనాలో వీధులలో తినుబండారాలను వండి, విక్రయించే వారే దాదాపు పదిలక్షలమంది వున్నారు. మలేసియాలో యిలాంటివారు లక్షమంది వున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఆచరణలో వున్న ఈ పద్ధతి కాలదోషం పట్టకపోగా రోజురోజుకూ మరింత ప్రజాదరణ పొందుతోంది. వర్ధమాన దేశాలలో ఈ పద్ధతి దిన, దిన ప్రవర్ధమానమవుతోంది. పట్టణాలు వేగంగా అభివృద్ధి చెందుతూ వుండడంతో రోడ్ల మీద వండి, విక్రయించే ఆహారపదార్థాలకు గిరాకీ పెరుగుతోందని ఒక సర్వేలో తేలింది. కార్మికులలో ఉద్యోగులలో ఆరు నుంచి 25 శాతం మంది యిలా రోడ్ల ప్రక్క విక్రయించే తినుబండారాలను కొనుగోలు చేసి తింటున్నారట! ముఖ్యంగా కార్మికులు, విద్యార్థులు మామూలు రెస్టారెంట్‌లలోకి వెడితే ఎక్కువ ఖర్చు అవుతుందనే భావనతోను, ఇంటి దగ్గర చేయించుకుని తినడంకన్నా తక్కువ వ్యయ, ప్రయాసలతో తినవచ్చుననే భావనతోను రోడ్డు ప్రక్క తినబండారాల కోసం ఎగబడుతున్నారు. అయితే రోడ్డు ప్రక్క తయారయ్యే ఆహార పదార్థాల నాణ్యత, పరిసరాల శుభ్రత సందేహాస్పదంగానే వుంటున్నాయి.

కొలంబియా, నికారగువా, పెరూ, తదితర బడుగు దేశాలలో జరిపిన పరిశీలనవల్ల రోడ్డు ప్రక్క విక్రయించే తినుబండారాలలో కల్తీకి ఎక్కువ అవకాశం వుందని, ఆరోగ్యాన్ని దెబ్బతీసే అవకాశం కూడా చాలా వుందని తేలింది.

భారతీయబాలునిప్రతిభ

లక్నోకు చెందిన అషీష్‌పన్వార్ అనే 16 సంవత్సరాల భారతీయ బాలుడు తయారుచేసిన మరమనిషి లేదా "రాబోట్" స్కాట్లండ్‌లో జరిగిన అంతర్జాతీయ మరమనుషుల పోటీలో అత్యద్భుతంగా ప్రవర్తించి బహుమతిని గెలుచుకున్నది.

గ్లాస్గోలో జరిగిన ఈ పోటీలో అషీష్ మరమనిషి "సియాస్" అందర్నీ ఆకర్షించింది. ఇది రాత్రిపూట కాపలావాని పని చక్కగా నిర్వర్తించింది. తన ఆవరణలో కొత్తవారు ఎవరయినా ప్రవేశించగానే ఇది గంటమ్రోగిస్తుంది. ఆవరణలో ఎంతమంది ప్రవేశించింది లెఖ్ఖపెడుతుంది. లైట్లను తిసివేస్తుంది; వేస్తుంది. ముందువేపుకు కదిలి వెడుతుంది. చప్పట్లు కొడితే అందుకు అనుగుణంగా స్పందిస్తుంది. అయిదు అడుగుల ఎత్తు 70 కిలోల బరువు వున్న సియాస్‌కు కాంస్య పతకం లభించింది. సియాస్ సృష్టికర్త అషీష్ ఒక రైతు బిడ్డ. లక్నోలోని మాంటిస్సోరి పాఠశాల లేబొరేటరీలో అతడు ఆ మరమనిషిని ప్లాస్టిక్ షీట్లతో తయారుచేశాడు.

- విఆర్.

సైన్స్-సైన్స్

తలతిరగడం అంటే?

తల తిరుగుతోందని చాలా మంది అంటూ ఉంటారు. వాస్తవానికి తలేమీ గిర్రుమని తిరుగదు. కాని తల తిరిగిపోయినట్లు అనుభూతి మాత్రం కలుగుతుంది. కళ్లు బైర్లు కమ్మడం, మైకం రావడం, అంతా చీకటిగా అయిపోవడం, తూలిపడిపోవడం మామూలే. ఇటువంటప్పుడే తల తిరుగుతోందని చాలా మంది కూర్చుంటారు. మరీ వీలుకాకపోతే పడుకుంటారు కూడా.

తల తిరగడం వల్ల వాంతులు వచ్చే అవకాశం ఉంది. అంతా వికారంగా అయిపోయి అసలు ఏమవుతోందో కూడా తెలియకుండా పోతుంది. తల తిరగడానికి కారణం ఏమిటి? అనే ప్రశ్న ఎవరికైనా ఎదురుకావచ్చు. దీనికి సమాధానం చెప్పుకోవాలి. శరీరం సమతా స్థితిలో ఉందా? లేదా? అనే విషయం గురించి చెవిలోపలి నిర్మాణాలు గట్టిగా పట్టించుకుంటాయి. ఏ మాత్రం లోపం కనిపించినా, దోషం ఉన్నట్లు తెలిసినా మెదడుకు సమాచారం అందుతుంది. వెంటనే తగిన విధంగా ప్రతిస్పందించవలసిందిగా తత్సంబంధిత భాగాలను మెదడు ఆదేశాలను జారీ చేస్తుంది.

కారణాలు

తల తిరగడానికి ఎన్నోరకాల కారణాలు వున్నాయి. భయం వల్ల కూడా తలతిరగవచ్చు. చాల ఎత్తుకు వెళ్లినప్పుడు, నిండు ప్రవాహాన్ని చూచినప్పుడు తల తిరగవచ్చు. జెయింట్ వీల్ ఎక్కినా, రంగులరాట్నం ఎక్కినా చాల మందికి తల తిరుగుతుంది. మెదడుకు తగిన విధంగా రక్తం ప్రసారం కాకపోతే తల తిరిగే అవకాశం ఉంది. రక్తపోటు తక్కువగా ఉన్న తలతిరగడం ఖాయం. రక్తనాళాలు గట్టిపడినా, రక్తనాళాల సంకోచ వ్యాకోచాలపై ప్రభావాన్ని చూపే నాడులు సరిగా పని చేయకపోయినా తల తిరగవచ్చు.

కండరాల పటుత్వం తగ్గితే తల తిరుగుతుంది. అనారోగ్యం వచ్చినా, ప్రసవం జరిగినా, ఆపరేషన్లు చేయించుకున్నా, మానసికంగా బాగా వ్యధకు లోనైనా ఈ తల తిరగడం జరగవచ్చు. ఎందుకంటే ఈ పరిస్థితుల్లో కండరాల పటుత్వం బాగా తగ్గి ఉంటుంది.

పడని మందులు వాడితే తల తిరగవచ్చు. అంటే అల్లర్జీ వల్ల కూడా తల తిరగవచ్చన్న మాట. సిగరెట్ వాసన అతిగా పీల్చినా, ఫ్యాక్టరీల నుంచి వెలువడే వ్యర్థ వాయువులను పీల్చినా కడుపులో వికారం వేసి తల తిరగవచ్చు. ఇకపోతే మెదడులో కణితులు లేదినా-రక్త ప్రసార దోషాల వల్ల-తల తిరుగుతుంది. అనుకోని పరిస్థితుల్లో కోమాకు కూడా ఇది దారితీయవచ్చు.

చికిత్సా విధానం:

అన్ని రకాల వ్యాధుల మాదిరే ఈ తలతిరగడం కూడా. తల ఎందుకు తిరుగుతోందో ముందు తెలుసుకోవాలి. దృష్టి దోషాలు ఉన్నా, కళ్లజోళ్లు వాడకపోయినా కొంత మందికి విపరీతమైన తలపోటుతో పాటు తలతిరగడం కూడా ప్రారంభించవచ్చు. అటువంటప్పుడు ఆ దోషాలను సరిచేసుకోవాలి. కళ్లజోళ్లను వాడాలి. చెవిలోని లేబరింత్‌ను సరి చేయడం ద్వారా తలతిరగడాన్ని నివారించవచ్చు. ఇది చాలా తీవ్రంగా ఉన్నప్పుడు చేసే చికిత్స.

రక్తపోటును నియంత్రించడం ద్వారా, కండరాలకు పటుత్వాన్ని కలిగించడం ద్వారా, మెదడులోని కణతలను తొలగించడం ద్వారా, శరీర సమతాస్థితిని కాపాడడం ద్వారా తలతిరగడాన్ని పూర్తిగా నిరోధించవచ్చు.

-డాక్టర్ బాబు

సినిమా

నర్సింగరావు నూతన కృషి మట్టి మనుషులు

'మాభూమి'నిర్మాతగా, 'రంగులకల' దర్శకుడిగా తెలుగు ప్రేక్షకులకు ఆత్మీయులైన బి. నర్సింగరావు జాతీయంగా, అంతర్జాతీయంగా తెలుగు చిత్రపరిశ్రమకే కీర్తిని తెచ్చిపెట్టారు. ఇటీవల దూరదర్శన్ కోసం నర్సింగరావు తీసిన 'దాసి' టెలిఫిల్మ్ అక్టోబరులో టివిలో టెలికాస్ట్ కాబోతుంది. తాజాగా, నర్సింగరావు దర్శకత్వం వహించిన చిత్రం 'మట్టిమనుషులు' ఈ చిత్రం షూటింగ్ కూడా పూర్తి చేసుకుని విడుదలకు సన్నద్ధమవుతోంది. ఈ సందర్భంగా ఆ చిత్ర నిర్మాతలు ముఖర్జీ పేదకుమార్, దర్శకుడు నర్సింగరావు సెప్టెంబరు 26న ప్రెసమీట్ ఏర్పాటు చేసారు.

"ఒక పత్రికలోని ఫొటో ఇన్‌స్పిరేషన్‌తో నేను ఈ చిత్రానికి పూనుకున్నాను. కట్టడాలను నిర్మించే కూలీల జీవితంపై నేను 1976లో 'వాన' అనే కథను రాశాను. ఆ కథను ఆధారం చేసుకుని శ్రీధర్, భూపాల్ రెడ్డి, నర్సింహారావు వ్యక్తుల సహకారంతో ఈ చిత్రం స్క్రిప్టును సిద్ధపరచుకున్నాను. ఈ చిత్రాన్ని నిర్మించడానికి, మిత్రులు ముఖర్జీ పేదకుమార్‌లు ముందుకు రావడంతో నేను తీయడం జరిగింది" అన్నారు దర్శకులు నర్సింగరావు.

కట్టుబడి కూలీల నిజ జీవితంపైనుంచో కళాఖండంగా నర్సింగరావు తీసిన ఈ చిత్రంలో అర్జున, మోయిన్ అలీ బేగ్, సీనాగుప్త, భానుప్రకాష్, సి.ఎస్. రావు, శిల్పి, ప్రభ్యా, ఎస్.ఎన్. తదితరులు నటించారు.

ఈ చిత్రానికి రచన-ఎన్.ఎస్. ప్రాణ్‌రావు, నర్సింగరావు, కెమెరా-ఎ కె వీర్, కూర్పు- రాజ్‌గోపాల్, నిర్మాతలు- కె.ముఖర్జీ, పేదమూర్, కళ-సంగీతం సినేరియో- దర్శకత్వం వి. నర్సింగరావు.

-ఎల్. బాబురావు

అక్టోబరులో నిప్పులాంటి ఆడది

అలిగప్పా ఆర్ట్ క్రియేషన్స్ అందిస్తున్న మహిళా సమస్యాత్మక చిత్రం "నిప్పులాంటి ఆడది". ఈ చిత్ర నిర్మాణ కార్యక్రమాలన్నీ హైదరాబాద్‌లో పూర్తి అయ్యాయి.

ప్రీతి, రేఖ, రేణుక, సత్యనారాయణ, శ్రీగురు, మధు, నరేంద్ర, త్యాగరాజు, అత్తిలిలక్ష్మి, సుధాకర్, బోయిళ్ల, సెంథిల్, కోతి, ఎలుగుబంటి ఈ చిత్ర తారాగణం.

సత్యానంద్, వాహారావు, వెలిదండ్ల శ్రీరామమూర్తి, సీతారామశాస్త్రి, పి. వెంకటేశ్వరరావు, పేకేటి రంగా, శ్రీను, ముస్తఫా, ఎన్. చంద్రమోహన్, కృష్ణకిశోర్ రెడ్డి, ధ్రువకుమార్ ఈ చిత్ర సాంకేతిక వర్గం. నిర్మాత : ఎ. ఎ. అలగప్పన్, కెమెరా, కర్తు, స్క్రిప్ట్ సే, దర్శకత్వం : పి. దేవరాజ్.

-కె. ఉమామహేశ్వరరావు

బీజింగ్‌లో దైవప్రార్థనలు, నమాజ్‌లు

బీజింగ్, అక్టోబర్ 3: కమ్యూనిస్టు ఉద్యమం తరువాత దైవంమీద కూడా విశ్వాసం సన్నగిల్లిన బీజింగ్ నగరంలో అందుకు వ్యతిరేక విషయాలు ఆసియాక్రీడోత్సవాలలో జరుగుతున్నాయి. ఆసియా క్రీడోత్సవాలకు విచ్చేసిన క్రీడాకారులు, అధికారులు, సందర్శకులకోసం దైవం మీద నమ్మకం లేకపోయినా చర్చిలు, మసీదులు తెరిచారు.

చర్చిల్లో ప్రార్థనలు చేసేవారివి, మసీద్‌లో నమాజ్ చేసే వారి ఫోటోలు ప్రతిరోజు చైనా దినపత్రికలు ప్రచురిస్తున్నాయి.

చైనీయులకు తప్ప క్రీడల్లో విజయంసాధించిన అందరికీ దైవం మీద విశ్వాసం వుంది. ఉదాహరణకు బంగారుపతకం సాధించిన దక్షిణకొరియా క్రీడాకారిణి సెన్సర్‌టాన్ బుద్ధదేవుని ఆశీర్వాదం వలనే విజయం సాధించినట్లు పేర్కొన్నారు.

ప్రతిరోజు 30 మంది క్రీడాకారులు బౌద్ధాలయానికి వెళ్ళి పూజలు, ప్రార్థనలు చేస్తున్నారు. ఈ ఆలయానికి వెళ్ళే వారిలో ఎక్కువమంది దక్షిణకొరియా, మైన్మార్, నేపాల్, ఇండోనేషియా, సింగపూర్ దేశాలకుచెందిన వారు.

బీజింగ్‌లోని బౌద్ధాలయంలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఇరువురు సన్యాసులు 40 నిమిషాలపాటు బుద్ధుని రచనలు పఠిస్తున్నారు.

క్రిస్టియన్‌హాలులో ప్రార్థనలు చేసుకొనటానికి వచ్చేవారిలో ఎక్కువ మంది దక్షిణకొరియన్లు. అయితే వారికి భాషా సమస్య ఎదురవుతున్నది.

క్యాథలిక్‌హాలులో ప్రతిరోజు 6, 7 వందలమంది లాటిన్‌భాషలో ప్రార్థనలు చేస్తున్నారు.

బీజింగ్ చర్చిని సందర్శించే వారిలో ఎక్కువమంది దక్షిణకొరియా, ఇండియా, ఫిలిప్పీయన్స్, మలేషియా, ఇండోనేషియా దేశాలకు చెందినవారు.

రిజర్వేషన్లపై

రిజర్వేషన్లు వుండాలి



స్వాతంత్రం వచ్చిన తరువాత మొదటి దశాబ్దంలో రాజకీయ నాయకత్వం ధనికవర్గాల చేతుల్లో ఉండిపోయింది. మూడవ దశాబ్దంలో వెనుకబడిన కులాల రాజకీయ ప్రాబల్యం పెరిగిపోయింది. రాజకీయ ఆర్థిక రంగాలలో తమ భాగస్వామ్యం కోసం పోరాటం సాగించింది.

వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి మండల్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి. ఈ వర్గాల వారిని ఆర్థిక విద్యా పరంగానే కాక సామాజిక సమానత్వం విషయంలో కూడా అభివృద్ధి పర చేయాలి. రిజర్వేషన్ల కొత్త విధానం ప్రధాని శ్రీ వి.పి. సింగ్ ఉద్దేశ్యం ఏదివీమైనప్పటికి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి సాధించడం జరుగుతుంది.

ఏ గ్రామం అయినా చూడండి. వ్యాపారాలు, రాజకీయ అధికారాలు, ఎవరి చేతిలో ఈ 40 సంవత్సరాలు ఉన్నది ఆలోచించండి. ఈనాడు నూటికి ఎనభై మంది వెనుకబడిన కులాలలో చాలా పేదవారు ఉన్నారు. పేదవాడికి ఈ రిజర్వేషన్లు ఎవరి దయాదాక్షిణ్యం కాదు. ఇది వారి హక్కు.

మనదేశంలో మొదటినుంచి సంపన్నులు వెనుకబడిన కులాల వారిని అంటరాని వారుగా చూసేవారు. కొన్ని కులాలను ఊరి బయట ఉంచేవారు. ప్రతిభ అంటారు. లక్షలు లక్షలు వెచ్చించి యితర రాష్ట్రాలకు వెళ్లి డొనేషన్లు కట్టి, డాక్టర్లు, ఇంజనీర్లు అవుతున్నారు. మరి ఆ స్తోమత వెనుకబడిన వారికి ఉండాలి కదా! రిజర్వేషన్ వ్యతిరేకులు రైళ్లు తగలబెట్టడం, బస్సులు తగలబెట్టడం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం దేనికి? గాలి, నీరులాగ, భూములు ఆస్తులు సంపన్న కులాల వారు జాతీయం చేస్తే రిజర్వేషన్లు ఎవరికి అవసరమో తెలుస్తుంది.

అంతా ఒక్కటే అనే భావన అందరిలో కల్గిననాడు, ఆర్థికంగా అంతా సమానమైన నాడు, ఈ రిజర్వేషన్లు అవసరం ఉండదు. అంతవరకు ఈ రిజర్వేషన్లు అవసరమే.

బొబ్బా రంగనాయకులు, బి.ఎ. 7వ వార్డు, గిద్దలూరు, ప్రకాశంజిల్లా

ఆర్థిక ప్రాతిపదికపై రిజర్వేషన్లు



రిజర్వేషన్ ఇక కొనసాగనవసరం లేదు అనుకొన్న సమయంలో దాని కాల పరిమితి 10 సంవత్సరములకు పెంచడముతో తృప్తి చెందక, ప్రతి విషయాన్ని ప్రతి కక్షముతో చర్చించి నిర్ణయము తీసుకునే ఈ ప్రభుత్వము 10 సంవత్సరముల నుండి విశాదస్పదమైన మూల పడిన "ధనికులాల్ మండల్ కమిషన్ రిపోర్టు" హడావిడిగా ఆమోదించింది. దీన్ని ప్రజాస్వామ్యవాదులు సహిస్తారా?

సోదరులవలె కలసి సహజీవనము చేసే విద్యార్థుల మధ్య ఆరని నిప్పు-రగిల్చింది. ఫలితమే అమూల్యమైన విద్యా సంవత్సరము కోల్పోవడము జరుగుతోంది.

ప్రముఖులైన వారితో సంప్రదించి ముఖ్యముగా "అర్థిక", "ప్రతిభ"లే కొలమానాలుగా చేసి రిజర్వేషన్ వర్తింపజేయాలి. అవి లేని వెనుకబడినవారికి ఆర్థికముగాను, విద్యాపరంగాను కోచింగ్ లిచ్చి వారిలోని మేధావృతాన్ని బయటకు తీయాలి. అదే దీనికి తక్షణ మార్గం. ఆలసిస్తే ఇది ఆణుబాంబు కన్నా ప్రమాదకరం.

నిచ్చెనమెట్ల నాగశేఖర్
నంద్యాల

ఆర్థిక ప్రాతిపదికపై రిజర్వేషన్

సమాజంలోని దుర్బల వర్గాలకు సాయపడవలసిందే. కాని వారి కోసం ప్రత్యేకంగా రిజర్వేషన్‌ను అమలు చేయడం నాకు ఇష్టం ఉండదు. అతి ముఖ్యముగా ప్రభుత్వ సర్వీసుల్లో అసమర్థతకు రెండో రకం ప్రమాణాలకు దారితీసే దేన్నయినా నేను పూర్తిగా వ్యతిరేకిస్తాను.

వెనుకబడిన వర్గాలకు సాయపడాలంటే వారికి మంచి విద్యావకాశాలు కల్పించాలి. అంతకు మించినవి ఏవైనా ఊతకర్రలే అవుతాయి తప్ప ఆరోగ్యానికి, బలానికి దోహదం చేయవు అన్నారు. భారతదేశ తొలి ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ వెనుకబడిన వర్గాల సముద్ధరణకు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో అంత స్పష్టంగా తెలుసుకాబట్టి కులప్రాతిపదికన వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించాలని "కాకా-కాలేల్కర్" కమిషన్ చేసిన సిఫారసులను అప్పటి "నెహ్రూ ప్రభుత్వం" నిష్కర్షగా త్రోసిపుచ్చింది. సర్వసమానత్వం దిశలో మన భారతదేశ ప్రగతికి కులవ్యవస్థ అతి పెద్ద ప్రతిబంధకం.

నేడు చదువుకుంటున్న పేలు లక్షల విద్యార్థులను మండల్ కమిషన్ వీధుల్లోకి నెట్టి ఇరువర్గాల మధ్య కుల రాజకీయం నడుపుతోంది. నేటి కేంద్ర ప్రభుత్వం కులప్రాతిపదికపై వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లు కల్పించడం వలన కులాల అంతరాలను శాశ్వతం చేసినట్లు అవుతుంది ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించాలి. అప్పుడే ప్రతిభకు గుర్తింపు వస్తుంది.

నర్సమానవ సమానత్వం దశలో మన భారతదేశ ప్రగతికి అర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించి ప్రతిభకు సముచిత స్థానం కల్పించిన నాడు సర్వమానవ సమానత్వంకలుగుతుంది అన్నది జగమెరిగిన సత్యం...

తణుకు వెంకటరమణమూర్తి,
కాకినాడ.

విశాల భారతం

చమురుకొల్లగొట్టేందుకై కేంద్రంకుట్ర

రాష్ట్రంనుంచి అదనంగా చమురు తీసుకెళ్ళమని ప్రధాని శ్రీ వి.పి.సింగ్, కేంద్రపెట్రోలియం శాఖ మంత్రి, శ్రీ ఎం.ఎస్. గురుపాదస్వామి పోటీల వర్షం కురిపించినప్పటికీ చమురు కొల్లగొట్టడానికి "కేంద్రం కుట్ర పన్నినట్లు"గా అఖిల అస్సాం విద్యార్థి సంఘం(ఆసు) భావిస్తోంది. అస్సాం రాష్ట్రంలో ముడి చమురు అదనంగా తీసికెళ్ళడం ఒక ఉద్వేగపూరితమైన సమస్యగా నిలబడింది.

కేంద్రం చేస్తున్న ఈ ప్రయత్నాలను నిరోధించేందుకు 'ఆసు' ఇప్పటికే చమురు దిగ్బంధనం చేసి, రాజధానిలో ధర్నా కూడా నిర్వహించింది. అయితే కేంద్రం నాయకులు చేసిన పలు విజ్ఞప్తనలు, వాగ్దానాలు విద్యార్థినాయకులను సంతృప్తిపరచలేకపోయాయి.

సంతృప్తికరమైన వాగ్దానాన్ని కేంద్రం వ్రాత పూర్వకంగా ఇవ్వాలని 'ఆసు' డిమాండ్ చేస్తూ ఈ సమస్యను సజీవంగా నిలిపేందుకు ఆందోళన జరుపు తూనే ఉన్నది.

ఎట్టకేలకు కేంద్ర పెట్రోలియం శాఖకు, అస్సాం ప్రభుత్వానికి మధ్య నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాలలో ఈ సమస్యకు ఒక పరిష్కారం దొరికినట్లే కనిపించింది. జాగిరోడ్డు- ఘనిలమధ్య 48 కి.మీ. పొడవున లూపులైను నిర్మాణంపై ఎధాస్థితి కొనసాగించి, నిర్మాణపనిని ఆపుతున్నట్లు అస్సాం ప్రభుత్వం 'ఆసు'కు తెలియజేసింది. అస్సాం నుండి అదనంగా ముడి చమురును కొల్లగొట్టడానికి ప్రభుత్వం లూపులైను నిర్మిస్తున్నటలు 'ఆసు' భావిస్తోంది.

అయితే శ్రీ గురుపాదస్వామి అస్సాం ముఖ్యమంత్రి శ్రీ పి.కె.మహంతాకి ఇటీవల ఒక లేఖరాస్తూ పికెటింగ్, ధర్నాలవంటి ఉద్యమ కార్యక్రమాలను తొలగించడానికి తమ అధికారాలను ఉపయోగించుకోవలసిందిగా మరోసారి విజ్ఞప్తి చేస్తున్నామని, ఘని-జాగి రోడ్డుల మధ్య లూపులైను పనిని అయిల్ ఇండియా లిమిటెడ్ కొనసాగించవలసి ఉందని తెలిపారు. ఇదిలా ఉండగా అస్సాం జాతీయ తబడి యువచక్ర పరిషత్ వంటి అనేక సంస్థలు రాష్ట్రంలో చమురు రంగానికి వ్యతిరేకంగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టారు.

'ఆసు' ప్రధాన కార్యదర్శి శ్రీ నముజుల్ భట్టాచార్య "చమురు దిగ్బంధనం జాతి ప్రయోజనాలు" అనే పేరుతో ఇటీవల ఒక సవివరమైన ఒక చిన్న పుస్తకాన్ని విడుదల చేశారు. అందులో ఇటీవల చమురు దిగ్బంధనంపై కేంద్ర నాయకులు చేసిన ఆరోణలను త్రిప్కికొడుతూ, తాము చమురు వ్యతిరేక కార్యక్రమాన్ని చేపట్టడానికి కారణాలు తెలిపారు.

'ఆసు' చేపట్టిన చమురు దిగ్బంధనంవల్ల రు. 50 కోట్ల ఆదాయం తగ్గిందని కేంద్ర పెట్రోలియం శాఖ చేస్తున్న ప్రచారానికి ప్రతిగా గత కొద్ది దశాబ్దాలుగా ఎగువ అస్సాంలో సహజవాయు నిక్షేపాలు పెద్ద ఎత్తున పెరుగుతున్నప్పటికీ వాటిని ఇంతవరకు ఉపయోగించుకోలేదని ఆ పుస్తకం గుర్తు చేసింది.

1985 అస్సాం ఒప్పందంలో పొందుపరచిన చమురు శుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పడంలో జాప్యం జరుగుతున్నదని కూడా 'ఆసు' ఆరోపించింది. ఈ కర్మాగారం నిర్మాణానికి మొదట 1989 లోనే నిర్దిష్టమైన ప్రయత్నాలు జరిగాయి. సకాలంలో గనక ఈ కర్మాగార నిర్మాణాన్ని చేపడితే ఈపాటికి ఆ కర్మాగారం పని చేయడం ప్రారంభించేది. ఇప్పుడు ఆ కర్మాగారం నాలుగు సంవత్సరాల తర్వాతగాని ఉత్పత్తిని ప్రారంభించదని ఆ పుస్తకం పేర్కొన్నది.

"ఆసు" చేపట్టిన చమురు దిగ్బంధనంవల్ల ప్రభుత్వ ఆదాయం తగ్గిందని గగ్గోలు పెట్టేవారు 1985 లో చేపట్టాల్సిన ఈ కర్మాగారం నిర్మాణ పనులు 1989 లో చేపట్టడంవల్ల ధరలు పెరిగి నెలకు రు. 10 కోట్లు, సర్వ వసానంగా ఎక్సైజ్ సుంకం, ఆదాయపు పన్ను, చమురు కంపెనీలకు ఆదాయం వంటి పలు రూపాలలో నెలకు రు. 60 కోట్లు నష్టం వస్తోందని గుర్తించాలని ఆ పుస్తకం తెలిపింది. ఈ నష్టాలను ఎందుకు పరిగణనలోనికి తీసుకోరని కూడా ఆ పుస్తకం ప్రశ్నించింది.

అయితే ఈ సమస్యను సజీవంగా ఉంచడానికి 'ఆసు' ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ రానున్న పంచాయితీ, అసెంబ్లీ ఎన్నికల సందడి ఆ సమస్యను వెనక్కు నెట్టవచ్చు.

చర్చా వేదిక

ఓట్లకోసమే రిజర్వేషన్లు!

మనకు స్వాతంత్ర్యము వచ్చి 43 యేండ్లు అయినా మనదేశము ఇంకా అభివృద్ధి సాధించలేదని ప్రస్తుత పరిస్థితులు చెప్పకనే చెబుతున్నాయి. ఇలాంటి తరుణంలో మననేతలు దేశ భవిష్యత్తుకై శ్రమించక వారి రాజకీయ భవిష్యత్తుకై పడరాపిపాట్లు పడుతున్నారు. ఇందులో భాగంగానే మన ప్రధాని తన స్వార్థ రాజకీయ ప్రయోజనాలకై, దేవీలాల్ నుండి వస్తున్న వత్తిడిని తట్టుకునేందుకై "మామ్యానిఫెస్టోలో పేర్కొనబడింది ఈ నిబేదిక" అంటూ 10 సం.ల క్రిందటే మండల్ నివేదికను అమలు చేస్తానన నటం వెనుకబడిన కులాల ఓట్ల కోసమే. అంతే కాని బి.సి.లపై వున్న మమకారం వల్లకాదు.

దళితులకు ఉచితంగా హాస్టల్, విద్య, వైద్య, ట్యూషన్స్ వున్నవారు ఎందులోను ప్రతిభ కనపరచలేక పోతున్నారు (కొందరు తప్ప). అయినా మన ప్రభుత్వాలు వారికి ఎంత తక్కువ మార్కులు వచ్చినా అళారికి ఎంట్రన్స్‌లో అర్హత పొందకున్నా వారిని పిలిచి సీట్లు, ఉద్యోగాలు ఇస్తున్నారు. అయినప్పటికి వీరి కోటాలలోని సీట్లు, ఉద్యోగాలు ఖాళీగానే వుంటున్నాయి. ఇలాంటి అవస్థ వున్నప్పుడు ఈ రిజర్వేషన్లు ఎందుకు? ఎవరికి??

మనదేశంలో రిజర్వేషన్లు దాదాపు 40 సం.ల నుండి అమలులో వున్నాయి కదా! ఈ 40 సం.లలో ఎంతమంది ఎస్.టి., ఎస్సి, బి.సి.లు అభివృద్ధి చెందారు? ఏ అభివృద్ధి రేటు మనకు సంతృప్తికరంగా వున్నదా? వీరు తొందరగా అభివృద్ధి చెందాలంటే ఏమి చేయాలి? పదేండ్ల క్రితం మండల్ నివేదికలో పేర్కొన్న కులాలలో కొందరు ఈరోజు అభివృద్ధి చెందారు. అలాంటప్పుడు వారిని ఇంకా బి. సి.లుగానే పరిగణించడం, వారికి రిజర్వేషన్ల శాతం పెంచడం ఎంతవరకు సమంజసం? వీటికి సరియైన సమాధానం మన నేతల వద్ద వున్నది. కాని వారు అమలు చేయరు. కారణం- దళితులు అభివృద్ధి చెందాలని మన నేతలకు ఏకోశానలేదు. ఈ "రిజర్వేషన్లు" స్వార్థ రాజకీయాలలో ఓట్లకై పన్నిన వ్యూహమే తప్ప పేదప్రజల అభివృద్ధికి కానే కాదు. మన నేతలకు పేద ప్రజల అభివృద్ధి చెందాలనే తపన వుంటే ఈరోజు ఇంకా 10 సం.లు వరకు రిజర్వేషన్లు పెంచే దుర్గతి పట్టకపోయేది.

ప్రస్తుత రిజర్వేషన్ల విధానాన్ని రద్దు చేసి ఆర్థికంగా వెనుకబడిన వారికి (వారు ఏ కులమైనా సరే) భూమి, గృహ, పనిముట్లు కల్పించి, విద్య, వైద్య, పోస్టుల సౌకర్యాలు కల్పించి చిత్తశుద్ధిగా అమలు జరిపినపుడే మనదేశంలో పేదప్రజలు అభివృద్ధి చెంది దేశం ప్రగతి పథంలో ముందుకు వేయగలదు.

ఓ. ప్రవీణ్ కుమార్,
పెద్దపల్లి, హనుమకొండ.

కులప్రాతిపదిక సమంజసంకాదు

మండల్ కమిషన్ నివేదిక అమలును ప్రధాని వి.పి.సింగ

ఒకులేయని యొవరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

మరో పరాభవం

అవమాన పరంపరకు అలవాటుపడిపోయిన అర్భకుడు ఆత్మాభిమానాన్ని కాపాడుకొనే ప్రయత్నం చేయడు. ఉమ్మేసినా తుడుచుకొని పోయే అభిమాన హీనత్వాన్నే ప్రదర్శిస్తాడు. పార్లమెంట్‌లో ఫ్రంట్ ప్రభుత్వ పరిస్థితి సరిగ్గా నేడిలాగే తయారయింది.

పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు రాజ్యాంగ సవరణ బిల్లును ప్రాథమిక వోటింగులో నెగ్గించుకోలేకపోయిన దాని అసమర్థతను ఏమని వర్ణించడానికీ పాలుపోవడం లేదు. దానికి "విశిష్ట" అనుభవం ఇదే మొదటిసారి కాదు. ఆరుమాసాలక్రితం గత మార్చి నెలాఖరులో ఇదే విధమైన బిల్లును ఇలాగే నెగ్గించుకోలేక ఫ్రంట్ ప్రభుత్వం పార్లమెంట్‌లో వేతులెత్తి వేసింది. అప్పుడు కూడా ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ ఫ్రంట్ చేతగాని తనాన్ని వేలెత్తి చూపి ఇలాగే గేలిచేసింది. ఆనాటి ఆ పరాభవాన్ని గుర్తు చేసుకొని ఒకింత జాగరూకత వహించి ఉంటే మొన్న సోమవారం నాటి పునఃపరాభవం దాపురించి ఉండేదికాదు.

మొత్తానికి కాంగ్రెస్ పార్టీ మొన్న సభలో కసిదీరా ఆనందించింది. కడుపుబ్బ నవ్వుకున్నది. సాంకేతికంగా చిక్కిన చక్కని అవకాశాన్ని వినియోగించుకొని ఫ్రంట్‌ను మరొక్కసారి మరింత తీవ్రమైన ఇరకాటంలో పెట్టగలిగింది. ఆ మేరకది నుంచిమార్కు స్కోరు చేయగలిగింది. గుండెలో నూదిగుచ్చి కెలికినట్టు అవకాశం చిక్కినప్పుడల్లా ఫ్రంట్ ప్రభుత్వాన్ని అర్భక మైనారిటీ ప్రభుత్వంగా పార్లమెంట్ ముఖంగా రుజువు చేయగలగడమే కాంగ్రెస్ సాధిస్తున్న ఘనత అనవచ్చు.

పంజాబ్‌లో రాష్ట్రపతి పాలనను మళ్లీ పొడిగించాలనే నిర్ణయానికి అఖిలపక్ష ఆమోదం ఉన్నదనేది వాస్తవం. అకాలీలు మినహా ఇంచుమించు అన్ని రాజకీయపక్షాలూ పంజాబ్‌లో ఇప్పటి పరిస్థితిలో ఎన్నికలు జరపరాదనే కోరుకుంటున్నాయి. ఎన్నికలే జరిగితే నిలిచి గెలవలేమనే భయం ఇందుకు కొంత కారణమనవచ్చు. అయితే ఇప్పటికే ఆరు సార్లు పొడిగించిన రాష్ట్రపతిపాలనను మరొక్కసారి పొడిగించడానికి మళ్లీ రాజ్యాంగాన్ని సవరించడం తప్ప వేరే మార్గంలేదు. లోక్‌సభలో అతిపెద్ద పార్టీ, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ (ఐ) మద్దతు ఉంటేగాని రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీ లభించదు. కాంగ్రెస్ మద్దతు కోరడమూ, అందుకది అంగీకరించడమూ జరిగిపోయింది. అన్ని ప్రధాన రాజకీయ పక్షాలూ అంగీకరించిన తర్వాతనే ప్రత్యేకించి ఈ బిల్లును ఆమోదింపచేయడం కోసమే పార్లమెంట్ సంక్షిప్త సమావేశాలను ఏర్పాటు చేశారు. అయితే బిల్లు అంతిమ దశలోనే అవసరమైన మద్దతు ఇస్తామని, ప్రాథమిక వోటింగులో సాధారణ మెజారిటీ నిరూపించుకోవలసిన బాధ్యత పాలకపక్షానిదేనని కాంగ్రెస్ తన సహజ ధోరణిలో మడతపేచీ పెట్టడంతో ఫ్రంట్ నాయకమ్మన్యులు మీనమేషాలు లెక్కబెట్టారు. ఫ్రంట్ ప్రభుత్వం సాధారణ మెజారిటీని సమీకరించుకోలేకపోయింది. ఫలితంగా బిల్లు ప్రాథమిక దశలోనే వీగిపోయింది. వాస్తవానికిది ఫ్రంట్ ప్రభుత్వం తలదించుకొని వెళ్లి పోవలసిన పరిస్థితి. కాంగ్రెస్ నాయకాగ్రగణ్యులు అందుకు డిమాండ్ చేశారు కూడా. అయితే ప్రధాని విశ్వనాథ ప్రతాప్‌సింగ్ తదితర ఫ్రంట్ పెద్దలు అభ్యాటు ప్రకారం అవమానాన్ని దిగమింగుకున్నారేగాని ప్రభుత్వ బాధ్యతల నుంచి తప్పుకోవడానికి సిద్ధపడలేదు. "కావలిస్తే ఈ క్షణంలోనే అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించండి. మెజారిటీ నిరూపించుకుంటాం." అని ప్రధాని విశ్వనాథప్రతాప్ సింగ్ చేసిన సవాలు కింద పడినవాడి మీదు మాటల వంటిదే.

వోటింగ్ సరళిని పరికిస్తే జనతాదళ్‌లోని శల్యకూటమి ప్రతాపం వల్లనే ఈ బిల్లు వీగిపోయిందని రూఢి అవుతున్నది. మొన్నటి దళ్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో విశ్వనాథ ప్రతాప్ సింగ్ నాయకత్వం పట్ల విశ్వాసం ప్రకటించిన వారిలో కొంతమంది కూడా బిల్లుకు వెన్నుపోటు పొడిచి ఉండాలి. ఏమైనప్పటికీ గతానుభవం నుంచి పాఠం నేర్చుకోకుండా ముందుగానే తన వారందరినీ కూడగట్టుకోకుండా బిల్లును వోటమిపాలు జేసిన ఫ్రంట్ పాలకుల చేతకానితనం క్షంతవ్యం కానిది. సరదా తీరేటట్టు ఫ్రంట్ పరువు మర్యాదలను ఒలిచి వదిలిపెట్టిన కాంగ్రెస్ చివరికి అభయహస్తం చాచింది కాబట్టి ఏదో ఒక తరుణోపాయం ద్వారా రేపటి సమావేశాలలో సరికొత్త బిల్లు ప్రవేశపెట్టి ఆమోదముద్ర సంపాదించుకోవడం ఖాయం. కాని బిల్లును ప్రాథమిక దశలో నెగ్గించుకోలేకపోయిన ఫ్రంట్ నిర్వాకం మాత్రం హేయం.

సరస్వతీ పుత్రుని సారస్వత హేల

'అరువది గడిచినన్నేమీ
పరువము నన్నగిల్లనట్టి
ప్రాయము వాడా
పరిపరి మరి యరువది
విరుగుటకై సత్యమింత
తిరమగుగాతన్'

అని కీ.శే. విద్వాన్ విశ్వం పుట్టపర్తివారి షష్టిపూర్తి సందర్భంగా ఆకాంక్షించారు. అది 1977నాటి మాట. మరో పదునైదు సంవత్సరాలన్నా గడవకుండానే ఆచార్యులవారు మన కను లనుండి తెరమరుగైనారు.

విజయనగర సార్వభౌముడు కృష్ణరాయల కులగురువైన తాతాచార్యుల వంశంలో ఆనంద సంవత్సర చైత్ర మాసంలో (28-3-1914) ఆచార్యులవారు పెనుగొండలో జన్మించారు. సంస్కృతాంధ్రములలో ఆశువుగా కవి తలల్లగల కొండమ్మ ఆయన జనని. తండ్రి శ్రీనివాసాచార్యులు అంతటి వాడే! జన్మస్థలమైన పెనుగొండ ఆయన బహిఃప్రాణం. అందుకే కాబోలు ఆయన తన కవితకు 'పెనుగొండ లక్ష్మి'తోనే శ్రీకారం చుట్టారు. అచట శిథిలమై కనుమరుగై పోవుచున్న శిల్పసుందరులు మనకు ఇందులో సాక్షాత్కారమిస్తారు. అచటి గగనమహల్, రాంబురుజు, కోట ఇవన్నీ తమ పూర్వవైభవాన్ని మొరపెట్టుకొన్నట్లు 'పెనుగొండ లక్ష్మి' చదివితే అర్థమవుతుంది. 'దిగ్గజములకు తందిమ్ము గొలువు' ఈ శిలా స్తంభముల నెటాలెల్తురోగదా! అనే భావన హృదయం గమనమైనది. కావ్యమైతే రాశాడుకాని దాన్ని ముద్రించడానికి ఆయన వద్ద ఒక చిల్లిగవ్వకూడా లేదు. మిత్రుడైన కలచవీడు శ్రీనివాసాచార్యులకు తన ఆవేదన చెప్పకొన్నాడు. ఆయన వద్ద గూడ ద్రవ్యంలేదు. కాని ఆయన సోదరులు వెంకటరమణాచార్యులు 'దేశబంధు' ముద్రణాశాలకు యజమాని. ఆయన సౌజన్యంతోనే శ్రీవారి మొదటి రచన ముద్రిత రూపంలో తెలుగు పాఠకులకు చేరింది. 1935లో ఈ గ్రంథం వెలుగుచూసింది. తన పదునాల్గవ ఏట రచించిన ఈ పద్యకావ్యం పురిటినొప్పులు తీరి బయటపడడానికేడేళ్లు పట్టిందన్న మాట! తన మొదటి రచనే తన విద్వాన్ పట్టా పరీక్షకు పాఠ్యగ్రంథం కావడం మరో విశేషం! ఇలాంటి విచిత్రమైన అనుభూతి అందరికి లభించదు.

పెనుగొండలో మహాలక్ష్మమ్మ అనే విదుషిమణి వద్ద ఆయన సంగీత నాట్యాలను కూలంకషంగా అభ్యసించారు. వీటిల్లో అభినివేశమే శివతాండవ సృష్టికి ప్రోద్బలకం అంటారు. ఆయనలోని ప్రౌఢ గంభీర కవితోద్వేగ రసస్నిగ్ధత 'శివతాండవం' విచలించి ప్రబలించండి. ఉత్తమ కవితా ధర్మమైన రససిద్ధి ధ్వని పూర్ణత్వమూ రచనలో సిద్ధించాయని చెప్పవచ్చు. త్రిగుణాతీతమైన మహాకాలుని విలయతాండవం తాను సాక్షాత్కరింపజేసుకొని ఆ ఉపాతీతమైన పరమానందాన్ని తెలుగు పాఠకులు పరవశించా లాలా అందించారు ఆచార్యులు. ఇది ఆయన ఆవేశకవితా ప్రకృతికి దర్పణం! కవితా రంగంలో ఒక భావతరంగాన్ని ఉవ్వెత్తుగా లేవదీసి, ఊపిరి సలపనీయకుండా తలమున్కలు వేసి వేయించే కవితావ్యాటం ఇందులో ఎల్లెడలవ్యోతకమవుతుంది. శివునకే ఆటలు నేర్పిన కవి లోక చంద్రుడాయన! భువనకు పాటలు నేర్పిన కవీంద్రుడు పుట్టపర్తి! ఈ కావ్యన్నందు కవి ఒక రాత్రి కలగన్నారని పూజ్యులు ఆచంట జానకిరాం ఉవాచ!

శివతాండవాన్ని మొదటసారి చదివినప్పుడు నిజంగానే ఏమీ అర్థం అయినట్టు కనబడదు. అందుకే దాన్ని రెండోసారి ఓపికతో చదివే ప్రయత్నం చెయ్యాలి అంటారు జానకిరాం.

అలమృగముల గ
న్నుల భాష్పములు
విడిచెడునెందుకు
విశ్వేశ్వరునకు
నడుగులు కడుగుట
కై పొద్యంబో!

లాంటి సరళమైన భావాలు ఇందులో మనం చూడవచ్చు. శివతాండవం సమయంలో 'ప్రతి ప్రాణి హృదయమ్ము పల్లకీ వల్లరిగమై మరవి మధుర సంగీతం పాడినదటల! మధురాలు మధురమైన భావన! తానే తాండవమౌనో, తాండవమె తానౌనో' అనడంలో శివునకు తాండవానికి గల తాదాత్మ్యం తేటతెల్లమవుతుంది. అతిలోక కల్పనలతో, సంగీత సాహిత్య నృత్య విశేషాల సమ్మేళనంతో కమనీయంగా సాగిపోయే 'శివతాండవం' వీరికి ఎనలేని కీర్తి నార్జించి పెట్టింది. ఈ మహోగేయ కావ్యంలోని ఆరంభ దృశ్యం. ; చదువుతూంటే పాఠకునికి అనిర్వచనీయమైన అనుభూతి కలుగుతుంది.

తలపైని జడరేటియలలు తాండవ మాడ నలలతోపుదుల గ్రొన్నెల పూవు గదలాడమొనసి ఫాలముపైని ముంగురులు చెఱలాడగనుబొమ్మలో మధుర గమ్యములువడగూడగనుపావలో గౌరికసి నవ్వు బింబింప కనుచూపులను తరుణ కాయకము చుంబింపగడగి మూడవకంటి కటకనవ్వులురాలగాదు చేర్చి పెదవిపై గటికనవ్వులు ప్రేలధిమిధిమిధ్వని నరిద్రిరి గర్భములు తూగనమిత సంరంభ హోకారము రేగ.

ఆడెనమ్మా శివుడు
పాడెనమ్మా భవుడు

ఇందలి అభినయ్య విన్యాసం మహాద్భుతం. అందుకే కాబోలు కావ్యాన్ని విని శబ్దసమ్మేళనాన్ని ఆకర్షితులైన హిందీకవులు దీన్ని హిందీలోనికి అనువదించమని కోరినారట. వారిది తీరని కోరికగానే మిగిలిపోయింది.

1936లో ఆయన 'షాజీ' రచన జరిగింది. అది చదివేటప్పుడు దగ్గుపొరలు వస్తుండేవి. నీవు కొంతకాలం ఈ పద్యపఠనం మానుకో. నీ ఆరోగ్యం క్షీణిస్తుందేమోనని సలహా ఇచ్చారు.

'నాకాభయం లేదు. సాహితీ సమారాధానలోనే చచ్చిపోవడం నా ధ్యేయం. చచ్చినా బ్రతికినా ఇదే నా నిశ్చయం' అన్నారట ఆచార్యుల ఆవాటమాటలు ఆయన చివరివరకు నిలచిపోయాయి.

ఆయన వచన రచనలలో ఆయన చమత్కార ధోరణి, హాస్య ప్రేధిరుల తోపాటు ప్రసన్నత గూడ మాడవచ్చు. శ్రీకృష్ణుడు గూటాలోని పిల్లి అట! పెద్ద భార్య ఎదుట వైతాళికుడు, చిన్న భార్యకు సేవకుడు అని సుతిమెత్తగా ఆ దక్షిణ నాయకుని వర్ణిస్తారు. తాంబూలం ఇష్టపడకపోవడం ఒక అభాగ్యమంటారు ఆచార్యులు. స్త్రీలకు కూడా సన్నసన్నగా ఈ రోగం వ్యాపిస్తున్నది అని వాపోతారాయన. మనుషులకేగాదు భగవంతునికి గూడా ఆత్మస్తుతులుకలవు 'రోగమున్నదని పరమనోహరంగా చెబుతారాయన. ఇరువురు నారుల మధ్య ఆప్రతురాంతః పురవిధూపర్యాదన రసికుడు నలిగిపోయాడని చెప్పడంలో వారి పరస సుకుమారమైన సంధర్భోచిత మనోబాల హాస్యశైలిద్యోదకమవుతుంది. 'పురాణ కృష్ణుడెటులున్నను, ప్రబంధ కృష్ణుడు యువతి పాంచాలుడే!' మొదలైన వాక్యము అందుకు దృష్టాంతములు. తెలుగు సాహిత్య విమర్శకులు రాళ్లపల్లి, పింగళి, పుట్టపర్తి త్రిమూర్తులు వంటివారు.

సాధారణ ఉపాధ్యాయుడుగా జీవితాన్ని ఆరంభించి, కేరళ విశ్వవిద్యాలయ గ్రంథాలయ పాలకుడై పద్మవిభూషితుడై సాహిత్యాకాశపు అంచులకెదిగిన ప్రతిభాపూర్ణుడాయన? అతని మనస్సు వజ్రధారా నిశితం అయినా వర్షధారా శిశరం! మధురూప మల్లికా కోమలము ముదుమోన చంద్రికా శీతలము ఆయన వచస్సు. నివాస ప్రాచీన కవితాయుగవారధి నవరచనా రథసారథి నారాయణాచార్యులవారు. వారి అముద్రిత గ్రంథాలను వెలుగులోని తేవడం ఆయనకు మనం అర్పించుకోగల నివాళి!'

-కాకుటూరి సుబ్రహ్మణ్యం

శరవేగాన్ని మించినచిన్నకారు

అమెరికాలోని 'బూయిక్' అనే ఒక ప్రఖ్యాత కార్ల కంపెనీ 'వైల్డ్ కాట్' అనే పేరుతో - కొత్త రకం కారును తయారుచేసింది. ఖచ్చితంగా పిల్లిలా ఉండకపోయినా తాబేలు ఆకారంలో ఉండే దీని నిర్మాణ విశేషం ఏమిటంటే, స్టార్ట్ చేసిన ఎనిమిదిన్నర సెకన్లలోనే గంటకు అరవై కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. దీనికి ప్రపంచస్థాయిలో అరుదైన 'వి-సిక్స్' ఇంజన్‌ను అమర్చారు. ఎయిర్ కండిషన్ సౌకర్యం వుంది. పూర్తిగా ఫైబర్ గ్లాస్‌తోనూ, స్టీల్‌తోనూ తయారు చేయడంవల్ల దీని ధర కూడా ఆకాశాన్ని అంటుకుపోయింది. ఈ ధరను ఆకాశం నుండి భూమిమీదికి దింపుకురా దానికై ఆ కంపెనీలోని డిజైనర్లు, ఇంజనీర్లు ఇప్పుడు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. ప్రయాణంలో మనకు అన్ని విధాలా సాయపడేందుకు రెండు కంప్యూటర్లు, వాటికి అనుబంధంగా రెండు ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డులు కూడా ఈ కారులో ఉమర్చబడినాయి. ఇంతకీ దీని ధర 8 లక్షల 50 వేల రూపాయలు !

ఓక్ చెట్లపై 'సిరా గోళీలు'

ఆకురాలు కాలంలో ఓక్ వృక్షాల ఆకులపై వేర్వేరు సైజులలో గోళీలు కన్పడతాయి. వీటిని 'సిరా గోళీలు' అంటారు. ఇవి ఒక్కొక్కప్పుడు చెర్రీ పళ్లంత పెద్దవిగా వుంటాయి. శాస్త్రవేత్తలు యీ గోళీలను మరగకాచి, దానికి ఇనుము మైలతుత్తాలను చేర్చి నల్లటి ద్రవవదార్థాన్ని తయారు చేసేవారు. దీనిని సిరాకు బదులుగా వాడేవారు. చిన్న చిన్న కీటకాలు ఓక్ వృక్షపు బెరడులో గుడ్లు పెడతాయి. ఈ గుడ్లు పెరిగి పెద్దవై యిట్టి గోళీలుగా రూపు దాలుస్తాయి.

పెదనందిపాడు పన్నులనిరాకరణోద్యమం

బ్రిటిష్ సామ్రాజ్యాన్నే గజగజలాడించిన 1921 పెదనందిపాడు పన్నుల నిరాకరణోద్యమ రథసారథి 104వ జయంతి సందర్భంగా ప్రచురిస్తున్న వ్యాసం. -సం.

యావద్భారత దేశాన్ని ఉత్రాతలూగించి, బ్రిటిష్ ప్రభుత్వాన్ని గజగజలాడించింది 1921 పెదనందిపాడు పన్నుల నిరాకరణోద్యమం. గుజరాత్‌లోని బార్డోలి, బీహారులోని చాంపరాన్, పన్నుల నిరాకరణోద్యమాలు, మహాత్మాగాంధీ, వల్లభాయ్ పటేలు ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగాయి. వీరాల-పేరాల సహాయనిరాకరణోద్యమం ఆంధ్ర కాంగ్రెస్ పర్యవేక్షణలో, ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వములో జరిగింది. పల్నాడు పారెస్టు సత్యాగ్రహ పోరాటము విప్లవవీరుడు కన్నెగంటి హనుమంతు నాయకత్వాన శ్రీయుతులు ఉన్నవ లక్ష్మీనారాయణపంతులు, దేశభక్త కొండ వెంకటప్పయ్యగార్ల పర్యవేక్షణలో జరిగింది.

బ్రిటిష్ సామ్రాజ్యాన్నే కలవరపరచి, భారత జాతిని చైతన్యవంతులను గావించి, మొత్తంగా 1921లో మహాత్మాగాంధీ సత్యం, అహింస అనే ఒక వినూత్న ప్రయోగంతో సాగించిన సహాయనిరాకరణోద్యమానికి ఊపును, హుషారును కలిగించింది పెదనందిపాడు పన్నుల నిరాకరణోద్యమం. ఈ ఉద్యమానికి కాంగ్రెస్ సహాయంగాని, ప్రోత్సాహంగాని ప్రారంభంలో లేదు. దీని నాయకుడు శ్రీ వల్లభనేని వీరయ్య చౌదరి. శ్రీ వీరయ్య గొప్ప కర్నాటక సంగీత విద్వాంసుడు. హరికథలు రచించి, ప్రజానురంజకంగా ప్రదర్శించి అశేష ప్రజలను ఆకర్షిస్తూ వుండేవారు. పెదనందిపాడు కేంద్రంగా ఒక నాటక సమాజాన్ని స్థాపించి, తాను నటించి, దర్శకత్వం వహించి, పౌరాణిక, జానపద నాటకాలను ప్రదర్శించే వారు. శ్రీ వీరయ్యచౌదరిగారిది పెదనందిపాడు గ్రామం. ఇది ఫిర్కా కేంద్రం. గుంటూరుకు 18 మైళ్ల దూరంలో వున్నది. ఫిర్కాలో వంద గ్రామాలకు పైగా వున్నాయి. శ్రీ వీరయ్య చౌదరి యీ వంద గ్రామాలు తరుచుగా గుర్రంస్వారీ చేస్తూ పర్యటించుతూ, హరికథలు, గానసభలు, నాటక ప్రదర్శనలు ఇస్తుండేవారు.

పెదనందిపాడు ఫిర్కా గ్రామాలలో, గ్రామోద్యోగులు హెచ్చుమంది చదువుకున్న వారు. రామాయణ, భారత, భాగవత కావ్యాలు, పురాణాలు, ఇతిహాసాలు చదివిన వారు, రిపేన్యూ సిబ్బంది, తహసీలుదారుల అధికార ఉలుమును వీటికే మాటికి ఉద్యోగులను అమర్యాదలు చేయడాన్ని ఎరిదించేవారట. వారొక సంఘాన్ని కూడా స్థాపించుకొని, ప్రభుత్వానికి తమ సమస్యలు తెలియజేస్తుండేవారట. ఆ అనవాయితీ ప్రకారమే, పుసులూరులో పెదనందిపాడు ఫిర్కా గ్రామోద్యోగుల సంఘ సమావేశం 1921 డిశంబరు 28వ తేదిన శ్రీ మాచిరాజు రామమూర్తిగారి (కరణం) అధ్యక్షతన ఏర్పాటు చేశాము. మాతో పాటు శ్రీ కొమ్మమూరు లక్ష్మీనారాయణగారనే మరొక గ్రామకరణం పనిచేసేవారు. వీరాల-పేరాల సహాయనిరాకరణోద్యమంలో పాల్గొని, గోపాలకృష్ణయ్యగారి ప్రసంగాలు విన్నారు. బార్డోలి, చాంపరాన్ సత్యాగ్రహపోరాట చరిత్రలు పత్రికలలో చదివారు. రాష్ట్రంలో పబుపోట్లు, విదేశ వస్త్ర, వస్తు దహనం, కల్లు సారా అంగళ్ల వద్ద పికెటింగులు, గాంధీ బోధలు చదివి, జాతియోద్యమం పట్ల ఆకర్షితులై, దేశభక్తితత్పరులైన శ్రీ రామమూర్తి, శ్రీ లక్ష్మీనారాయణల సహాయంతో 1921 జనవరి నుండే గ్రామాలలో జాతియోద్యమ ప్రచారం సాగిస్తున్నారు శ్రీ చౌదరి. జనవరిలో గుంటూరు జిల్లా కాంగ్రెసు సంఘం, బాపట్ల తాలూకాకు శ్రీ వీరయ్య చౌదరిని అర్గనైజరుగా నియమించింది. 21 నవంబరులో ఫిర్కాలో ఆరువేల మంది శాంతి సైనికులుగా యువకులను నమోదుచేసి, వారికి సత్యం, అహింసా సిద్ధాంతాన్ని ప్రబోధంచేశారు. ఫిర్కా గ్రామోద్యోగుల సమావేశంలో శ్రీ వీరయ్యచౌదరి జాతియోద్యమం, గాంధీజీ, జాతియ కాంగ్రెసు సిద్ధాంతములు గురించిన ప్రసంగములు గావించి, గ్రామోద్యోగులంతా రాజీనామాలు చేయవలసిందిగా కోరారు. అక్కడికక్కడే 20 మంది దాకా రాజీనామాలు చేశారు. ఆ తరువాత నాలుగైదు రోజులలోనే మిగతా వారంతా రాజీనామా చేశారు.

జనవరిలో శిస్తు వసూళ్లు ప్రారంభమౌతాయి. గ్రామోద్యోగులంతా రాజీనామా చేశారు. ఎవరెంత శిస్తు కట్టాలో, ఎవరి భూముల నంబరుయేదో, ఎవరికెరుక. అసాటికి గుంటూరు జిల్లా కలెక్టరుగా "రూథర్‌ఫర్డ్" అనే యూరోపియన్ వుండేవారు. అతడు పాలనాదక్షుడు. దండశాసనుడు. ఎల్లాడు పుల్లరి సత్యాగ్రహవీరుడు, కన్నెగంటి హనుమంతుని తుపాకిగుండ్లకు ఎరచేసి ఉద్యమాన్ని నీరుగార్చిన వాడు. హనుమంతు ప్రత్యర్థులను తన వలలో వేసుకొని, వారిలో స్వలాభాపేక్షను పాదుకొలిపి, కుల తత్వాన్ని రగిల్చి, ఉద్యమరహస్యాలను బట్టబయలు చేయించిన జిత్తుల మారి.

గ్రామోద్యోగులలో మునసబులంతా కమ్మవారు. కరణాలు బ్రాహ్మణులు. వీరిద్దరిని ఒకరిపై ఒకరిని రెచ్చగొట్టి వీలుదీసి ఉద్యమాన్ని నీరుగార్చాలని కుట్ర చేశారు. శ్రీ జంపాల వెంకటేశంగారనే తహసీలుదారును, డిప్యూటీ కలెక్టరుగా ప్రమోట్ చేస్తానని ఆశజూపి, పెదనందిపాడు పంపాడు. ఆయన, సామ, దాన, భేద, దండోపాయములను ఉపయోగించి మునసబులను, కరణాలను విడదీయాలని ప్రయత్నించాడు. తన పాచిక పారలేదు. గ్రామాలలో ఆరువేల మంది శాంతి సైనికదళం తన ప్రచారాన్ని ఉధృతం చేసింది. ప్రజలు ఉత్సాహంతో, ఉద్రేకంతో రణరంగానికి సమాయత్తమవుతున్న వీరసైనికులుగా కదంతొక్కుతున్నారు

ఆలోచించాడు కలెక్టర్ "రూథర్‌ఫర్డ్". పోలీసు స్పెషల్ బెటాలియన్ గ్రామాలకు తరలించాడు. ఎందుకయినా మంచిదని యూరోపియన్ సైనిక దళాన్నొకదాన్ని మదరాసు నుండి రంగంలో దించాడు. ప్రజలు భయభ్రాంతులై వలాయంసాగిస్తారనుకొన్నాడు. ప్రజలు మరింత ధైర్యసాహసాలతో, రణరంగంలో శాంతియుత పోరాటం సాగించుటకై తయారయ్యారు.

ఇళ్ల నంబర్లు నున్నంతో వెల్లవేశారు. ఎవరెంత శిస్తు కట్టాలో లెక్కలెవరి వద్ద వున్నాయి! ఎదురుగా వున్న ఇళ్లలో, సామానులు బయటపడవేశారు. ఆ సామానులు రవాణా చేయడానికి బండ్లెవరు కడతారు. వేలం వేస్తే కొనేదెవరు? చివరకు దాహంతీర్చకోవాలంటే మంచినీళ్లు ఇచ్చేవారు. వంట చేయిద్దామంటే ఉప్పు, పప్పు, చింతపండు, బియ్యం, అమ్మేవారెవరు? తుపాకులు ప్రయోగిద్దామంటే, లాఠీలు ఝుళిపిద్దామంటే పోరాటము శాంతియుతంగా, అహింసాయుతంగా సాగుతూ వుండే! ఏమిటి ఉపాయం. ఆలోచనలోపడ్డాడు కలెక్టరు. అరెస్టులు చేద్దామంటే, వీరయ్యచౌదరి, రామమూర్తి, లక్ష్మీనారాయణగార్లెవరో చెప్పేవారేరి! ఇక ఈ నేపథ్యంలో గుంటూరు జిల్లా కాంగ్రెస్ సంఘం పెదనందిపాడు పన్నుల నిరాకరణోద్యమం సాగించేందుకు శ్రీ వీరయ్య చౌదరికి అనుమతిని ఇస్తూ, తీర్మానం చేసింది. ఆ తీర్మానం, జాతియ కాంగ్రెస్ సంఘానికి, మహాత్మా గాంధీజీకి ఆమోదం కొరకు పంపారు. ఎన్నాళ్లకు. ఆమోదం రాందే! దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులు, శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణపంతులు ముప్పగు నాయకులంతా, గాంధీజీ [illegible] ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో సాగించే యే పోరాటానికయినా, జాతియ కాంగ్రెస్ ఆమోదం అవసరం.

ఇక ఫిర్కాలో ఉద్యమం ఊపందుకొంటున్నది. కలెక్టరు తనకు సహకరించే వారెవరూ లేకపోవడంతో, మంచినీళ్లతో సహా తినుబండారాలన్ని గుంటూరు నుండే రావాలి. ప్రజల్లో ఉద్యమం ఉరవళ్లు, పరవళ్లు తొక్కుతోంది. ఎంతదూరం పోయిందంటే ఉద్యమం ఆకలితో నకనకలాడుతూ తెల్లదొరల సైనికులు తిరగండిన ఎర్రగా మిరుమిట్లుగొలిపే మిరపపళ్లు చూపి ఇవి ఆహారయోగ్యమేనా అని నోటి ద్వారా సైగ చేశారట. పొలంలో వున్న వారు, తిన తగినవేనంటూ సైగ చేయగా, రెండు చేతులా పండ్లు పెరుక్కొన్నారట. కరకరానమిలారట. కారం పసాళానిరంటి, చిందులు వేస్తూ, జనం వెంటబడి కనబడ్డ హాళ్లనల్లా లాఠీలతో బాద మొదలెట్టారు.

ఈ దశలో గాంధీజీ ఉద్యమాన్ని నిలుపుదల చేయాలని ఆదేశిస్తూ, దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారికి తంతి వార్త పంపారు. ఆ తంతి వార్త అసుమేఘాల మీద, శ్రీ వీరయ్యచౌదరికి అందనేశారు. శ్రీవీరయ్య ఆ తంతి వార్తతో, కంఠనీళ్ల పర్యంతమై, ఆవేదనతో, బాధతో, ఉద్యమాన్ని నిలుపుదల చేశారు.

పెదనందిపాడు పన్నుల నిరాకరణోద్యమం బ్రిటిష్ పార్లమెంటులో కూడా చర్చించబడింది. భారత తజాతీయోద్యమ చరిత్రలో నువర్ణాక్షరములతో లిఖించదగిన ఉజ్జ్వల ఘట్టం.

-దరువూరి వీరయ్య

కాన్సర్ జీన్‌కు చుట్టం పొగచుట్ట

'జీన్' కూ వంశ చరిత్ర వుంది. అంతేకాదు, దానికీ 'లింకు' బాంధవ్యాలున్నై! మిన్నెసోటా విశ్వవిద్యాలయంవారు 337 శ్వేతజాతి కుటుంబాలపై జరిపిన పరిశీలనలన్నీ, చిన్న వయసులో వస్తున్న ఊపిరితిత్తుల వ్యాధులకు కారణం వంశపారంపర్యంగా వస్తున్న ఏదో ఒక జీన్ అయివుండాలని నిరూపించాయి. అయితే ఆ జీన్ ఏదో మాత్రంవారు గుర్తించలేకపోయారు అని అమెరికన్ జర్నల్ ఆఫ్ కాన్సర్ ఇన్‌స్టిట్యూట్ పత్రిక రాసింది.

వారింకో విషయం కూడా గమనించారు - వంశపారంపర్యంగా వస్తున్న చిన్న వయసులోనే కాన్సర్ వ్యాధికి గురిచేస్తున్న ఆ గుర్తు తెలియని జీన్‌కు ఈ భూమండలంలో ఓ ఉపద్రవకరమయిన చుట్టం కూడా వుంది. అది పొగచుట్ట (లేక) సిగరెట్. ఏమంటే ఈ జీన్ వున్న వాళ్లకు ధూమపాన శోభ కూడా వుంటే, చెప్పనక్కరలేదు -' హాట్లు అతిక్రమించగానే కాన్సర్ వ్యాధికి ఆహారం కాబోతారు! ఆక్షమంది మామూలు మనుషులను తీసుకుంటే వాళ్ళలో ఈ రెండు వున్న 70మంది యాభై ఏళ్ళలోపే కాన్సర్ చావుచస్తారు. ఈ రెండూ కలసికాక వీటిలో ఏదో ఒకటి మాత్రమే వున్నప్పుడు, ఆక్షకు 48మంది కంటే కాన్సర్ వాత పడడంలేదుట!

అయితే 70 ఏళ్ళొచ్చినవాళ్ళలో లంగ్ కాన్సర్ కనిపిస్తే అది కేవలం పొగపీల్చే అలవాటు గొప్పేనట!

కేంబ్రిడ్జిలోని వైట్‌హెడ్ ఇన్‌స్టిట్యూట్ జరిపిన పరిశీలనల్లో గుర్తుతెలియని ఈ జీను శరీరంలో కణ పెరుగుదలకు అతితంగా దోహదం చేస్తుందని తేలింది. అయితే, రెటినో బ్లాస్టూమా' అనే కాన్సర్ వ్యతిరేక జీను 'దీనిని పాక్కి పెడుతుంటుందని, రెటినో బ్లాస్టూమా బలహీనపడినప్పుడే కాన్సర్ జీన్ తన పని తానూ చేసుకుపోతుందని, మన ప్రాణాలకు ఉపద్రవం తెస్తుందనీ బ్రిటిష్ పత్రిక 'నేచర్' తెలిపింది.

రిజర్వేషనులకు వ్యతిరేకత

రాజ్యాంగ నిర్మాత డాక్టరు అంబేద్కరు విగ్రహమునకు చెప్పుల దండవేసి అవమాన వర్షాలాన్ని నిరసిస్తూ గుంటూరు బార్ అసోసియేషను వారు కోర్టులు బహిష్కరించాలని నిర్ణయించినట్లు వార్త. ఆలోచనలేని కొందరు యువకులు ఏదో తెలిసి తక్కువ పని చేసినంత మాత్రమున ఆలోచనగల వారుగా ప్రసిద్ధికెక్కిన న్యాయవాదులు కోర్టు బహిష్కరించుట ఏఖి న్యాయము. స్లీడరులు చేయుచున్న కార్యమునకు దానికిగల కారణమునకుగల సంబంధమేమిటి? ఆ చర్యను ఖండించుచు ఒక తీర్మానమును ఆమోదించిన సరిపోయెడిదిగదా. దీనినే గోరంతలు కొండంతలు చేయుటయందురు.

మరియొక మాట. ఎక్కడో విశాల భారతదేశములో ఒక మూల కొందరు యువకులు వీధులూడ్చుట, బూట్లు పాలిష్ చేయుట చేసినారు. దీనిపైనను కొన్ని విమర్శలు వచ్చుచున్నది. యువకులు ఆవేశములో ఏదో అనుచిత కార్యమును చేయుచుందురు. యౌవనమే ఆవేశ బలితము. దానికి పెద్దలు ఘాచి చూడనట్లు ప్రస్తుతమునకు అశాంతి సమయములో ఊరకొని శాంతి సమయములో ఆ దోషమును ఎత్తి చూపవచ్చును. అట్లుగాక ఆ

రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు 'స్టే' అన్యాయం

హైదరాబాద్, అక్టోబర్ 3: మండల్ కమిషన్ అమలుపై సుప్రీం కోర్టు 'స్టే' మంజూరు చేయడంపట్ల ఆంధ్రప్రదేశ్ రిజర్వేషన్ల పరిరక్షణ సమితి కన్వీనర్ శ్రీ ఆర్. కృష్ణయ్య తీవ్ర నిరసన తెలిపారు. గతంలో రెండుసార్లు ఇదే అంశంపై 'స్టే' నిరాకరించిన సుప్రీం కోర్టు మూడవసారి 'స్టే' ఇవ్వడంలో ఔచిత్యమేమిటని శ్రీ కృష్ణయ్య ప్రశ్నించారు. కేవలం శాంతిభద్రతలనే ఆధారంగా తీసుకొని 'స్టే' ఇస్తే ఇంతకంటే ఘోరమైన అన్యాయం ఇంకొకటి వుండబోదని ఆయన అన్నారు. శాంతిభద్రతల సమస్య ప్రభుత్వపరిధిలోని అంశాలే కాని సుప్రీంకోర్టు చూడవలసిన అంశంకాదని ఆయన అన్నారు. కేవలం రిజర్వేషన్ వ్యతిరేక వర్గాలు సృష్టించిన అలజడులనే శాంతిభద్రతలుగా పరిగణించి 'స్టే' ఇస్తే ఇక రిజర్వేషన్లు అనుకూలవర్గాలు చేయబోయే ఆందోళనలను చూసి ఏమి చేస్తారని సుప్రీంకోర్టును ప్రశ్నించారు. సుప్రీంకోర్టు పరిధి న్యాయ-అన్యాయాలను పరిశీలించడమేతప్ప శాంతిభద్రతలు కావని కృష్ణయ్య గుర్తు చేశారు.

'స్టే' ను ఎత్తివేయడాని వెంటనే కేంద్రప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. భారత అటార్నీజనరల్ కేసును వాదించడంలో చిత్తశుద్ధితో ప్రవర్తించలేదని ఆరోపణలు వస్తున్న రీత్యా అతనిని తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోను, ఇతర రాష్ట్రాలలోని బి.సి, ఎస్.సి, ఎస్.టి. నాయకులతో సమావేశమై చర్చలు జరిపిన దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన జరపగలమని కృష్ణయ్య హెచ్చరించారు.

కాలేజీలకు సెలవులు ప్రకటించడంపట్లఅభ్యంతరం

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో పి.జి. డిగ్రీ కాలేజీలకు అక్టోబర్ 4 నుంచి నవంబర్ 12 వరకు సెలవులు ప్రకటించడంపట్ల కృష్ణయ్య తీవ్రఅభ్యంతరం తెలిపారు. ఇంతకు పూర్వం మొదటి టర్మ్ సెలవులను అక్టోబర్ 16 నుంచి ప్రకటించి వాటిని ముందుకు జరిపి అక్టోబర్ 4 నుంచి సెలవులు ప్రకటించడంలో ఉద్దేశ్యమేమిటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు 'స్టే'కు వ్యతిరేకంగా రిజర్వేషన్ అనుకూలురు ఉద్యమిస్తారని దీనిని దెబ్బతీయడానికి సెలవులు ప్రకటించారని కృష్ణయ్య ఆరోపించారు. ఈ సెలవులను వెంటనే ఉపసంహరించుకొని ముందు నిర్ణయించినట్లు అక్టోబర్ 16 నుంచి సెలవులు ప్రకటించాలని శ్రీ కృష్ణయ్య యూనివర్సిటీ అధికారులను కోరారు.

గ్రామీణబ్యాంకు ఉద్యోగులసమావేశం

హైదరాబాద్, అక్టోబర్ 3: ఆంధ్రప్రదేశ్ గ్రామీణబ్యాంకుల ఉద్యోగులసంఘం 4వ సమావేశం ఈనెల 7న పింగళివెంకటరామారెడ్డి హాలులో జరుగుతుందని సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి.ఎస్.ఎం.రావు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్రం నుంచి 15 వందల మంది ప్రతినిధులు హాజరవుతారని ఆయన వెల్లడించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ లోకాయుక్త శ్రీ ఆవుల సాంబశివరావు హాజరవుతారనీ, సమావేశాన్ని జనతాదళ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.బాబుల్ రెడ్డి ప్రారంభిస్తారనీ ఆయన వెల్లడించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పార్లమెంటు సభ్యుడు శ్రీ అషిష్‌సేన్, అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ డి.కె. ముఖర్జీ హాజరవుతారనీ శ్రీ సి.ఎస్.ఎం.రావు తెలిపారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

హైదరాబాద్, అక్టోబర్ 3: ఆర్టీసీ బస్సుల్లో స్వాతంత్ర్యయోధులకు ఉచిత ప్రయాణసౌకర్యం కల్పించినందుకు ఆ సంఘం తరపున శ్రీ రాఘవదాసు ఒక ప్రకటనలో ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

1978లో శ్రీ ఎం.చెన్నారెడ్డి స్వాతంత్ర్యయోధులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పెన్షన్లు మంజూరుచేశారని, సమరయోధులకు సౌకర్యాలు కల్పించిన చెన్నారెడ్డి ఆయురారోగ్యాలకు భగవంతుని ప్రార్థిస్తున్నట్లు శ్రీ రాఘవదాసు తెలిపారు.

భారతప్రభుత్వము

కమ్యూనికేషన్లమంత్రిత్వశాఖ
టెలికమ్యూనికేషన్లు
ఆంధ్రప్రదేశ్
చీఫ్ జనరల్ మేనేజర్ టెలికాం, ఏపీవారి కార్యాలయం
హైదరాబాద్-500001 (ఎ.పి.)

(జాతినిర్మాణానికై పటిష్టవంతమైన ప్రాథమికసౌకర్యాలు ఏర్పాటు చేయుచున్నది)

ఖమ్మం జిల్లాలోని "పాల్వంచ" నుండి ఖాతాదారుల ట్రంక్ డయలింగ్ సౌకర్యం 4-10-90 నుండి లభ్యమగుతున్నది. పాల్వంచ కొరకు ఖాతాదారుల టెలిఫోన్ నంబర్ తరువాత దయచేసి '08744' (కొత్తగూడెంమాదిరి)ను డయల్ చేయవలెను. పాల్వంచ ఎక్చేంజి ఖాతాదారులు అన్ని ఎస్ఎస్‌డి/ఎస్‌డి స్టేషన్లను అనుబంధాలు కలిగి ఉండవచ్చును. సదరు కోడ్‌ల డైరెక్టరీలో లభ్యమగును.

ఏవిధమైన అసౌకర్యాలకు దయచేసి స్థానిక అధికారులను సంప్రదించవచ్చును.

అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ప్లానింగ్ II),
చీఫ్ జనరల్ మేనేజర్,
టెలికం, ఏ.పి.

దక్షిణమధ్యరైల్వే
వేలంఅమ్మకం

సికింద్రాబాద్ స్టేషన్, క్యాటరింగ్ గోడౌన్‌వద్ద ఈ క్రింద నీయబడిన జాబితా ప్రకారం లభ్యమగు ఖాళీ నూనె డబ్బాలు (15 కేజీలు) మొ. వాటిని భారత రాష్ట్రపతి తరపున 15-10-90 (సోమవారం) తేదీనాడు ఉ. 11 గంటల నుండి 3.00 గం.ల వరకు బహిరంగవేలం అమ్మబడును.

వేలంనకు ఉద్దేశించబడిన వస్తువులు క్యాటరింగ్ గోడౌన్/ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద 15-10-90 (సోమవారం) ఉ.9.00 గం. నుండి 11 గంటల ఏరకు తనిఖీనకు లభించును.

వ. నం.	వస్తువులజాబితా	సికింద్రాబాద్	హైదరాబాద్
1.	ఖాళీ నూనె డబ్బాలు (15 కేజీలు)	1400సం.లు	200 సం.లు
2.	ఖాళీ టిన్ సంచులు	300సం.లు	100సం.లు
3.	నూకలు	200కేజీలు	—

వేలం అమ్మకం యొక్క షరతులు మరియు నిబంధనలు సికింద్రాబాద్ క్యాటరింగ్ యూనిట్లు హైదరాబాద్ మరియు కాజీపేటలవద్ద నోటీసు బోర్డులకు అతికించబడిన నోటీసుల ద్వారా మరియు సికింద్రాబాద్, హైదరాబాద్, వరంగల్ మరియు ఖాజీపేట జంక్షన్‌లవద్దగల గూడ్స్ ఇన్ స్పెక్షన్ ఆఫీసులవద్ద మరియు డిసిఎస్(జి) ఎం.ఎఫ్.టి. సిఎస్/సికింద్రాబాద్ మరియు స్టేషన్ సూపరింటెండెంట్స్/సికింద్రాబాద్ హైదరాబాద్ మరియు ఖాజీపేటలవద్దకూడా లభ్యమగును.

చీఫ్‌కమర్షియల్ సూపరింటెండెంట్

గమనిక: పైన తెలుపబడిన పరిణామాలుకాకుండా వేలం తేదీ నాడు లభ్యమగు ఇతరస్టాకుకూడా అమ్మబడును.

PUB 432/90-91

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణచట్టం యొక్క సెక్షన్ 6 క్రింద రాష్ట్ర ముసాయిదా ప్రకటన యొక్క విషయములకొరకు సేకరణ.

5-ఎ సమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 36-10 ఎకరాల విస్తీర్ణంగల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే వాణికిడి మండలం, సోనాపురం, పునేగాం గ్రామం దగ్గర ప్రధాన కాలువపై కొత్త ట్యాంకు ఏర్పాటు. అవసరమైనందున భూసేకరణ చట్టంలోని 3, 7 విభాగాల క్రింద కలెక్టర్ కర్తవ్యాలను నిర్వర్తించేందుకు కర్నూలు రెవెన్యూ విభాగాధికారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తరును జారీచేయవలసిందిగా ఆదేశించడమైందని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారు ఆ చట్టంలోని 6వ విభాగం క్రింద యిందు మూలంగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగపు(1)వ ఉపవిభాగంక్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు ఆ చట్టంలోని 9వ విభాగపు (1) తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు ముగిసినమీదట/తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును సబ్-కలెక్టర్, ఉట్నూరు కార్యాలయంలో ఉంచడమైంది. దానిని కార్యాలయ పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా:ఆదిలాబాద్ మండలం:వాంకిడి గ్రామం:పునేగాం

భూమివివరణ	యజమాని లేదా ఆక్రమణదారునిపేరు	తీసుకోదలచిన విస్తీర్ణం ఎ.కు.లలో	చిన్న ఈత చెట్ల సంఖ్య	గీసిన ఈత చెట్ల సంఖ్య
పంజరులేదా మెట్టభూమా లేదావర్షేసట్టాపు.				
మెట్టసట్టా	4.సిద్దం అర్జు	6-20	—	—
	5.అత్రంభీము,తండ్రిరాము	5-24	37	19
	6.మీస్రంమారు,తండ్రిమధ్గలోరు	5-26	16	—
	8.పెన్‌డ్రాంజంగు,తండ్రిభీము	6-03	34	—
	9.కుడ్మేటమరుబాయి	7-13	59	—
	10.సిద్దం పిస్పు తండ్రి లింగు	1-34	—	—
	11.సిద్దం పాండు తండ్రి ఇమ్రూ	1-12	—	—
	22.కుడ్మేటమరుబాయి, భర్త గోవిందు	1-38	—	—
		మొత్తం:	36.10	

(సం.) సబ్ కలెక్టర్, ఉట్నూర్. (సం.) జాయింట్ కలెక్టర్, ఆదిలాబాద్. (సం.) సెక్రటరీ టు గవర్నమెంట్

DIPR 18-137/ADB/ AD/C1/90

బహిరంగ వేలము

కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని పద్దులు.

[1] గౌతమ్‌చంద్ పాన్ బ్రోకర్ పి.బి.యల్. నెం157రు, పోస్టాఫీసు వీధి, రేణిగుంట వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 5-10-87 నుండి 5-7-89 తేదీ వరకు గల విడిపించు పద్దులు 13-10-90 తేదీ ఉదయం గం. 10ల నుండి పై అడ్రసుగల వారి అంగడిలో పోస్టాఫీసువీధి, రేణిగుంటలో బహిరంగముగా వేలము జరుపబడును.

[2] జె. సూరజ్‌చంద్ జైన్ పాన్ బ్రోకర్స్ పి.బి.యల్.నెం184రు, నెం7రు అరుల్ బిషప్ శాలె మెమోరియల్ చర్చ్ కాంప్లెక్స్, రేణిగుంట వారి తాలూకు కాలపరిమితి గడిచిన పృటికి 8-11-86 నుండి 12-9-89 తేదీ వరకు గల విడిపించని పద్దులు 14-10-90 తేది ఉదయం 10 గంటల నుండి నెం7రు అరుల్ చర్చి కాంప్లెక్స్, రేణిగుంటలో బహిరంగముగా వేలము జరుపబడును.

[3] యం. జీవన్‌లాల్ సింగ్వి పాన్ బ్రోకర్స్ పి.బి.యల్. నెం193రు. 16-1-120, కరణాల వీధి, తిరుపతి వారి తాలూకుకు కాలపరిమితి గడిచినప్పటికి 14-10-87 నుండి 20-5-89 తేదీ వరకు గల విడిపించని పద్దులు సీలు కేటలాగులో వివరించిన ప్రకారం 14-10-90 తేదిన కాకుండా 15-10-90 తేది ఉదయం 10 గంటల నుండి 16-1-120 కరణాల వీధి, తిరుపతిలో బహిరంగ వేలము జరుపబడును.

[4] యం. సంపత్‌లాల్ సింగ్వి పాన్ బ్రోకర్స్, 16-1-119 కరణాలవీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 23-4-88 నుండి 8-6-89 తేది వరకు గల విడిపించని పద్దులు 16-1-119 కరణాల వీధిలో 15-10-90 తేది మధ్యాహ్నం 4 గంటల నుండి బహిరంగముగా వేలము జరుపబడును.

[5] మెస్సర్స్ నందా అండ్ కో పాన్ బ్రోకర్స్ పి.బి.యల్. నెం189రు, 193 బజారువీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 20-2-87 నుండి 31-3-89 తేది వరకు గల విడిపించని పద్దులు 2-11-90 తేది ఉదయం 10 గంటల నుండి 193 బజారు వీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

[6] మెస్సర్స్ కామధేను అండ్ కో పాన్ బ్రోకర్స్ పి.బి.యల్. నెం60రు. 8/71 బజారు వీధి, తిరుపతి వారి తాలూకు కాల పరిమితి గడిచినప్పటికి 2-1-89 నుండి 26-6-89 తేది వరకు గల విడిపించని పద్దులు 6-11-90 తేది ఉదయం 10 గంటల నుండి 8/71 బజారు వీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

[7] యం. పొగల్‌మాల్ పాన్ బ్రోకర్స్ పి.బి.యల్. నెం50రు,8/184 బజారు వీధి, తిరుపతి వారి తాలూకు కాల పరిమితి గడిచినప్పటికి 5-1-89 నుండి 28-6-89 తేదివరకు గల విడిపించని పద్దులు 7-11-90 తేది ఉదయం 10 గంటల నుండి 8/184 బజారు వీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

[8] జె. నర్సింగ్‌లాల్‌శర్మ పాన్ బ్రోకర్స్ పి.బి.యల్. నెం145రు, 201 బజారువీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 1-4-89 నుండి 31-7-89 తేదీ వరకు గల విడిపించని పద్దులు 9-11-90 తేది ఉదయం 10 గంటల నుండి 201 బజారు వీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

కె.వి. రామకృష్ణారావు,
ప్రభుత్వము నియమించిన వేలముదారు
11/268 నంతపేట, నెల్లూరు.

పాక్ ఎన్నికలపై నిఘా

ఐ.రా. సమితి, అక్టోబరు 3: అక్టోబరు 24న పాకిస్తాన్‌లో జరుగనలసిన ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా నిర్వహింపబడటంలో, తోడ్పడటానికి, ఐక్యరాజ్య సమితి ఒక ప్రత్యేక సమన్వయకర్తను లేదా స్పెషల్ కో-ఆర్డినేటర్‌ను ఏర్పాటు చేయాలని, అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ సోమవారం ప్రతిపాదించారు.

సమితి సర్వప్రతినిధిసభ 45వ వార్షిక సమావేశంలో శ్రీ బుష్ ప్రసంగిస్తూ "స్వేచ్ఛాయుత ఎన్నికలు", "ప్రజాస్వామిక ప్రభుత్వ పునాది", అని అభిభాషించారు.

నికరాగువా, నమీబియాలలో వలె అటువంటి ఎన్నికలు నాటకీయపద్ధతిలో అద్భుత విజయాలను సాధించగలవు, అని అమెరికా అధ్యక్షుడు వక్కాణించారు.

అటువంటి కృషి ప్రయత్నాలలో, సమితి పాత్రను రూపొందించవలసిన తరుణం వచ్చింది అని ఆయన చెప్పారు

"అందుకని, ఈనాడు ఎన్నికల నిర్వహణకు సహాయం అందించే నిమిత్తం "ఒక స్పెషల్ కో-ఆర్డినేటర్"ను ఐ.రా. సమితి ఏర్పాటు చెయ్యాలని నేను ప్రతిపాదిస్తున్నాను", అన్నారు శ్రీ బుష్.

బుష్ ప్రతిపాదన

అణుకార్యక్రమంపై సహాయం అవుదల

అణ్వాయుధాలకార్యక్రమాన్ని మందగించేట్లు చేస్తున్నామనే కొత్తహామీలను పాకిస్తాన్ నుంచి పొందేదాకా, పాకిస్తాన్‌కు సహాయం అపివేయుటకు, అమెరికా నిర్ణయించిందని, న్యూయార్క్ టైమ్స్ సోమవారం, బుష్ ప్రభుత్వపు అధికారులను ఉదాహరిస్తూ తెలియజేసింది.

ఈ విషయమైన ఆందోళనల గురించి పాకిస్తానీ ప్రభుత్వంతోను, పాక్ అణ్వాయుధ కార్యక్రమాన్ని గురించి సందేహాలను వ్యక్తం చేసిన అమెరికన్ కాంగ్రెసు సభ్యులతోను, అమెరికా ప్రభుత్వ అధికార్లు చర్చించటం సాధ్యం అయ్యేదాకా, పాక్‌కు సహాయం జాగు చేయబడుతుందని అధికార్లు వివరించారు.

ప్రజలకు సౌకర్యాల కల్పనలో విఫలమైన కౌన్సిల్

అనంతపురం, అక్టోబర్ 3: ప్రజల గోళ్ళూడగొట్టి పన్నులు వసూలుచేస్తున్న మున్సిపాల్టీ వారికి సౌకర్యాలు కల్పించటం విఫలమైందనీ, కనీసం వీధి దీపాలు కూడా లేకుండా ప్రజలు చీకట్లో మగ్గిపోతున్నారని ఆరోపిస్తూ ఇందుకు నిరసనగా బిజెపి సభ్యులు, తెలుగుదేశం సభ్యులు పురపాలకసంఘ సమావేశం నుంచి వాకౌట్ చేశారు. సమావేశానికి మున్సిపల్ అధ్యక్షుడు శ్రీ ఎ.నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. వైర్మన్ వీధి దీపాల విషయంలో అత్యవసర సమావేశం ఏర్పాటుచేయుమని అధికారులను ఆదేశించినా వారు సమావేశం ఎందుకు ఏర్పాటుచేయలేదని బిజెపి పక్ష నాయకుడు పుండరీకాక్ష రెడ్డి, తెలుగుదేశంపక్ష నాయకుడు వైపుల్లా ప్రశ్నించారు.

పట్టణంలో పరిశుభ్రత పూర్తిగా క్షీణించి పోయిందనీ, పందుల బెడద ఎక్కువగా వుందనీ కౌన్సిలర్ శ్రీ నారాయణస్వామి పేర్కొన్నారు. పారిశుద్ధం విషయమై ఎన్ని సమావేశాల్లో గొడవ చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని అయన తెలిపారు.

కంపోస్టు ఎరువును ప్రైవేటు వ్యక్తులు తీసుకుపోతున్నారనీ, వారికి ఎవరు అనుమతి ఇచ్చారనీ శ్రీ నారాయణస్వామి ప్రశ్నించారు. ఎవరి అనుమతి లేకుండానే దొంగతనంగా వారు తీసుకుపోతున్నట్లు తెలిసిందనీ, వారిమీద చర్యలు తీసుకుంటామనీ వైర్మన్ పేర్కొన్నారు.

కౌన్సిల్ సభ్యుల సూచనలను అధికారులు శ్రద్ధగా అమలుజరపాలనీ, సభ్యులను నిర్లక్ష్యం చేయడం తగదనీ సమావేశానికి హాజరైన పార్లమెంట్ సభ్యుడు శ్రీ అనంతవెంకటరెడ్డి సూచించారు.

శానిటరీ ఇన్స్పెక్టర్ దసరామామూలు పేరిట వ్యాపారస్తుల్ని బెదిరించి లంచాలు వసూలు చేశాడనీ తతనిమీద ఎలాంటి చర్యలు తీసుకున్నారని శ్రీ పుండరీకాక్ష రెడ్డి ప్రశ్నించగా, అతనిని వేరే శాఖకు బదిలీచేసినట్లు వైర్మన్ జవాబు ఇచ్చారు. లంచాలుతిన్న ఆ అధికారిని మరో శాఖకు బదిలీ చేస్తే సమస్య పరిష్కారం కాదనీ, అతనిని సస్పెండ్ చేయాలని సభ్యులందరూ ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

ప్రజలు కిరోసిన్ దొరకక ఇబ్బంది పడుతున్నారనీ, కిరోసిన్ సరఫరా సక్రమంగా చేయవలసినదిగా జాయింట్ కలెక్టర్‌ని కోరుతూ తీర్మానాన్ని ఆమోదించారు. అలాగే ఇటీవల జరిగిన 'దాదార్ ఎక్స్‌ప్రెస్' దారుణాన్ని సినిమా తీయడాన్ని ఖండిస్తూ మరో తీర్మానాన్ని ఆమోదించారు.

500రూపాయల స్టాంపులకై విజ్ఞప్తి

తాడిపత్రి, అక్టోబరు 3: అనంతపురం జిల్లాలో 500 రూపాయలు నాన్ జ్యుడిషియల్ స్టాంపులు అయిపోయినా అధికారులు ఎలాంటి చర్య తీసుకోలేదని రాష్ట్ర స్టాంపు వెండర్ల సంఘం అధ్యక్షులు శ్రీ వై.రామప్రసాద్‌నాయుడు ఆవేదన వ్యక్తపరిచారు.

500 రూపాయలు, 200 రూపాయలు స్టాంపులు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆయన తెలియచేశారు.

'సిబ్బందిపనిచేయకపోవటం మున్సిపాలిటీకేచేటు'

మల్కాజిగిరి, అక్టోబర్ 3: మున్సిపల్ పరిధిలోని ప్రజాప్రతీకం సమస్యలు తీరే విధంగా సిబ్బంది పనిచేయకపోవటం అది మనకే సిగ్గుచేటనీ, పని చేయనివారిపైన కఠినచర్యలు తీసుకోవాలనీ, అంతకే వాళ్ళు పనిచేయకపోతే మున్సిపాలిటీలో "వాళ్ళనైనా పొమ్మనండి లేదా మనమైనా మన అసమర్థతను అంగీకరించి వెళ్ళిపోదాం!..." అంటూ వైర్మన్ శ్రీ జి.సూర్యనారాయణరెడ్డి అధికారు లనుద్దేశించి తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేశారు.

సెప్టెంబర్ 25వ తేదీన జరిగిన కౌన్సిల్ సర్వసభ్యసమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ సూర్యనారాయణరెడ్డి పలువురు కౌన్సిలర్లు సిబ్బంది పనిచేయటంలేదని ఆరోపణ చేసిన సందర్భంగా ఆయన పైవిధంగా సిబ్బందిని హెచ్చరించారు.

వివిధ ప్రాంతాలలోని ప్రజాసంక్షేమాభివృద్ధి పథకాల అమలుకు సంబంధించిన పథకాల అమలుకు సంబంధించిన 122 అంశాలతో రూ. 36 ఇక్షలు వ్యయం కాగలిగిన పథకాలు, కాంట్రాక్టు పనుల కేటాయింపులు, వివిధ వస్తువుల కొనుగోలుకు సంబంధించిన విషయాలతోకూడిన ఎజెండాను కౌన్సిల్‌కి అందజేశారు. దానితోపాటు ఆగస్టు 1వ తేదీనాటికి మున్సిపాలిటీకున్న అదాయ వ్యయాల నిర్ధారణ పట్టికను కౌన్సిలర్లకు అందజేయటం జరిగింది.

గత 3 సంవత్సరాల నుండి ఎజెండాలను అర్ధరాత్రి ఇండ్లకు పంపుతున్నారని తెలుగుదేశం కౌన్సిలర్ శ్రీ అయ్యన్న ఆరోపించగా దానికి పలువురు కౌన్సిలర్లు మద్దతుగా విమర్శించారు. దానికి జవాబుగా నిబంధనలకు అనుగుణంగా నియమితకాలంలోనే తాము ఎజెండాను అందజేస్తున్నామని వైర్మన్ జవాబు చెప్పారు. జరిగిన లోపాలను సవరించి, తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ శ్రీ సత్యనారాయణ కౌన్సిల్‌కు హామీ ఇచ్చారు.

కౌన్సిలర్లు నిరుపయోగమైన చర్చలతో కాలయాపన చేస్తున్నారనీ, సభా కార్యక్రమాలను ముందుగా చర్చించి, ప్రజాపనులవట్లు అసక్తి చూపించి ఆమోదించటానికి ప్రయత్నించాలనీ, ఎజెండాకు ముందుగా కౌన్సిలర్లు లేవనెత్తిన చర్చలు దృష్టిలో పెట్టుకొని వైర్మన్ శ్రీ జి. సూర్యనారాయణరెడ్డి కోరారు.

పట్టణ ప్రజలను రూ.1 కోటి రూపాయలను దోచుకున్న "రామ్‌నివాస్" వ్యాపారసంస్థపైన తీవ్రంగా చర్చించాలని సి.పి.ఐ. కౌన్సిలర్లు శ్రీ నర్సింగరావు, శ్రీ వెంకటేశ్వరరావు అడిగారు. దానికి పలువురు కౌన్సిలర్లు మద్దతును తెలియజేశారు. రామ్‌నివాస్‌కి లైసెన్సు ఇవ్వటాన్ని, దానిని వైర్మన్ ప్రారంభోత్సవం చేయటాన్ని కౌన్సిలర్లు విమర్శించారు. దానికి జవాబుగా వైర్మన్‌గా తాను, తనను కోరిన ప్రతివారికి ఏదో ఒక కార్యక్రమానికి హాజరవ్వవలసి ఉంటుందనీ, అంతమాత్రాన తాను దోపిడీ చేస్తారని ఎలా ఊహించగలమనీ, అందునా మన కౌన్సిలర్లలో కొందరు వేలాది రూపాయలు రామ్‌నివాస్‌కి చెల్లించగా ఒకరిద్దరు కౌన్సిలర్లువాళ్ళని బెదిరించారు. రూ.25 వేల లంచం అడిగినట్లు పోలీసు అధికారులే చెప్పారనీ, వాటన్నింటికీ తాము బాధ్యులంకామని ఆయన స్పష్టం చేశారు. ఇచ్చిన ఎజెండాలు చదవటానికి వనికిరాకుండా ఉన్నాయని బి.జె.పి. కౌన్సిలర్ శ్రీమతి ప్రభావతి అన్నారు.

రామ్‌నివాస్‌కి లైసెన్సు ఇచ్చినది కేవలం నిబంధనలమేరకేనని, హామీలు చెసిన మోసానికి మున్సిపల్ అధికారులు, లేదా సిబ్బందికి ఏమాత్రం బాధ్యతలేదని కమిషనర్ చెప్పారు. ప్రాపర్టీ టాక్సు చెల్లించినా అవి పుస్తకాలలో ఎక్కటం లేదని శ్రీ ఎమ్.ఆర్.మల్లేష్ మాచించారు.

విద్యుత్‌దీపాల నిర్వహణ మున్సిపాలిటీలో సమర్థవంతంగా జరుగటంలేదని పలువురు కౌన్సిలర్లు తీవ్రమైన అందోళన వ్యక్తం చేశారు. 3 బ్యాచ్‌లుగా ఉన్న సిబ్బందిని కేటాయించి, రొటేషన్ పద్ధతి ద్వారా వీధిలైట్లు ఏర్పాటు జరుగుతున్నదనీ, తగిన సిబ్బందిలేని కారణంగా జాప్యం జరుగుతున్నదని వైర్మన్ వివరించారు.

ఉదయం 11 గంటల నుండి సాయంకాలం 6 గంటలకుపైగా సాగిన చర్చలో కౌన్సిలర్లు శ్రీ అయ్యన్న, శ్రీ నర్సింగరావు, శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ బాలలింగం, శ్రీమతి ప్రభావతి, శ్రీమతి శ్యామలాదేవి, శ్రీ కుమారస్వామి, శ్రీ మధులేటి, శ్రీ ఎమ్.ఆర్. మల్లేష్, శ్రీ గోపాలకృష్ణ, శ్రీనివాసరెడ్డి, శ్రీ శంకర్ శ్రీ చంద్రయ్య, శ్రీ నర్సింగరావ్(కాం)లు వివిధ అంశాల మీద సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఎజెండా అంశాలను ఆమోదించారు.(కం)

మల్కాజిగిరి చైర్మన్

400 మీటర్ల అల్యూమినియంవైరు స్వాధీనం

ఉరవకొండ, అక్టోబరు 3: అనంతపురం జిల్లా ఉరవకొండలో గత మంగళవారం బోయనరసింహులు అనే వ్యక్తినుండి 1,600 రూపాయల విలువచేసే 400 మీటర్ల పొడవుగల అల్యూమినియం వైరును ఉరవకొండ పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. ముద్దాయిని అరెస్టుచేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్.ఐ. శ్రీ సుబ్బారావు తెలిపారు.

మట్కా ఆడుతున్న నాగరాజును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ ఎం.వి.రమణానాయుడు ముద్దాయికి వంద రూపాయలు జరినామా విధించారని ఎస్.ఐ. శ్రీ సుబ్బారావు తెలిపారు.

మురికివాడకి 'అడ్డుగోడ'

అనంతపురం, అక్టోబర్ 3: సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ సమీపంలోని బంజరు భూమిలో కొంతమంది పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు. పురపాలకసంఘం 2 సంవత్సరాలక్రితం అక్కడి ప్రజలకు బోరింగ్, స్త్రీల మరుగుదొడ్డి నిర్మాణం, వీధి దీపాలు ఏర్పాటు చేసి కొన్ని సౌకర్యాలు కల్పించింది.

ఇటీవల ఆ మురికివాడ ఎదురుగా వున్న స్థలాన్ని కొందరు వ్యక్తులు కొనుగోలు చేసి ఈ వాడ ప్రజలు పోవటానికి వీలులేకుండా పెద్ద అడ్డుగోడ నిర్మించారు. ఈ అడ్డుగోడవలన ఆ కాలనీలోని దాదాపు 800 మంది ప్రజలకు మరుగుదొడ్డికి వెళ్ళటానికి ఇబ్బందిగా వుందని కౌన్సిలర్ శ్రీ నాగభూషణం, ప్రజలు మున్సిపాలిటీకి వినతిపత్రం సమర్పించారు. అయినా పట్టణ ప్రణాళిక శాఖ అధికారి ఆ స్థల యజమానితో లాలూచీపడి గోడ విషయమై ఎలాంటి చర్య తీసుకోవటంలేదని ప్రజలు ఆరోపించారు.

ప్రజలు నడవటానికి కనీసం 10 అడుగుల స్థలం వదలాలనీ, మరుగుదొడ్డి నిర్మాణానికి పూర్వం అక్కడ గుడిసె వేసుకున్న పేదకు కాలనీలో స్థలం కేటాయించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

సీకో-ఎపిసాన్ భారతీయకంపెనీ

మద్రాసు, అక్టోబర్ 3: దక్షిణకొరియా, తైవాన్‌లకంటే భారతదేశంలోనే అధికంగా పెట్టుబడులు పెట్టడానికి జపాన్ కంపెనీలు మొగ్గుచూపాయి. ఆదేశాల్లో పెరిగిన ఉత్పత్తి వ్యయం, శ్రామిక వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని, భారతదేశంలో అతి తక్కువగా లభ్యమవుతున్న శ్రామికవ్యయం వలన ఈ దేశాన్ని ఎంపిక చేసుకున్నారు.

జపాన్ దేశానికి చెందిన సీకో గడియారాల ఉత్పత్తి సంస్థ భారతప్రతినిధి శ్రీ మాధవనారాయణ్ పత్రికలవారితో మాట్లాడుతూ సీకో గడియారాలు, సాంకేతిక సమాచారానికి సంబంధించి రెండు భారత కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించారు.

సీకో కంపెనీ వాణిజ్య అవసరాలకు ఇక్కడ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నది. ఇంకా 10 జపాన్ కంపెనీలు మన దేశంలో కార్యాలయాన్ని స్థాపించటానికి సిద్ధంగా ఉన్నాయి.

ఇక్కడ నెలకొల్పుతున్న సీకో కార్యాలయంలో మొత్తం భారతీయుల్నే ఉద్యోగాల్లో నియమిస్తారు. సీకో కంపెనీల చరిత్రలోనే విదేశీయులకే ప్రాంతీయ కార్యాలయాల్ని నిర్వహణా బాధ్యతలను అప్పగించటం మొట్టమొదట ఈ కంపెనీలోనే ప్రారంభమవుతుంది.

సం

సింగరేణికిసలహా

అవగాహనతోఒప్పందం కుదుర్చుకోండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 3:

సింగరేణి కాలరీస్‌లో కార్మికులు జరుపుతున్న సమ్మెను విరమింపజేయడానికి అన్ని కార్మికసంఘాలతోనూ ఈ సంస్థ యాజమాన్యం చర్చలు జరిపి సామరస్యపూర్వకమైన అవగాహనతో కార్మికుల డిమాండ్ల విషయంలో ఒప్పందం కుదుర్చుకోవాలని మాజీ కార్మిక, ఉపాధి శాఖ మంత్రి శ్రీ బి.జనార్దన్, తెలుగునాడు ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ నాయకుడు శ్రీ ఎం.మల్లేశ్ ఈ సంస్థయాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.

కార్మికులు తమ డిమాండ్ల పరిష్కారంకోసం సమ్మెను సాకుగా తీసుకొని యాజమాన్యం లాకౌట్‌ను ప్రకటించే అవకాశం ఉన్నదని వారు ఆరోపించారు. తెలుగుదేశం లెజిస్లేచర్ పార్టీ కార్యాలయంలో గురువారంనాడు వారు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ సింగరేణి కాలరీస్‌లో యాజమాన్యం అనుసరిస్తున్న అవినీతి కార్యకలాపాలవల్లనే సమ్మెలు వస్తున్నాయి తప్ప కార్మికులవల్ల కాదని అన్నారు.

గత 26 రోజులనుంచి సింగరేణి కార్మికులు జరుపుతున్న సమ్మెవల్ల ఈ సంస్థకు 175 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని, మరో 40 కోట్లు నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్‌కు, 4 కోట్లు ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీకి నష్టం వచ్చిందని వారు తెలిపారు. సింగరేణి కాలరీస్‌లో 2 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని, 26 రోజులనుంచి లక్షమంది కి పైగా కార్మికులు సమ్మె చేస్తున్నారని వారు వివరించారు.

గుర్తింపు పొందిన కార్మికసంఘాలైన ఐ.ఎన్.టి.యు.సి, ఎ.ఐ.టి.యు.సి, సంఘాలు సింగరేణి యాజమాన్యంతో కుమ్మక్కై ఒక అవగాహనతో కార్మికులకు అన్యాయం చేయాలని ప్రయత్నిస్తున్నాయని, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసేవిధంగా ఒప్పందం చేసుకోకూడదని వారు అన్నారు.

అన్ని ప్రాంతాలలో గల బొగ్గు గనుల కార్మికుల విషయంలో యాజమాన్యం ఒకేవిధమైన విధానాన్ని అమలుచేయాలని కార్మికులకు గృహవసతి, వైద్య, మంచినీటి సౌకర్యాలను కల్పించాలని వారు కోరారు.

మళ్ళీధర్నాచేస్తా: మింజుల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 2:

వర్సింగారెడ్డి తనను వివాహం చేసుకోవాలని కోరుతూ వరంగల్‌లో డాక్టర్ కల్పనాదేవి ఇంటిముందు మళ్లీ ధర్నా చేస్తానని కుమారి మింజుల పౌరులకు తెలిపారు. వరంగల్ పట్టణ డి.ఎస్.పి, శ్రీ నరసింహారావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ భూపతిరెడ్డి డాక్టర్ కల్పనతో కుమ్మక్కై తనను బలవంతంగా తరలించి హైదరాబాద్‌కు తీసుకొని వచ్చారని నేడు గాంధీభవన్‌లో ఆమె విలేఖరులకు చెప్పారు.

సెప్టెంబర్ 8వ తేదీనుంచి తాను డాక్టర్ కల్పనాదేవి ఇంటిముందు ధర్నా ప్రారంభించానని వరంగల్ పట్టణ ప్రజలు అన్ని రాజకీయపార్టీల నాయకులు తనను బలపరిచారని చెప్పారు. అయితే పోలీసు అధికారులు శ్రీ భూపతిరెడ్డి, శ్రీ నరసింహరాజు కల్పనాదేవితో కుమ్మక్కై ఈ నెల 2వ తేదీ అర్ధరాత్రిన తెల్ల.డి.పో. ఇంటికి తీసుకొని వెళతామని చెప్పి హైదరాబాద్‌కు తీసుకువచ్చారని అన్నారు. మళ్ళీ వరంగల్‌కు వస్తే రెస్క్యూహోంలో పడవేస్తామని భూపతిరెడ్డి బెదిరించారని అన్నారు.

పోలీసులు బెదిరించడంవల్ల ఈ నెల 27వతేదీన తనకు టెంట్ ఇచ్చినవారు తిరిగి తీసుకొనిపోయారని ఐదు రోజుల పాటు వర్షంలో తడుస్తూ గడిపానని చెప్పారు. తన ధర్నావల్ల శాంతిభద్రతలకు భంగమని చెప్పి ఆర్.డి.వో.తో ఖాళీ చేయించే ఉత్తర్వులు ఇప్పించారని, అయితే ఆర్.డి.వో.ను కలుసుకుని తాను చెప్పిన తర్వాత ఉండడానికి ఆయన అంగీకరించారని తెలిపారు.

అప్పటినుంచి ప్రజలను తన టెంట్ వద్దకు రానివ్వలేదని అయినా పోలీసులు 2వ తేదీ రాత్రి 2.30 గంటలకు వచ్చి వెళ్ళిపోవాలని కోరారని చెప్పారు. ఆర్. డి.వో. దగ్గరకు తీసుకెళితే తాను మాట్లాడుతానని చెబితే అలాగే అని జీప్‌లో ఎక్కించుకొని హైదరాబాద్‌లో తమ తల్లిదండ్రులవద్ద దింపి వెళ్ళారని తెలిపారు. పోలీసుల కక్షసాధింపు గురించి పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ హనుమంతరావుకు ఫిర్యాదుచేశానని పోలీసు డైరెక్టర్ జనరల్‌ను కూడా కలిసి వివరిస్తానని చెప్పారు. ఒక ప్రశ్నకు సమాధానంగా వర్సింగారెడ్డిని పెళ్లిచేసుకోవాలనేది మొదటినుంచి తమ ఉద్దేశ్యమని చెప్పారు. తనను బలపరచిన కొన్ని సంస్థల అభిమతం మేరకు అతడిని శిక్షించాలని లోగడ తాను కోరానని వివరించారు.

జాప్యంతగదు

(1వ పేజీ తరువాయి)

స్కాలర్‌షిప్‌లు లేదా స్వయం ఉపాధికి డీలర్‌షిప్‌లకు-ఋణనదుపాయంలేదా కేంద్రప్రభుత్వం, దాని అధీనంలో 225 ప్రభుత్వరంగసంస్థలు ప్రతియేటాఅందించే శిక్షణ, పనిచే సంబంధిత పరిమిత వాక్కులు లేదా ఏజెన్సీలను అందించడం అనే మూడు ప్రత్యామ్నాయాలను వారికి ప్రతిపాదిస్తాం. దీనివల్ల సమాజంలో అవిసీతి బంధుప్రీతిఅనుకూడా చాలావరకు నిర్మూలించవచ్చు." అని ప్రధాని శ్రీ సింగ్ వివరించారు.

ఈ సమయంలో ఉద్యోగాల రిజర్వేషన్ వంటి నిర్ణయం ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించగా గత 40 ఏళ్ళుగా దేశాభివృద్ధి వ్యవస్థలో గ్రామీణ ప్రాంతాలనుండి వచ్చిన అత్యధిక సంఖ్యాలకు ప్రవేశం లేకుండా పోతోందని ఆయన అన్నారు. చిన్న చిన్న పట్టణాలవారికి కూడా అవకాశం లేకుండా వుందని ఆయన చెప్పారు. మంచి పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు పెద్ద పెద్దనగరాల్లోనే ఉన్నాయని, వాటిలో ప్రవేశించిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధిస్తున్నారని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలవారు పట్టణప్రాంతాలవారితో పోటీ పడలేకపోతున్నారని ఆయన అన్నారు. కేంద్రప్రభుత్వం ఉన్నతవిద్యకు అందించే రూ. 3,500 కోట్ల సబ్సిడీతో నూతన కళాశాల భవనాలు నిర్మించడానికిగాని, ఉన్నవాటిని విస్తరించడానికిగాని అవకాశం ఉండడంలేదని ఆయన అన్నారు.

ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించడంవల్ల దేశజనాభాలో సగానికి కష్టపడి పనిచేస్తే భారతదేశ అధికారంలో వారి వంతు పాత్రకు పోటీ లభిస్తోందని ప్రధాని అన్నారు. "వారికోసం ఎవరో నిర్ణయాలు చేయడం కాకుండా ఆ చేయడంలో తమకుతామే పాత్రవహించడం సాధ్యమవుతుంది" అని శ్రీ సింగ్ అన్నారు.

"ఇవే ఇబ్బందులుపాలౌతున్న అగ్రవర్ణాల విద్యార్థులుకూడా గ్రామీణ ప్రాంతాలలో ఉన్నారు. వారికి ఎందుకు రిజర్వేషన్లు కల్పించడంలేదు?' అని ప్రశ్నించగా అందుకే తాను అదనంగా 5 నుండి 10 శాతం రిజర్వేషన్లు ప్రతిపాదించానని ప్రధాని చెప్పారు. 'ప్రతిభ,ఆర్థిక బలహీనతల ప్రాతిపదికలపై ఉద్యోగం లేదా ఆదాయ అవకాశాలు కల్పించడానికి పథకాలు రూపొందిస్తున్నాం. దాని వల్ల చిన్నతంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి' అని." ఆయన వివరించారు.

"అయితే ఒక విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. మనసమాజంలో వెనుకబడిన వారికి మరో అసౌకర్యం ఉంది. ప్రస్తుత తరంలో కొద్దిమందికిమాత్రమే విద్యార్జనా సంప్రదాయం ఉంది.తల్లిదండ్రులకు కళాశాలాభ్యాసంలేని లేదా సమాన విద్యలేని వారిపై వీరికి ఆధిక్యత లభిస్తోంది. ఈ ప్రాతిపదికమీద సాంఘికంగా, విద్యావిషయకంగా, వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వక తప్పదు. " అని ప్రధాని శ్రీ విశ్వనాథప్రతాప్‌సింగ్ స్పష్టం చేశారు.

మతకలహాల్లో ఎరోఅయిదుగురుమృతి

లక్నో, అక్టోబర్ 3:

ఉత్తరప్రదేశ్‌లోని గొండా జిల్లాలో లలేన మతకలహాల్లో అయిదుగురు వ్యక్తులు చనిపోయారు. జిల్లాలోని అనేక సీమీణ ప్రాంతాలలో హింసాసంఘటనలు చెలరేగాయి. దీంతో ఇప్పటికి 24 మంది మృతి చెందారు. చిత్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని తిల్వన్‌పూర్వలో జరిగిన తాజా హింసాసంఘటనల్లో యిదుగురు చనిపోయినట్లు అధికారికం సమాచారం అందింది.

గొండాకు 25 కి.మీ. దూరంలోని కొలానెగంజ్‌లో గత నాలుగు రోజులుగా ఘర్షణ అమలులో వుంది.

హింసంఘటనల్ని ఆపేందుకు పారామిలటరీ రిజర్వ్ పోలీసు దళాలను ఆయా ప్రాంతాలకు తరలించారు.

హింస పాల్పడిన 415 మందిని అరెస్టుచేశారు.

ఇంటర్‌పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ ఇంటర్మీడియట్ బోర్డు ఎదుట ప్రదర్శన నిర్వహిస్తున్న రిజర్వేషన్ వ్యతిరేక విద్యార్థులు

సుప్రీంకోర్టు'స్టే'కు నిరసనగా10నబంద్

హైదరాబాద్, అక్టోబర్ 3:

మండల్‌కమిషన్ సిఫారసుల అమలును నిలుపుదలచేస్తూ సుప్రీంకోర్టు స్టే ఇవ్వడాన్ని పీవుల్స్‌వార్ ఒక ప్రకటనలో ఖండించింది. ఈ స్టేకు నిరసనగా అక్టోబర్ 10వ తేదీ రాత్రి వ్యాప్త బంద్‌కు పిలుపు ఇస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి గణపతి పేరుతో ఒక ప్రకటన విడుదలైంది.

అగ్రకులాలలోని సంపన్నులు నడుపుతున్న రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమానికి సుప్రీం కోర్టు తలఒగ్గడం న్యాయవ్యవస్థలోని నిష్పాక్షికత నేతి బీరకాయలోని నెయ్యేనని ఆయన అభివర్ణించారు. రాజకీయ పార్టీలు ఒక పథకం ప్రకారం రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంలోని మాఫియా గ్యాంగులను, రౌడీలను దించి దేశంలో హింసాకాండనూ, భీభత్సాన్ని సృష్టించాయని ఆయన విమర్శించారు.

తమ చేతులలోని ప్రచార యంత్రాంగాన్ని ఉపయోగించి దేశంలోని విద్యార్థి యువజనులలో రిజర్వేషన్ల పట్ల భయాందోళనలు సృష్టించి మాస్ హిస్టీరియాకు పురిగొల్పారని గణపతి పేర్కొన్నారు.

ఈ సంఘటనలు కారణంగాచూసి సుప్రీం కోర్టు స్టే ఉత్తర్వులు ఇచ్చిందనీ, మండల్ కమిషన్ సిఫారసులను బుట్టదాఖలా చేసేందుకు ఇది నాందీ వాచకమని తమ పార్టీ పరిగణిస్తున్నట్లు ఆయన తెలిపారు.

పీడిత ప్రజలందరూ రిజర్వేషన్ల పరిరక్షణకు ఆందోళనకు ఉద్యుక్తం కావలసినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు. సుప్రీం కోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులకు నిరసనగా రిజర్వేషన్ల పరిరక్షణకోసం అక్టోబర్ 10వ తేదీ ఆంధ్రప్రదేశ్ బంద్‌ను విజయవంతం చేయవలసినదిగా ఆయన కోరారు.

రాకెట్‌దాడిలో 25మందిమృతి

ఇస్లామాబాద్, అక్టోబర్ 3:

అఫ్ఘన్ రాజధాని ఇస్లామాబాద్‌లో మంగళవారం రాకెట్ దాడిలో 25 మంది మరణించారు. 22 మంది గాయపడ్డారు. ఈ రాకెట్‌దాడి ఎవరు జరిపారన్నది ఖచ్చితంగా తెలియలేదు. అయితే అమెరికా మద్దతుగల గెరిల్లాలే ఈ దాడికి పూనుకుని వుంటారని కాబూల్ రేడియో ఆరోపించింది.

ఢిల్లీ పాఠశాలల మూసివేత

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:

రాజధానిలో అక్టోబర్ 5, 6 తేదీలలో అన్ని పాఠశాలలను మూసి ఉంచుతున్నట్లు ఢిల్లీ నుంచి ప్రతినిధి ఒకరు తెలిపారు. నగరంలో శాంతిభద్రతలను సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. అక్టోబర్ 4 వరకు పాఠశాలలన్నింటినీ మూసి ఉంచాలని ఇంతకుముందు నిర్ణయించారు. ఎయిడెడ్ స్కూళ్ళు, ఎయిడెడ్ కాని పాఠశాలలు, పారామిక శిక్షణా సంస్థలు(ఐ.టి.ఐ), పాలిటెక్నిక్‌లు శుక్ర, శనివారాలు మూసి వుంటాయి. శాంతిభద్రతల పరిస్థితిని మరోసారి సమీక్షించిన అనంతరం అక్టోబర్ 8వ తేదీన పాఠశాలలను తెరిపించవచ్చునని ఆయన చెప్పారు.

తాడిపత్రి, అక్టోబరు 3:

అనంత గ్రామీణ బ్యాంకులో పని చేస్తున్న సిబ్బందికి జస్టిస్ ఓబుళరెడ్డి అవార్డును ఇంతవరకు అమలుజరుపలేదని బ్యాంక్ సిబ్బంది, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ జి.రంగనాథరెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు.

ఈరావణకాష్ఠంయిలాగే

(1వ పేజీ తరువాయి)

రైంది. రిజర్వేషన్లను అమలు జరిపితే రిజర్వేషన్ వ్యతిరేకుల ఆందోళన అధికంకావచ్చు. అమలు జరిపే ప్రకటనను ఉపసంహరిస్తే, కొత్తగా చిగురించిన ఆశలు అడియాసలు కావటంతో ఒ.బి.సి.లు ప్రత్యాందోళన ప్రారంభించవచ్చు. ముందుచూస్తేనుయ్యి, వెనుక చూస్తే గొయ్యి అన్న స్థితిలో పడ్డ ప్రధానికి సుప్రీంకోర్టు ఉత్తర్వు నిజంగా ఒక వరప్రసాదం. ఈ ఉత్తర్వువల్ల అభించిన విరామాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థి నాయకులతోనూ, అన్ని రాజకీయపక్షాలతోనూ అందరికీ ఆమోదయోగ్యమైన పద్ధతిలో రిజర్వేషన్లను అమలు జరుపటం ఎలా. నిజమైన పేదల సమున్నతరణకు తీసుకోవలసిన చర్యలు ఏమిటి అన్న విషయంలో చర్చలు ప్రారంభించటానికి ప్రధాని పూనికవహిస్తే బాగుండేది. కాని ఆయన అవని చేయలేదు. అలా చేస్తే ఒ.బి.సి ఓట్లు పోతాయేమో నన్న భయం. ప్రధాని చిత్తశుద్ధి శంకించరానిదనీ, కోర్టు అడ్డుపడటంవల్ల ఏమీ చేయలేకపోయారనీ ఒ.బి.సి.లు అనుకోవాలని ఆయన అభిప్రాయం. అదే సమయంలో రిజర్వేషన్ ఉత్తర్వుల అమలును కోర్టు నిలుపు చేసింది కాబట్టి రిజర్వేషన్ వ్యతిరేకులు తమ ఆశయం సిద్ధించినందుకు సంతోషించి ఉద్యమంవిరమించాలని ప్రధాని ఆకాంక్ష. ఈ ద్వంద్వనీతి ఫలితమే మహాత్ముని జన్మదినంనాడు ఢిల్లీలో జరిగిన దౌర్జన్యకాండ, కాల్పులు, మరణాలు.

ప్రధానికి చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్ల అమలుపై సుప్రీంకోర్టు ఇచ్చిన స్టేకు ఆస్కారంలేని పద్ధతిలో ఉత్తర్వులను రూపొందించటం ఎలా అన్న విషయంపై ఆయన తక్షణం చర్చలు ప్రారంభించి వుండివారు. అలా చేసివుంటే పరిస్థితి ఇంత విషమించేదికాదు.

బోఫోర్స్‌లో శ్రీ తికాయత్ చేసిన ప్రసంగం రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం విద్యార్థులు చేయిదాటిపోయిందన్న విషయానికి నిదర్శనం. విద్యార్థులను అనవసరంగా ఆత్మహత్యలు, ఆత్మాహుతులు చేసుకోవద్దనీ, చావదలుచుకున్నవారు ఏదో ఒకటి చేసి చావాలనీ ఆయన పిలుపు ఇచ్చారు. ఎం.పి.లకు, ఎం.ఎల్.ఎ.లకు నిప్పుపెట్టాలని ఉద్బోధించారు. స్వాతంత్ర్యోద్యమ సమరం చివరిరోజుల్లో గాంధీజీ "డూ ఆర్ డై" అన్న పిలుపు ఇచ్చారు. అప్పటి పరిస్థితులువేరు. అప్పటిపాలకులువేరు.అప్పటి లక్ష్యాలు వేరు. ఆ పిలుపుకు అర్థమేవేరు. స్వతంత్ర భారతదేశంలో శ్రీ తికాయత్ ఇచ్చిన పిలుపు అంతర్యుద్ధానికి నాందీ ప్రస్తావనతప్ప మరేమీకాదనీ పలువురు పరిశీలకులు భావిస్తున్నారు.

జమ్మూలో కొందరు విద్యార్థులు ఆత్మాహుతి బృందం (సూయిసైడ్ స్క్వాడ్)గా ఏర్పడి విద్యార్థులకు ఆత్మాహుతులకు పూనుకోవద్దని విజ్ఞప్తి చేసినట్లు పత్రికల్లో వార్తలొచ్చాయి. ఆత్మాహుతి బృందం అంటే చావుకు తెగించి ప్రత్యర్థి ప్రాణాలు తీసే బృందాలన్న మాట. ఇలాంటి బృందాలు ఇతర దేశాలలో వున్నాయి. మన దేశంలోనూ చావుకు తెగించి ప్రత్యర్థులను చంపినవారు వున్నారు. అందుకు వ్యక్తిగత కక్షలు, కార్పన్యాలు కారణం. అంతేకాని అలాంటివారంతా సంఘటితమై ఒక బృందంగా ఏర్పడిన సందర్భాలు లేవు. ఇక మన దేశంలోనూ ఒప్రరిస్టులు వున్నారు. అయితే చచ్చిపోవటం వారి లక్ష్యంకాదు. "సూయిసైడ్ స్క్వాడ్" అన్నది సమాజానికే ప్రమాదకరం.

గాంధీ జయంతినాడు సంభవించిన దౌర్జన్యకాండ పరిస్థితి విషమిస్తున్నదనటానికి ఒకపొచ్చరికమాత్రమేనని, ప్రధాని ఇప్పటికైనా తన మంకువట్టుమాని సమస్యా పరిష్కారానికి సరికొత్త పూనిక వహించగలరని పలువురు జనతాదళ్ నాయకులు సైతం ఆశిస్తున్నారు. ఈ విషయంపై ప్రధానిపై ఒత్తిడి క్షణక్షణానికీ పెరిగిపోతున్నదనీ,రేపటి పార్లమెంటు సమావేశాల్లో పంజాబ్‌లో రాష్ట్రపతిపాలన పొడిగించే రాజ్యాంగ సవరణకన్న రిజర్వేషన్లపై ప్రభుత్వం చేసిన నిర్ణయం సృష్టించిన కల్లోలమే ప్రాధాన్యత వహించగలదనీ అనుకుంటున్నారు.

రాజ్యాంగ సవరణకు ప్రతిపక్షమైన కాంగ్రెస్‌తోసహా అన్ని రాజకీయ పక్షాలూ అంగీకరించాయికాబట్టి రేపటి సమావేశంలో దానిపై అంతరచ్చ జరుగకపోవచ్చు. అయితే ప్రభుత్వం సభలో తన మామూలు మెజారిటీనితాను ప్రదర్శించాలనీ, అతరువాత మూడింటరెండు వంతుల మెజారిటీని తాము సమకూరుస్తామనీ శ్రీ రాజీవ్‌గాంధీ ఒక షరతు పెట్టారు. ఈ షరతును నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రస్తుతం విదేశాల్లో వున్న ముగ్గురు మంత్రులనూ ఆహామీ పోలీదర వెనక్కు పిలిపిస్తున్నది. రేపటికి బి.జె.పి. ఎం.పి.లు కూడా చాలా మంది ఢిల్లీకి చేరుకుంటారు. కాబట్టి ప్రభుత్వానికి తన సాధారణ మెజారిటీని ప్రదర్శించటంలో కష్టమేమీవుండదు. అందువల్ల రేపటి సమావేశంలో రాజ్యాంగ సవరణపై అంతరభవ ఏమీ వుండదనీ, చర్చ, సమాధానంకూడ ఇదివరకే ముగిసి పోయాయి కాబట్టి జరుగవలసింది ఓటింగ్ మాత్రమేననీ అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు. అసలు రభస మండల్ నివేదికపైనే. అయితే అన్ని పార్టీలకూ ఒ.బి.సి ఓట్లు కావాలి కాబట్టి మండల్‌ను ఎవరూ ఏమీ అనరు. మండల్ నివేదికపై ప్రధాని నిర్ణయం తీసుకున్నతీరు దానివల్ల కలిగిన విషమవరిణామాలపైనే చర్చ కేంద్రీకృతమౌతుంది. ప్రధానితోసహా అన్ని పార్టీలూ తమ ద్వంద్వ నీతికి స్వస్తిచెప్పేవరకూ ఈ రావణాసుర కాష్ఠం తగులబడుతూనే వుంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

నాయీబ్రాహ్మణ సహకారసంఘం కార్యవర్గం

తాడిపత్రి, అక్టోబరు 3:

నాయీ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.

అధ్యక్షులుగా శ్రీ వీరప్ప, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎం.మల్లేష్, కార్యదర్శిగా శ్రీ ఎం.ఈశ్వర్రయ్య ఎన్నికయ్యారు.

డైరెక్టర్లుగా శ్రీ ఎం.తిమ్మరాజు, శ్రీ ఎం.క్రిష్ణ, శ్రీ ఎస్. పెద్దయ్య, శ్రీ ఎం.గురుప్రసాద్‌లు ఎన్నికైనారు.

6నముషాయిరా

హైదరాబాద్, అక్టోబర్ 3:

అదాబి ట్రస్ట్ ఆధ్వర్యంలో 26వ కవి సమ్మేళనం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అక్టోబర్ 6వ తేదీ రాత్రి 9 గంటలకు జరుగుతుంది. ఈ కవి సమ్మేళనాన్ని బీహార్ గవర్నర్ శ్రీ మొహమ్మద్‌యూనస్ సలీం ప్రారంభిస్తారు.

అదాబిట్రస్ట్ కేవలం సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలేకాకుండా విద్యాసంస్థలకు ఆర్థికసహకారం అందించటం, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనటం చేస్తున్నట్లు ట్రస్ట్ విడుదల చేసిన ప్రకటన తెలిపింది.

హైదరాబాద్ నగరం ఏర్పడి 400 సంవత్సరాలు గడిచిన సందర్భంగా నిజాం పాలనలో ప్రధానమంత్రిగా పనిచేసిన మహారాజా కిషన్‌పెర్షాద్ స్మారకార్థం ఈ కవిసమ్మేళనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ట్రస్ట్ తెలిపింది.

దక్కన్ మెడికల్ కళాశాల ఆస్పత్రి నిర్మాణానికి లక్ష రూపాయలు, అన్వర్ ఉలూం కళాశాల కంప్యూటర్ సెంటర్‌కి 50 టేబుల్, గోల్కొండ ఉత్సవాల సందర్భంగా పాతబస్తీలోని ఉర్దూఘర్‌కు 25టేబుల్ విరాళంఇచ్చినట్లు అదాబి ట్రస్ట్ పేర్కొన్నది.

'చంద్ర'ప్రకటనలు విడ్డూరం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 3:

స్వార్థరాజకీయాలతో అవసరాలకు అనుకూలంగా రంగులుమారుస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించడమేకాక, కాంగ్రెస్ విజయాలను చూడలేక కోదాడ నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ శాసన సభ్యులు శ్రీ బి.చంద్రరావు చౌకబారు ప్రకటనలు చెయ్యడం విడ్డూరంగా వున్నదని పార్లమెంటు సభ్యుడు వాస్తుశిల్పి శ్రీ బి.ఎన్.రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్లక్కను కాలంలో తమపై రాళ్ళు వేయించిన వారే తాము గెలవగానే పూలమాలలు వేసి లాలూచి ప్రయత్నాలు జరిపిన శ్రీ చంద్రరావు ఎత్తుగడలు సాగకపోయే సరికి యీనాడు అర్థరహిత, తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. గతంలో సారా కాంట్రాక్టుర చేవల కాంట్రాక్టులలో తలదూర్చి పరోక్షంగా శ్రీ చంద్రరావు చేసిన అక్రమాలు ప్రజలకు తెలియనివి కావు అని శ్రీ బి.ఎన్.రెడ్డి అన్నారు.

శ్రీ చంద్రరావు గత 11 సంవత్సరాలుగా సారా కాంట్రాక్టర్లు చేతులు కలిపి, ఎన్నో అగడాలుచేసి యీనాడు ఆ సారా కాంట్రాక్టులు చేజారిపోగా అవి లేక నిందారోపణచేస్తున్నారని ఆయన ఆరోపించారు.

జిల్లాలో 1987-88 సంవత్సరంలో శ్రీ చంద్రరావు సిమెంటు కుంభకోణం సాగించగా 14 మంది ఎం.ఎల్.ఎ.లతో కూడిన సభాసంఘం చంద్రరావు దోషియని నిర్ణయించినదని, అనాటి సి.బి.సి.ఐ.డి. పోలీసువారు కూడా విచారణ ధృవపరచారని శ్రీ రెడ్డి తెలిపారు.

'సద్భావన'విజయం

నల్గొండ జిల్లాలో నిన్న సద్భావన యాత్ర విజయవంతంగా జరిగిందని మిర్యాలగూడ పార్లమెంటు సభ్యుడు శ్రీ బి.ఎన్.రెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లా మిలిమినేడు గ్రామం నుంచి బయలుదేరి నకిరేకల్ కట్టంగూరు గుండాల సాయంత్రం 3 గంటలకు నల్గొండ చేరిందని బుధవారంనాడు విలేఖరులతో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

జిల్లాకు చెందిన కాంగ్రెస్(ఐ) శాసనసభ్యులు, ఎం.పి.లు జిల్లా కాంగ్రెస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుని, మాజీ ఎం.ఎల్.ఎ.ల గుత్తా మోహన్‌రెడ్డి, నిమ్మల [illegible] కుమారి [illegible] తదితరులు పాల్గొన్నారని అన్నారు. ఎ.ఐ.సి.సి. అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ, తలపెట్టిన సద్భావన యాత్ర చక్కని కార్యక్రమమని, ఇందువల్ల పార్టీ కార్యకర్తలు, ప్రజలలో సద్భావన ఏర్పడితే రాష్ట్ర, దేశ ప్రగతికి తోడ్పడగలదని చెప్పారు.

ఇదిమహత్తరసంఘటన

బెర్లిన్, అక్టోబర్ 3:

ఉభయజర్మనీల ఏకీకరణను మహత్తర సంఘటనగా ప్రపంచనాయకులు అభివర్ణించారు. 45 సంవత్సరాల విభజన రేఖను చెరిపివేసిన ఉభయజర్మనీలకు ఆ నాయకులు శుభాభినందనలు తెలిపారు.

తన సంస్కరణ విధానాలద్వారా జర్మనీల ఏకీకరణకు మార్గం సుగమం జేసిన రష్యానేత మిఖాయిల్ గోర్బచేవ్ తన సందేశంలో, ఇది శాంతికి చిహ్నమని, పొరుగు దేశాలతో స్నేహంగా ఉంటూ యూరప్ ప్రజల మధ్య ఐక్యత సాధించాలని కోరారు.

జర్మనీల ఏకీకరణ ప్రచ్ఛన్నయుద్ధ పతి సమాప్తికి సంకేతమని అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్ ప్రశంసలను కురిపించారు.

జర్మనీ ప్రజలు తమ హక్కును తిరిగి పొందగలిగారని యూరప్ సమాజం పేర్కొన్నది. ఇటలీ విదేశాంగశాఖమంత్రి గైనిడిమైఖేల్స్ తను పంపిన సందేశంలో గత 45 సంవత్సరాలవలె శాంతి పరిరక్షణ కోసం జర్మనీ కృషిచేయాలని కోరారు.

యూరప్ జర్మనీ చరిత్రలో నూతన అధ్యాయానికి జర్మనీ ఏకీకరణ నాంది పలికిందని ఇటలీ అధ్యక్షుడు ఫ్రాన్సిస్కో కొసిగ పేర్కొన్నారు.

గత నలభై ఏండ్ల నుండి పశ్చిమజర్మనీతో మంచి స్నేహసంబంధాల ఫలితాలను చూశామని, భవిష్యత్‌లోకూడా జర్మనీ అటువంటి స్నేహపూరిత వాతావరణాన్ని అభివృద్ధి చేయగలదని బ్రిటిష్ రాణి రెండవ ఎలిజబెత్ తన సందేశంలో, ఆశాభావం వ్యక్తం చేశారు.

జర్మనీల ఏకీకరణ ప్రపంచంలో ఏర్పడిన సరికొత్తవాతావరణానికి నిదర్శనమని, ఫ్రాన్స్ విదేశాంగమంత్రి రొలాండ్ డ్యుమస్ అన్నారు.

జర్మనీ ఏకీకరణవల్ల యూరప్ ఐక్యతకు మరింత బలం చేకూరిందని స్పెస్ ప్రభుత్వం పేర్కొన్నది.

కామకోటిపీఠ ఆస్థానవిద్వాంసుడు మాస్టర్ శ్రీనివాస్

మద్రాసు, అక్టోబర్ 3:

ప్రముఖ మాండలిన్ విద్వాంసుడు మాస్టర్ శ్రీనివాస్‌ను కంచి కామకోటి పీఠం ఆస్థాన విద్వాంసునిగా నియమించారు. కంచికామకోటి పీఠాధిపతి శ్రీ జయేంద్రసరస్వతి యీ విషయాన్ని ప్రకటించారు.

అదేవిధంగా ప్రముఖ తమిళపండితుడు శ్రీ శివసుబ్రహ్మణ్యంను కంచికామకోటి పీఠ ఆస్థాన కవిగా నియమించారు.

ఆంధ్ర వాణిజ్య మండలి అధ్యక్షుడిగా మోహన్‌దాస్

మద్రాస్, అక్టోబరు 3:

1990-91 సంవత్సరానికి ఆంధ్ర వాణిజ్య మండలికి గతనెల 26వ జరిగిన ఎన్నికల్లో గుంటూరు, మద్రాసులలోని అగ్రిమ్కో లిమిటెడ్ అధినేత శ్రీ. ఎన్.

మోహన్‌దాస్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలి 62 వ వార్షిక సాధారణ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌జనరల్‌మేనేజర్ శ్రీ కె.భాస్కరరావు చంచల్‌గూడాలోని ఖైదీలకు టీవీసెట్లను బహూకరిస్తున్న దృశ్యం

ఖైదీలకుటి.వి.లు

హైదరాబాద్, అక్టోబర్ 3:

చంచల్‌గూడాలోని సెంట్రల్ జైలు ఖైదీలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మూడు టెలివిజన్ సెట్లను బహూకరించింది.

ఈ సందర్భంగా జనరల్ మేనేజర్(ఆపరేష

కాదంటే అధోగతే!

(1వ పేజీ తరువాయి)

అద్వానీ వ్యాఖ్యానించారు.

స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే, నెహ్రూ ప్రభుత్వం సర్దార్‌పటేల్ ప్రోద్బలంతో సోమనాథాలయాన్ని పునరుద్ధరించినట్టు గానే నేషనల్‌ఫ్రంట్ ప్రభుత్వం రామజన్మభూమి-బాబ్రీమసీదు సమస్య పరిష్కారానికి పాలనాపరమైన చర్యలు తీసికొని వుండాల్సిందని శ్రీ అద్వానీ అన్నారు.

ఈ విషయంలో తగిన చర్యలు తీసికోవల్సిన అవసరం వుందని ప్రభుత్వానికి గుర్తుచేయటానికే రథయాత్రను మొదలెట్టానని ఆయన తెలిపారు.

కోర్టుతీర్పులుచెప్పలేవు

అయోధ్యలో రామాలయనిర్మాణం జరిగి తీరుతుందనీ, ఆ నిర్మాణ కార్యక్రమాన్ని ఏ శక్తీ అడ్డుకోలేదని ఆయన పునరుద్ఘాటించారు. ఇది మనోభావాలకు సంబంధించిన వివాదం కనుక దీనిపై కోర్టులు తీర్పు చెప్పలేవని ఆయన అన్నారు.

ఈ అంశాన్ని రాజకీయాలతో ముడిపెట్టరాదనీ, ఆలయనిర్మాణానికి ప్రభుత్వం అడ్డుతగిలితే తీవ్రపరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు. అయోధ్యలో రామాలయ నిర్మాణంవల్ల జాతీయవాదం మరింత పటిష్టమవుతుందని ఆయన పేర్కొంటూ తమ గుర్తింపుకోసం జరుపుతున్న హిందువుల పోరాటాన్ని అడ్డుకునే వారంతా నకిలీ సెక్యులరిస్టులని విమర్శించారు. కేవలం కొందరు ముస్లిం నాయకులు, రాజకీయ నాయకులు మాత్రమే ఆలయ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే ఆ నాయకులు ఇవాళ రెచ్చగొట్టే ప్రసంగాలను చేయటం మానుకున్నారని శ్రీ అద్వానీ చెప్పారు.

ఉమ్నాబాద్ వద్ద పేలాది మంది శ్రీ అద్వానీకి భవ్యస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశించినప్పుడు బి.జె.పి. రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు, శాసనసభలో బి.జె.పి. నాయకుడు శ్రీ విద్యాసాగర్‌రావు, బి.జె.పి. జాతీయస్థాయి నాయకుడు శ్రీ బంగారు లక్ష్మణ్ ప్రభృతులు స్వాగతం పలికారు.

ఆసియాహాకీలో జపాన్‌పై భారత్ గెలుపు

బీజింగ్, అక్టోబర్ 3:

బీజింగ్ ఆసియా క్రీడలలో హాకీ స్వర్ణం కోసం తీవ్రపోరాటం సాగిస్తున్న భారత్ జట్టు జపాన్ జట్టుపై 3-0 స్కోరుతో సునాయాసంగా గెలుపొందింది. భారత్ జట్టుకు ఇది వరుసగా అయిదవ విజయం. కాగా అయిదవ తేదీన జరిగే 'గోల్డ్‌క్లాష్' పోటీలో భారత్ జట్టు సైటిల్‌కై పాకిస్తాన్‌తో తలపడుతుంది.

భారత్ జట్టు ఈ పోటీలలో ఇంతవరకు ఏ జట్టుకు ఒక్క గోల్‌చేసే అవకాశంకూడా ఇవ్వకపోవడం విశేషం. వర్గత్ సింగ్ ఈ పోటీలో చక్కని ఆట ప్రదర్శించాడు. అయితే, ధనరాజ్ పిళ్ళై, జగ్బీర్ వంటి ఆటగాళ్ళు అంతగా రాణించలేకపోయారు. గుణదీప్ కుమార్, పిళ్ళైలు సరిగా ఆడినట్లయితే ఈ పోటీలో ఇండియా జట్టు కనీసం మరో అయిదు గోల్స్ సాధించి వుండేది.

జపాన్ జట్టు భారత్‌కు ఈ పోటీలో అంతగా ప్రతిఘటన అందిచ్చలేకపోయిన ప్పటికీ భారత్ జట్టు అవకాశాలను సరిగా వినియోగించుకోలేకపోయింది. జపాన్ జట్టు డిఫెన్స్‌లో చూపించిన నైపుణ్యాన్ని గోల్ చేయడంలో చూపలేకపోయింది.

పోటీ 15వ నిముషంలో భారత్ జట్టుకు మొట్టమొదటి గోల్ లభించింది. లోపలి సర్కిల్‌లో గోల్ పోస్ట్ వద్ద జగ్బీర్‌ని జపాన్ ఆటగాళ్ళు అడ్డగించడంతో భారత్‌కు పైనాల్టీ అభించింది. దాన్ని భారత్‌జట్టు సునాయాసంగా గోల్‌గా మార్చి 1-0 ఆధిక్యత సంపాదించింది. మరో అయిదు నిముషాల అనంతరం భారత్‌కు మరో గోల్ చేసే అవకాశం లభించింది. లోయి బాసింగ్ అందించిన చక్కని పాస్‌ను ధనరాజ్ పిళ్ళై గోల్‌గా మార్చడంలో విఫలమయ్యాడు.

30వ నిముషంలో భారత్‌కు లభించిన పెనాల్టీ స్ట్రోక్‌ను గోల్‌లోకి పంపడానికి పిళ్ళై చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అయితే అదే సమయంలో బంతిని అందుకున్న జగ్బీర్, షకీల్‌కి పాస్ ఇవ్వడంతో షకీల్ గోల్ చేయగలిగాడు. దీంతో భారత్‌కు 2-0 ఆధిక్యత లభించింది.

ఆట ద్వితీయార్థంలో భారత్‌కు అనేక అవకాశాలు వచ్చినప్పటికీ ఒకే ఒక్క అవకాశాన్ని భారత్ సద్వినియోగపరుచుకుంది. వర్గత్‌సింగ్ ఆ గోల్ సాధించడంతో భారత్ 3-0 స్కోరుతో గెలుపొందింది. స్వర్ణపతకం పొందాలంటే భారత్ జట్టు పాకిస్తాన్‌పై గెలుపొందవలసివుంది.

"ఖైదీలకు విద్యాబోధన"

చంచల్‌గూడా, అక్టోబర్ 3:

నగరంలోని చంచల్‌గూడా సెంట్రల్ జైలులో నున్న ఖైదీలకు వయోజనవిద్యాబోధన చేయటానికి హైదరాబాద్ అక్షర జ్యోతి సమితి ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది.

వయోజన అక్షరాస్యత ప్రాముఖ్యాన్ని వారు ఖైదీలకు వివరిస్తూ విద్యాబోధన గావించారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఇంద్రజాలకుడు శ్రీ పి.సుధాకర్ మిమిక్రీ, ఇంద్రజాల ప్రదర్శనల ద్వారా ఖైదీలకు అక్షరాస్యత ప్రాముఖ్యాన్ని తెలియజేసినట్లుగా జైలు పౌర సంబంధాల అధికారి వివరించారు.

ఖైదీలకు విద్యాబోధన విషయంలో ఈ విధమైన ప్రదర్శనలు చాలా దోహదం చేస్తాయని విద్యాబోధన కర్త వివరించారు. (కం)

పాక్‌కు సహాయం నిలిపివేయండి

వాషింగ్టన్, అక్టోబర్ 3:

పాకిస్తాన్ అణ్వస్త్ర నిర్మాణ కార్యక్రమాలను కొనసాగిస్తున్నందున యీ సంవత్సరం అందించదలచిన 60 కోట్ల డాలర్ల సహాయాన్ని నిలిపివేయాలని అమెరికా అణునియంత్రణల అధ్యక్షుడు జార్జిబుష్‌ను కోరారు.

ఆసియా, పసిఫిక్ వ్యవహారాల కాంగ్రెస్ సంఘం ఎదుట సాక్ష్యం చెబుతూ వారు పాకిస్తాన్‌వద్ద అణ్వస్త్రం లేదనే ధ్రువపత్రాన్ని జారీ చేయవద్దని అధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు. అమెరికా సహాయం అందించడానికి అలాటి ధ్రువీకరణ పత్రం అవసరం.

పాకిస్తాన్‌లో ఎన్నికలను స్వేచ్ఛగా, నిజాయితీగా నిర్వహించాలని, అణ్వస్త్రం తయారు చేయరాదని, పాకిస్తాన్‌కు స్పష్టం చేయాలని సంఘం అధ్యక్షుడు స్టీఫెన్ సోలార్జ్ తన ప్రారంభ వ్యాఖ్యలలో అన్నారు. "ప్రస్తుత పరిస్థితులలో చట్ట ప్రకారం పాకిస్తాన్‌కు అన్ని రకాల సహాయాన్ని నిలిపివేయడం మినహా గత్యంతరం లేదు" అని ఆయన స్పష్టం చేశారు.

8నఉద్యోగుల 'ఛలో అసెంబ్లీ'

హైదరాబాద్, అక్టోబర్ 3:

ఆంధ్రప్రదేశ్ పి.డబ్ల్యు.డి. సిటిపారు దలశాఖ ఉద్యోగుల సంఘం, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం, పురపాలక సంఘాల ఉద్యోగుల సమాఖ్య సంయుక్తంగా సమస్యల పరిష్కారంకోసం అక్టోబర్ 8న 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ఈ ప్రదర్శనలో ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొనవలసినదిగా ఈ సంఘాల అధ్యక్షులు శ్రీ ఎస్.వెంకటేశ్వర్లు, కార్యదర్శులు శ్రీ ఎల్.సత్తయ్య, శ్రీ ఎ.భుజనరావు, శ్రీ పి.వి.ఎస్. శాస్త్రి, శ్రీ అలీ అక్బర్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రపత్రిక ఏజంట్లు కావలెను

హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలోనూ, రంగారెడ్డిజిల్లాలోని అన్ని ముఖ్యమైన సెంటర్లలోనూ ఆంధ్రపత్రిక దినపత్రిక, వారపత్రికలతోపాటూ ఇతరత్రా ప్రచురణలు అమ్ముటకు ఏజంట్లు కావలెను. వెంటనే సంప్రదించండి.

సర్క్యులేషన్ మేనేజర్, ఆంధ్రపత్రిక
దోమలగూడా, హైదరాబాద్-500029

తెలుగుదేశం రాస్తారోకో

అనంతపురం, అక్టోబర్ 3:

శాసనసభలో తెలుగుదేశం సభ్యుల్ని సస్పెండ్‌చేసినందుకు నిరసనగా సోములదొడ్డి గ్రామంలో తెలుగుదేశం కార్యకర్తలు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ జిల్లా కన్వీనర్ శ్రీ జున్నా సూర్యనారాయణ, పట్టణ కన్వీనర్ శ్రీ కె.నారాయణస్వామి, శ్రీ కె.ఎం.సైపుల్లా తదితరుల నాయకత్వంలో జరిగింది.

భద్రతా మండలిలో భారత్

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 3:

ఐక్యరాజ్యసమితి భద్రతామండలి సభ్యురాలిగా భారతదేశం ఎన్నికైంది. ఈ సంస్థ ఏర్పాటైనప్పటి నుండి భారత్ ఎన్నికకావడం అరవసారి.

అంతర్జాతీయ శాంతిని సంరక్షించడంలో భద్రతామండలి అతి శక్తివంతమైన సంస్థ.

ఇందులో అయిదుదేశాలు అమెరికా, సోవియట్ యూనియన్, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా శాశ్వత సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి. ఇవిగాక ప్రస్తుతం సభ్యత్వంకలిగివున్న దేశాలు ఎమెన్, క్యూబా, రుమేనియా, జైరీ, ఎవరీకోస్ట్, కెనడా, ఇథియోపియా, కొలంబియా, ఫిన్లాండు, మలేషియా. చివరి ఐదుదేశాలు ఈ నెలతర్వాతతో సభ్యత్వాన్ని కోల్పోతున్నాయి. మలేషియా స్థానాన్ని భారతదేశం భర్తీ చేయబోతున్నది.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 26:

నేడిక్కడ వ్యవసాయోత్పత్తులు, పప్పుదినుసులు, నూనెవిత్తులు క్వింటాల్ టోకుధరలు యిలా వున్నాయి.

జొన్నలు పచ్చవి	రూ.370.00
చపాతి	రూ.340.00
సజ్జలు	రూ.270.00
రాగులు	రూ.200.00
కందిబేడలు	రూ.1590.00
ఉడ్డిపప్పు	రూ.960.00
పెసరపప్పు	రూ.815.00
శెనగపప్పు	రూ.1010.00
మసూర్ గ్రామ్‌దాడులు	రూ.950.00
నూనెవిత్తులు (80 కె.జీలు)	రూ.1100.00
వేరుశనగవిత్తులు	రూ.1030.00
నువ్వులు	రూ.1130.00
ఆముదాలు	రూ.545.00
కరదీవిత్తులు	రూ.640.00
వేరుశనగనూనె	రూ.3220.00
ఆముదం	రూ.1320.00
నువ్వులనూనె	రూ.3062.00
ఎండుమిర్చి	
మొదటిరకం(సన్నవి)	రూ.850.00
2వ రకం	రూ.700.00
ఉల్లిపాయలు	రూ.225.00
చింతపండు	రూ.1200.00
పసుపు	రూ.815.00
వెల్లుల్లి	రూ.1000.00
అల్లం	రూ.800.00
అనకాపల్లిరకం	రూ.525.00
నిజామాబాద్‌రకం	రూ.450.00
ఉప్పు	రూ.75.00
చక్కెర-డి-30	రూ.760.00
కోడిగుడ్లు(డజన్)	రూ.7.20
సికింద్రాబాద్	రూ.20.00
సబ్జీమండి	రూ.22.00
మలక్‌పేట	రూ.25.00
సికింద్రాబాద్	రూ.15.00
సబ్జీమండి	రూ.20.00
మలక్‌పేట	రూ.20.00
సికింద్రాబాద్	రూ.15.00
సబ్జీమండి	రూ.20.00
మీరాలంమండి	రూ.20.00
మలక్‌పేట	రూ.30.00
సికింద్రాబాద్	రూ.30.00
సబ్జీమండి	రూ.25.00
మలక్‌పేట	రూ.12.00
సికింద్రాబాద్	రూ.10.00
సబ్జీమండి	రూ.20.00
మీరాలంమండి	రూ.20,00

కులతత్వంతోనే సుప్రీంకోర్టు 'స్టే'

హైదరాబాద్, అక్టోబర్ 3:

తమిళనాడులోని కీలకీమ్మణిలో అగ్రవర్ణాలమధ్య కులతత్వాన్ని బయటపెట్టుకున్న కోర్టులు, మళ్లీ మరోసారి మండల్ అమలుపై 'స్టే' ఇస్తూ అత్యున్నత న్యాయస్థానం కులతత్వాన్ని బయటపెట్టుకున్నదని ప్రో రిజర్వేషన్ కమిటీ తరఫున డా.చెరుకు సుధాకర్ ఒక ప్రకటనలో విమర్శించారు.

రిజర్వేషన్ వ్యతిరేకుల విధ్వంసం, ఆందోళనను దృష్టిలో ఉంచుకొని తీర్పు ఇచ్చినట్లు కోర్టు ప్రకటించిందనీ, మరి 80 శాతం ప్రజలు ఆక్రోశం, ఆకాంక్షలు ఈ కోర్టు పట్టించుకోవలసిన అవసరంలేదా అని ఆయన ప్రశ్నించారు. తాము మరింతగా సంఘటితమై ఐక్య ఉద్యమాలు నిర్వహించటానికి ఈ తీర్పు పరోక్షంగా దోహదపడుతుందని ఆయన వెల్లడించారు.

ఈ తీర్పుకు నిరసనగా రేపు గాంధీ, ఉస్మానియా మెడికల్ కాలేజీల మెడికోలు, జూనియర్ డాక్టర్లు నల్లబ్యాడ్జీలు ధరిస్తారని శ్రీ సుధాకర్ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సాంస్కృతిక వ్యవహారాలశాఖ మరియు
భారత ప్రభుత్వం, సమాచార మరియు ప్రసార
మంత్రిత్వశాఖ, సంగీత, నాటక విభాగం.
రవీంద్ర భారతి, హైదరాబాదు వద్ద

గురువారం 4 అక్టోబర్, 1990 సా. 6.30గం.లకు

కార్యక్రమము

1) భారత నాట్యం : కు. ఆనంద శంకర్
డైరెక్టర్, శంకరానంద కళాక్షేత్ర,సికిందరాబాద్.

2) పుష్పవిలాపం సోషల్ ప్లాన్ : సాంగ్ అండ్ డ్రామా డివిజన్
భారత ప్రభుత్వము

అందరూ ఆహ్వానితులే

DIPR 577/Ad1/C2/90

In The Court Of The III Additional District Munisif, Cuddapah
SC. No. 53/90
Rayalaseema Grameena Bank By ITS Manager, Cuddapah VS —Plaintiff
Shaik Gulam Khalid S/o Gulam Rasool, Residing at 13/427 sattar Textiles, YV Street, Cuddapah.
—2nd Defendants
NOTICE
The above suit stands posted to 8.10.90 for your appearance. Please attend the court on that day at 10.30 am. If you fail to appear the suit will be decided as ex parte.
K.NIRANJAN KUMAR
B.A; LL.M;
Advocate for Plaintiff

IN THE COURT OF THE SUBORDINATE JUDGE, CUDDAPAH
SC. No. 27/90
Rayalaseema Grameena Bank By ITS Manager, Chintakommadinne. -Plaintiff
VS
1) Majungi Subbanna, s/o Subbanna, Christian, Residing at Harijanawada, Chintakommadinne.
2) Vempalli Gangulu S/o Ganganna Hindu, Residing at [illegible] —Defendants
The above suit stands posted to 8.10.90 for your appearance. Please attend the court on that day at 10.30 am. If you fail to appear the suit will be decided as ex parte.
K.NIRANJAN KUMAR
B.A; LL.M;
Advocate for Plaintiff

IN THE COURT OF THE SUBORDINATE JUDGE, CUDDAPAH
E.P. No. 30 of 1990
O.S.No.7342 of 80 ccc Madras
M/S. Mercantile Credit Corporation Ltd., No.36-40 Armenianst, Madras
Petitioner(DHR)
VS
M.Muralikrishna, S/o Annaiah Chetty, Business, 19/163 Sowkar Fakirsab st. cuddapah, now at Hyderabad Respondent No.1
Notice to the 1st respondent under order 21 rule 22 c.p.c.
The Petitioner filed the above e.p. for recovery of decree amount. The e.p.i.s posted to 12-10-90 for your appearance in the above court at. 10-30 a.m.
Failing which further steps will be or dered.
G.Sreenivasulu Naidu, B.Sc B.L.
Advocate for Petitoner (D.H.R)

IN THE COURT OF THE SUBORDINATE JUDGE, CUDDAPAH
S.C. No. 16 of 1988
Kotwal shabuddin -Plaintiff
VS
(1) Palem subbarayudu(died)
(2) Palem Rasanna & others —Defendants
Notice to defendant No.13
Palem Krishnaveni
W/o G.Vijayakumar,
P.K.Puram, via K.V. Kuppam Gudiyattam Tq. North Arcotdist, Tamilnadu.
C/o Palem Krishnaveni, W/o G.Vijayakumar, O/o Palem Akkulappa, D.No. 24/53, Sukhur Maiah St.Near Darga, Raya Choti Town, Cuddapah Dist.
Please take notice that the above suit is posted for your appearance on 11-10-90 at 10-30 a.m. otherwise the matter wouldbe decided ex-parte.
K.Pullaiah B.A, B.L.
Advocate for Planitiff

ఐ.టి.సి. లిమిటెడ్ ఆసియాడ్ ఉద్భవించనున్న 'తారలు'

ఈ రోజు ఫైనల్స్: అథ్లెటిక్స్ (పురుషులు, మహిళలు), మారథాన్ (మహిళలు) డిస్కస్‌త్రో, 100 మీ. హర్డిల్స్, 400 మీటర్లు 1500 మీటర్లు, 4x100 మీటర్ల రిలే, (పురుషులు) హైజంప్, 800 మీ, ట్రిపుల్ జంప్, 200 మీటర్లు, 500 మీటర్లు, 400 మీటర్లు హర్డిల్స్, 4x100 మీటర్ల రిలే, రెజ్లింగ్ (ఫ్రీ స్టైయిల్) 52 కేజీలు, 62 కేజీలు, 74 కేజీలు, 80 కేజీలు, 130 కేజీలు, బాక్సింగ్, ఫెన్సింగ్ (పురుషులు) టీమ్ పోటీలు.

సునీతాకుమారి

అథ్లెటిక్స్ సునీతా

అథ్లెటిక్స్‌లో 1500 మీ మహిళల పోటీలో సునీతాకుమారి, రోసాకుట్టిలు, ఈ ఆసియాడ్‌లో భారత్‌కు పతకం సాధించగలరని ఆశిస్తున్నారు. సెలక్షన్ ట్రయిల్స్‌లో సునీతాకుమారి 4:22:04 సెకన్లు లక్ష్యం చేరుకుంది. నాలుగేళ్ళక్రితం సియోల్‌లో అద్భుత ప్రతిభ కనవరిచి రజితపతకం సాధించింది. రోసాకుట్టి, సునితాకుమారిలు బీజింగ్ మొదటి మూడుస్థానాలలో నిలబడగలరని భావిస్తున్నారు.



అవతార్‌సింగ్

అవతార్‌సింగ్

800 మీ. పురుషుల పరుగు పందెంలో గతంలో భారత్‌కు చెందిన ఛార్లెస్ బోరోమియో ఆసియా రికార్డు సృష్టించారు. ఈ ఈవెంట్‌లో 1:46.8 సెకన్లు ఆసియా రికార్డుగా వుంది. బీజింగ్‌లో అవతార్‌సింగ్, విజయకుమార్‌లు ఈ రికార్డుని అధిగమించి నరికొత్త రికార్డు సృష్టించాలని ఆరాటపడుతున్నారు. సెలక్షన్ ట్రయిల్స్‌లో అవతార్‌సింగ్ 1:47.8 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని మంచి ప్రతిభ కనపరిచాడు. ఇటీవల ఢిల్లీలో జరిగిన పర్మిట్‌మీట్‌లో అవతార్ 1:49.37 సెకన్లలో లక్ష్యం పూర్తి చేశాడు. సెలక్షన్ ట్రయిల్స్‌తర్వాత పొందిన శిక్షణతో అవతార్ బీజింగ్‌లో భారత్‌కు పతకం సాధించే అవకాశం ఉంది.

హువాంగ్ హువా

హువాంగ్ హువా

చైనాకి చెందిన హువాంగ్ హువా బ్యాడ్‌మింటన్‌లో విచ్చలవిడుగుగా చెప్పాలి. ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా జరిగిన కంప్యూటర్ బ్యాడ్‌మింటన్ ర్యాంక్స్‌లో నలుగురు చైనావారుమలు, నలుగురు మహిళలు మొదటి పదిస్థానాలలో వున్నారంటే వారి ప్రతిభ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. 'తాంగ్ జియాంగ్' నంబర్ వన్ చైనా బ్యాడ్‌మింటన్ క్రీడాకారిణి అయితే ఇటీవలికాలంలో దూసుకువచ్చిన హువాంగ్ హువా అరవ ర్యాంక్ క్రీడాకారిణిగా నిలబడింది. 1989లో జకర్తాలో సుదిరామ్ కప్ టోర్నమెంట్‌లో హువా రన్నర్‌గా నిలబడింది. 1990లో టోక్యోలో జరిగిన యోనెక్స్ కప్ బ్యాడ్‌మింటన్ టోర్నమెంట్‌లో సైటిల్ విజేత అయ్యింది హువాంగ్ హువా. బీజింగ్‌లో సింగిల్స్ సైటిల్ 'హువా' చేజిక్కించుకునే అవకాశాలు పుష్కలంగా వున్నాయి.

కయకింగ్ 'సాజీ'

కయకింగ్ పోటీలలో టీమ్ కెప్టెన్ జాన్ వెర్డిన్ తర్వాత చెప్పుకోదగ్గ ఆటగాడు వి.ఎస్. సాజీ. ఆసియన్ ఛాంపియన్ షిప్ పోటీలలో వెర్డిన్, సాగీలు తమ లక్ష్యాన్ని 1:54.88 సెకన్లలో పూర్తిచేసి ఐదవస్థానంలో నిలబడ్డారు. సెలక్షన్ ట్రయిల్స్‌లో వారిద్దరు తమ ప్రతిభకు మరింత మెరుగులు దిద్దుకొని తమ లక్ష్యాన్ని 1:44.8 సెకన్లలోనే పూర్తిచేయగలిగారు. 500 మీ. కయకింగ్ పోటీలో సాజీ పతకం తప్పక సాధించగలడని ఆశిస్తున్నారు. ఆసియన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో 1000 మీటర్ల కె-2 ఈవెంట్‌లో సాజీ, వెగసీలు తమ లక్ష్యాన్ని 3:47.3 సెకన్లలోనే పూర్తిచేసి బంగారు పతకం సాధించారు.

అథ్లెటిక్స్ 4x100 మీ.రిలే

మహిళల 4x100 రిలే క్వార్టెట్ పోటీలో అశ్వనీ నాచప్ప, జెనియా

జెనియా జర్లతన్

జర్లన్, పి.టి. ఉష, కె. సారమ్మ పాల్గొంటారు. రవితాపాండ రిజర్వ్ స్ప్రింటర్‌గా వుంటుంది. ఈ రిలేలో పాల్గొనే జట్టులో ఉష, అశ్వనీ నాచప్ప, జర్లన్ తమ ప్రతిభతో చైనా తర్వాత స్థానం సాధించే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. అయితే కోచ్ నంబియార్ మాత్రం భారత్ ఈ ఈవెంట్‌లో పతకం సాధించటం ఖాయం అని అది బంగారు పతకం మాత్రమేనని గంటాపథంగా చెబుతున్నారు.

ఉషకుబీజింగ్ వెండిపతకమేచివరిదా!

బీజింగ్, అక్టోబరు 3:

భారత పరుగుల రాణి పి.టి.ఉష, మంగళవారంనాడు సాధించిన వెండిపతకంతో, తన ఎథ్లెటిక్‌కు గుడ్‌బై చెప్పేందుకు నిర్ణయించుకున్నది.

ఉషకు 400 మీటర్ల పరుగు ఎంతో ప్రీతిపాత్రమైంది. ఇంతకుముందు ఆమెకు ఎంతో కీర్తి తెచ్చిపెట్టనదీ కూడా 400 మీటర్ల రేసులే. మంగళవారం బీజింగ్ ఏసియాడ్‌లో జరిగిన రేస్ పోటీలో ఉష, 52.86 నిమిషాల వ్యవధి తీసుకుంది.

1985లో కెన్‌బెర్రాలో, 1986 సియోల్‌లో ఆమె ఇదే 400 మీటర్ల పోటీలు 51.61 నిముషాలు 52,16 నిముషాలు వ్యవధి తీసుకుంది.

నొప్పి, బాధ వచ్చినప్పుడు ఉపశమనానికి మీరు ఎవరి దగ్గరికి వెళ్తారు?

అమృతాంజన్. సుమారు నూరు సంవత్సరాలుగా అమృతాంజన్ మీ తలనొప్పులకు, చెన్ను నొప్పులకు, చెణుకులకు, ఇతర శారీరక బాధలకు ఉపశమనం కలగచేస్తోంది. విశ్వసించిన, ఉపశమనం కలగచేసే అమృతాంజన్ — మీ జీవిత కాలమంతా మీ వెంటవుండే సహాయకారి.

అమృతాంజన్
పెయిన్‌బామ్
అమృతాంజన్ లిమిటెడ్
O&M 1732 TG

Printed and Published By Nageswararao Estates Ltd., at the Andhra Patrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-500029. Editor: G. Sreerama Murthy, (Hyderabad) Phones: Business: 68092, Editorial: 68037.